కారు గుర్తుకే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

28-11-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 298 పేజీలు : 8+8 వెల : 6.50

కారు గుర్తుకే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం



# 58 ఏళ్ల అధోగతి VS 9 ఏళ్ల ప్రగతి

## తక్కువ కాలంలో ఎక్కువ అభివృద్ధి. ఇదంతా మనం కలిసికట్టుగా సాధించుకున్నాం.



| 11 పర్యాయాలు అధికారంలో ఉన్న మిగతా పార్టీల పాలన ఫలితాలు - 2014లో | | 2 పర్యాయాల బీఆర్ఎస్ పాలన ఫలితాలు - 2023లో |
|---|---|---|
| 6 గం. | వ్యవసాయానికి విద్యుత్ సరఫరా | 24 గం. |
| 131 లక్షల ఎకరాలు | సాగు అవుతున్న భూమి | 268 లక్షల ఎకరాలు |
| 68 లక్షల టన్నులు | వరి ఉత్పత్తి | 3.5 కోట్ల టన్నులు |
| 150 లక్షల మెట్రిక్ టన్నులు | పంట ఉత్పత్తి | 362 లక్షల మెట్రిక్ టన్నులు |
| ₹1,24,104 | తలసరి ఆదాయం | ₹3,17,115 |
| ₹57,258 Cr. | ఐటి ఎగుమతులు | ₹2,41,275 Cr. |
| 3,23,396 | ఐటి ఉద్యోగాలు | 10,00,000 |
| 7,778 మెగా వాట్లు | విద్యుదుత్పత్తి | 18,567 మెగా వాట్లు |
| 41 | రిజర్వాయర్ల సంఖ్య | 157 |
| 6,762 కి.మీ. | రోడ్డు పొడవు (2 లేన్లు & 4 లేన్లు) | 13,214 కి.మీ. |
| 5 | వైద్య కళాశాలల సంఖ్య | 34 |
| 293 | ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల సంఖ్య | 1,022 |
| 18,400 | ఆసుపత్రులలో పడకల సంఖ్య | 68,000 |
| 92 | ప్రసూతి మరణాల రేటు | 43 |
| 39 | శిశు మరణాల రేటు | 21 |
| 13.18% | పేదరికంలో ఉన్న జనాభా | 5.8% |
| 967 | ఫ్లోరోసిస్ ప్రభావానికి గురైన ఆవాసాల సంఖ్య | సున్నా |

## సాధించింది చాలా ఉంది
## సాధించాల్సింది ఇంకా ఉంది

## కారు గుర్తుకే ఓటేద్దాం
## తెలంగాణని గెలిపిద్దాం

భారత రాష్ట్ర సమితి

## కేసీఆర్ భరోసా

### రైతుబంధు
ఎకరాకు ఏటా రూ.16,000 కు పెంచబడుతుంది

### గ్యాస్ సిలిండర్
అర్హులైన పేద కుటుంబాలకు రూ.400 కే

### ఆసరా పింఛను
నెలకు రూ.5,016 కు పెంచబడుతుంది

### సౌభాగ్య లక్ష్మి
పేద మహిళలకు నెలకు రూ.3,000

### అన్నపూర్ణ పథకం
తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం

### కేసీఆర్ ఆరోగ్య రక్ష
ఆరోగ్య భీమా కవరేజీ రూ.15 లక్షలకు పెంచబడుతుంది



సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన మెగా రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రధాని మోదీ

# ప్రధాని మోడీ హైదరాబాద్ రోడ్‌షో గ్రాండ్ సక్సెస్

## మూడు కిలోమీటర్ల మేర గంటన్నరపాటు సాగిన రోడ్‌షో
## అడుగడుగునా పూల వర్షం కురిపించిన అభిమానులు, బిజెపి కార్యకర్తలు
## ఎక్స్(ట్విట్టర్) వేదికగా ధన్యవాదాలు తెలిపిన మోడీ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), నవంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ ఎన్నికల ప్రచారం క్లైమాక్స్‌కు వచ్చేసింది. మరికొన్ని గంటల్లో ప్రచార పర్వానికి తెరపడబోతోంది. దాంతో క్లైమాక్స్‌లో మెరుపులు మెరిపిస్తున్నారు నేతలు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్ నగరంలో సోమవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్ నుంచి కాచిగూడ వరకు రెండుకిలోమీటర్ల మేర మెగా రోడ్‌షో నిర్వహించారు. కిలోమీటర్ల కొద్ది రోడ్‌షో చేస్తూ నగరంలోని చాలా ప్రాంతాలను చుట్టేశారు. నగరంలోని కీలక నియోజకవర్గాలైన ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల మీదుగా ఈ రోడ్‌షో సాగింది. ప్రధాని రోడ్‌షోకు జనం వేలాదిగా తరలివచ్చారు. రోడ్డుపొడవునా బారులు తీరిన మోదీ మోదీ', 'భారత్ మాతాకీ జై',' వందేమాతరం' అంటూ జేజేలు పలికారు. మోదీపై అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ డప్పులు, నృత్యాలు చేస్తూ ఘనంగా స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. చిక్కడపల్లి దారిపొడవునా ఉన్న చిన్నా, పెద్దా తేడా లేకుండా వేలాది మంది రోడ్‌షోను చూసేందుకు తరలివచ్చారు. ఈ రోడ్‌షో నగరంలోని ఆర్టీసిక్రాస్‌రోడ్స్ నుంచి ప్రారంభమై నారాయణగూడ, వైఎంసిఏ, కాచిగూడలోని వీరసావర్కర్ విగ్రహం వరకు సాగింది. అనంతరం మోదీ ఎన్నికల ప్రచార రథం నుంచి దిగి వీర్‌సావర్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మోదీప్రచార వాహనంపై కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ ఉన్నారు. గ్రేటర్ పరిధిలోని 25 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పెద్దసంఖ్యలో బిజెపి, జనసేన, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలఉు జనసమీకరణ చేశారు. ఇక మోదీ కాన్వాయి వెళ్లే దారి పొడవునా ప్రజలు బారులుతీరి నిల్చొని ఉండగా, 25 స్వాగత వేదికలు ఏర్పాటు చేశారు. ఒక్కో నియోజకవర్గ అభ్యర్థి ఉండి, మోదీ రోడ్‌షోకు తన మద్దతుదారులతో కలిసి స్వాగతం పలికారు. రోడ్డుకిరువైపు సందడి చేస్తూ కనిపించారు. ప్రజలకు అభివాదం చేస్తూ ప్రధాని ముందుకు సాగారు.

**ఎక్స్(ట్విట్టర్) వేదికగా ప్రధాని ధన్యవాదాలు**

హైదరాబాద్ నగరం ఎల్లప్పుడు చాలా స్నేహపూర్వకంగా స్వాగతించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ట్విట్టర్ వేదికగా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ రోజు రోడ్‌షోకు మినహాయింపు కాదు, ఈ రోజు రోడ్‌షోకు వచ్చిన అన్నివర్గాల ప్రజలకు కృతజ్ఞతలు అంటూ ట్వీట్ చేశారు.

---

తెలంగాణలో బిజెపి అధికారంలోకి రాగానే

# వరి ధాన్యానికి రూ.3,100 మద్దతు ధర

## అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ

**మెదక్ అర్బన్, నవంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే వరి ధాన్యానికి రూ.3,100 మద్దతు ధర చెల్లిస్తామని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ అన్నారు. సోమవారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ మాట్లాడుతూ తెలంగాణలో పెట్రోల్ 110 రూపాయలు ఉండగా, అస్సాంలో 97 రూపాయలు మాత్రమే ఉందని, ఈ డబ్బులన్నీ కేసీఆర్ జేబులోకి వెళ్తున్నాయన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే రూ.100కు పెట్రోల్ ఇస్తామన్నారు. మహిళలకు 4 గ్యాస్ సిలిండర్లు ఫ్రీగా ఇస్తామన్నారు. ఇంట్లో బాలికలు ఎంతమంది ఉంటే అంతమందికి రూ.2 లక్షలు డిపాజిట్ చేస్తామని, 20 ఏళ్లు నిండేసరికి రూ.20 లక్షలు వస్తాయన్నారు. తెలంగాణలో బీసీని సీఎం చేస్తామని, మాదిగలకు ఎస్సీ వర్గీకరణ చేస్తామన్నారు. మెదక్‌లోని వనదుర్గా మాతను సమయం లేని కారణంగా దర్శించుకోలేకపోయానని, మళ్లీ వచ్చినప్పుడు తప్పకుండా దర్శించుకుంటానన్నారు. అయోధ రామ మందిరం పూర్తి అయ్యాక తెలంగాణ ప్రభుత్వ ఖర్చులతో ప్రజలను దర్శింపజేస్తా మన్నారు. వరి ధాన్యానికి మద్దతు ధర రూ.3,100 ఇస్తామన్నారు. మెదక్ బీజేపీ అభ్యర్థి పంజా విజయ్ కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, నాయకులు నల్లాల విజయ్, నాయిని ప్రసాద్, నందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ

---

# డిసెంబర్ 3 తర్వాత కెసిఆర్ సర్కార్ అదృశ్యం

## ● అవినీతిపరులను జైలుకు పంపుతాం ● బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే ● మానుకోట సభలో ప్రధాని మోడీ

**ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్:** కెసిఅర్ ప్రభుత్వంను ప్రజలు ఏ మాత్రం భరించే స్థితిలో లేరని ఈ ప్రభుత్వంను విసిరి పారేయడానికి సిద్దంగా ఉన్నారని డిసెంబరు 3తర్వాత ఈ ప్రభుత్వం కనపడదని ప్రదాని నరేంద్ర మోడి అన్నారు.సోమవారం మానుకోట జిల్లా కేంద్రంలో జరిగిన బహిరంగ సభలో ప్రదాని మాట్లాడుతూ తెలంగాణాను కాంగ్రెస్ బిఅర్ఎస్ కూడబలుకొని నాశం చేశారని తెలంగాణ ప్రజలు ఒకరోగాన్ని తగ్గించుకోవడం కోసం మరోరోగాన్ని తెచ్చుకోరని ఇది తెలంగాణ ప్రజల్లో కన్పిస్తుందని అందుకే ఈసారి ప్రజలు తెలంగాణాలో బిజెపి ప్రభుత్వ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నారని నాకు నమ్మకం కూడా ఉందని అన్నారు.బిజెపి అదికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం బిసి సియంను చేస్తామని అదేవిదంగా అన్నివర్గాలకు అన్నిప్రాంతాలకు మంత్రి వర్గంలో ప్రదాన్యత ఇస్తామని తెలిపారు. మెదటి సారి తెలంగాణాలో బిజెపి ప్రభుత్వం రాబోతుందని అన్నారు.అవినీతి చేసిన బిఅర్ఎస్ నేతలను జైలుకు పంపడం ఖామని అయితే తెంలగాణాలో బిజెపి ప్రభుత్వం వచ్చినవెంటనే కెసిఅర్ కుటంబంను ఇరిగేషన్ కుంభకోణంలో భూమాఫీయాలో ఎడ్యూకేషన్‌లో పేపర్‌లీకులలో అవినీతి చేసినవారందని విడిచిపెట్టమని అందుకు ప్రజలు బిజెపికి పట్టం కట్టాలని కోరారు.బిఅర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని ఈరెండు పార్టీలు మతరాజకీయాలు చేస్తూ అవినీతికి పాల్పడూతూ శాంతి భద్రతలను నాశనం చేస్తున్నాయి. ఈ రెండు పార్టీలపట్ల ప్రజలు జాగురతతో ఉండాలని కోరారు.ఈరెండు పార్టీలు దళితులను బిసిలనుమోసం చేశారని అన్నారు. బిజెపి వనజాతి గౌరవం కోసం .స్వాతంత్ర సమరయోదుల కోసం రాంజీ,గోండు కొమరం బీమ్‌ల మ్యూజియంలను హైదరాబాద్‌లో తయారు అవుతందని సమ్మక్క సారలమ్మ సేడారం జాతరను ప్రపంచ వ్యాప్తంగా వ్యాప్తి చెందడం కోసం ములుగులో గిరిజన యూవర్సిటికి సమ్మక్క సారలమ్మ పేరును ఏర్పాటు చేశానని తెలిపారు. మాదిగ సముదాయం పట్ల అన్యాయం జరిగిందని దీనిని తాముగుర్తించామని అందుకే ప్రభుత్వం ఒక కమిటినీ ఏర్పాచేసిందని దీనిపై సుప్రీంకోర్టులో న్యాయపరమైన పక్రియ పడుస్తుందని సామాజిక న్యాయం బిజెపితోనే సాద్యమన్నారు.సన్న చిన్నకారు రైతులకు నేరుగా తమ ప్రభుత్వం వారిఖాతాలోనే జమచేస్తుం దన్నారు. పెట్రోలు డిజిల్ అహారదరలు పెరగినా ప్రజలమేలుకోసం తమ ప్రభుత్వం దరలను తగ్గించిందని యూరి యాకు సంబం దించి కూడా 300వందలు తగ్గించా మన్నారు.కాని రాష్ట్రంలోని బిఅర్ఎస్ ప్రభుత్వం వ్యాట్ తగ్గించలేదని దీన్ని బట్టి అర్దంచేసుకోచ్చు. ఈ ప్రభుత్వానికి ప్రజలపై ఏలాంటి ప్రేమ ఉందో అర్దం చేసుకోచ్చు. నీళ్ల ,నిదులు ,నియామకాల విషయంలో మోసం చేసిందని అందుకే తెలంగాణ ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్‌ను ఇవ్వాలని అప్పుడే న్యాయం జరుతుందని అబివృద్ధి జరుతుంది పెట్టుబడులు వస్తాయి గ్రామాలు పట్టణాలు అబివృద్ధి చెందుతాయి. ఆధునిక మౌళిక వసతులు కల్పించ బడుతాయి. మోస పోతే గోసపడు తరు. తెలంగాణ ప్రజలు ఈసారి బిజెపిని గెలిపించడం కోసం సిద్దంగా ఉన్నారనే దీమాను వ్యక్తం చేశారు, మానుకోటలో బిజెపి అభ్యర్థు లను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు మోడి మాట్లాడటానికి ముందు మహబూబాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి హుస్సేన్‌నాయక్ మాట్లాడారు.ఈ సభకు ప్రజలు బారిగా తరలిరావడంతో బిజెపి నేతల్లో అనందం కనిపించింది.



మానుకోట సభలో మాట్లాడుతున్న ప్రధాని మోడీ

---

# బిఆర్ఎస్ పార్టీకి మజ్లిస్ సంపూర్ణ మద్దతు

## హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఒవైసి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త :** మైనార్టీల అభ్యున్నతి కోసం పని చేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి మజ్లిస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని మజ్లిస్ అధినేత హైదారాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డికి మద్దతు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అసదుద్దీన్ ఓవైసి మాట్లాడుతూ.. త్వరలో పహాడి షరీఫ్‌లో ఐటి పార్క్ ఏర్పాటు చేస్తామన్నారు.

మహేశ్వరం నియోజకవర్గంలో ముస్లింలు 22780 మందికి మజ్లిస్ పార్టీ బిఆర్ఎస్‌తో కలిసి నూట అరువై రెండు కోట్ల ఇరువై లక్షల రూపాయలు మంజూ రు చేయించామన్నారు. మహేశ్వరం నియోజక వర్గంలో మైనార్టీ విద్యార్థులు పీజురియంబర్స్ మెంట్, 6740లకు రెండున్నరా కోట్లు, 5585 విద్యార్థులకు స్కాలర్‌షిఫ్ కోసం రూ.6కోట్ల47 లక్షల, మంజూరు చేయించామన్నారు.

---

# పదేళ్ల పాలనలో బాగుపడింది కెసిఆర్ కుటుంబమే

## ఢిల్లీ లిక్కర్ కేసు పూర్తి కాలేదు.. కవితసహా అందరికి శిక్ష తప్పదు

## కేంద్రమంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్



రోడ్డుషోలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఅర్ పాలన అవినీతి కూరుకు పోయిందని..రాష్ట్రంలో ఒక్కటే కుటుంబం బాగుపడిందని కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో సోమవారం అయన రోడ్ షో నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఓ పక్క కెసిఅర్ మరో పక్కా మంత్రి హరీష్‌రావు దోచుకుతిన్నారని అరోపించారు. ఢిల్లీ లిక్కర్ కేసు పూర్తి కాలేదని కేసుతో సంబంధం ఉన్న అందరికి కవిత శిక్ష అనుభవించాల్సి వస్తుందన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇస్తామని పేదలకు తీరని మోసం చేసిన ఘనత సిఎం కెసిఅర్‌కే దక్కుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో సర్కారు పూర్తిగా అవినీతికి పాల్పడిందన్నారు. రాష్ట్రంలో అమలు చేసిన పథకాల్లో సైతం పూర్తిగా అవినీతి కూరుకు పోయిందన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే బిసి నాయకుడే సిఎం అవుతారని తెలిపారు. కార్యక్రమంలో సిద్దిపేట బిజెపి అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి, పార్టీ నాయకులు వంగ రామచంద్రారెడ్డి, విద్యాసాగర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

---

# ఉద్యోగాలు ఇవ్వలేదు.. నిరుద్యోగ భృతి ఇవ్వలేదు

## మార్పు కోసమే ప్రజలు ఓటేయబోతున్నారు
## సహకరించకపోగా రాజస్థాన్ సర్కారును ఇబ్బంది పెట్టిన కేంద్రం: కాంగ్రెస్ జాతీయనేత సచిన్‌పైలట్

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ళలో ఏ ఒక్క హామిని నెరవేర్చలేదని ఇంటికో ఉద్యోగం అని ఊరుకో ఉద్యోగం కూడా ఇవ్వలేదని నిరుద్యోగభృతి హామి ఆచరణలో పెట్టలేదని కెసిఆర్ కుటుంబపై ప్రజలకు విశ్వాసం లేకుండా పోయిందని కాంగ్రెస్ జాతీయనాయకులు రాజస్థాన్ ఎమ్మెల్యే సచిన్‌పైలట్ అన్నారు. సోమవారం గాంధీభవన్ మెట్లపై కూర్చొని విద్యార్థులతో నిరుద్యోగులతో జాతీయ విద్యార్థి నాయకులు కన్నయ్యకుమార్,ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు బలమూరి వెంకట్ తో కలిసి సచిన్ పైలట్ చర్చావేదిక నిర్వహించారు. కాంగ్రెస్ మెనిఫెస్టోలో పొందుపరిచిన గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తుందని సచిన్ భరోసా ఇచ్చారు. తెలంగాణలో యువత కాంగ్రెస్ పట్టంకట్టేందుకు సన్నద్దమైనప్పుడే ఇక్కడ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని అర్థమైందఎని అన్నారు. రాహుల్,ప్రియాంక, మల్లికార్జున ఖర్గే పర్యటనలకు మంచి స్పందన తెలంగాణ ప్రజల నుంచి వస్తున్నది.కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. నిరుద్యోగం పెరిగింది. ప్రజల ఆత్మగౌరవంకు భంగం కలిగించాడు కెసిఆర్. ప్రజలు ఇక దొరల గడిల పాలన వద్దని భావిస్తున్నారు. కర్నాటక విజయం తెలంగాణ కార్యకర్తలకు మంచి ప్రేరణ ఇచ్చింది. దీనికి ముందు రాహుల్ భారత్ జోడో యాత్రతో తెలంగాణ ప్రజలలో నిద్రాణంగా ప్రభుత్వంపై ఉన్న ఆవేశంను తట్టిలేపారు. చత్తీస్‌గఢ్,మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లతో పాటు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని అన్నారు. 30వతేదిలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ కి ఓటువేయాలని కోరారు. కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వాలని అభ్యర్థించారు. మార్పుకోసం ఓటు వేయాలని ఓట్‌ఫర్ చేంజ్ అని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్‌కు తెలంగాణలో ప్రభుత్వంఏర్పాటుకు ప్రజలు బహుమతి ఇవ్వాలని కోరారు.



సోమవారం గాంధీభవన్ మెట్లపై కూర్చొని విద్యార్థులు, నిరుద్యోగులతో చర్చావేదిక నిర్వహిస్తున్న కాంగ్రెస్ జాతీయ నేత సచిన్ పైలట్

---

# ప్రధాని మోడీ రోడ్‌షో ఎఫెక్ట్.. నగరంలో పలుచోట్ల వాహనాల మళ్లింపు.. భారీగా ట్రాఫిక్‌జాం

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోది సోమవారం సాయంత్రం నగరంలోని ఆర్టీసీ చౌరస్తా నుంచి కాచిగూడ చౌరస్తా వరకు నిర్వహించిన రోడ్ షో కారణంగా పరిసర ప్రాంతాలలో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. ప్రధాని నరేంద్ర మోది సహ బిజెపి ప్రముఖు లు పాల్గొన్న ఈ సభకు వేల సంఖ్యలో ప్రజలు తరలిరాగా ఈ నేపథ్యంలో పోలీసులు ఉత్తర, మధ్య మండలాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధించి వాహనాలను ఇతర మా ర్గాలలో మ ళ్లించారు. ఇదే సమయంలో మోది రోడ్ షో కోసం వచ్చిన బిజెపి నాయకులు, ఆయా ప్రాంతాల ప్రజల వాహనాలు రహదారులపై అడ్డదిడ్డంగా ఆపేయడం తో అనేక చోట్ల తీవ్ర ట్రాఫిక్ జాం ఏర్పడింది. దీంతో ఈ మార్గాలలో సాధారణ ట్రాఫిక్ నరకాన్ని తలపించింది. ట్రాఫిక్ జాంను నివారించేందుకు పోలీసులు తమ వం తు ప్రయత్నాలు చేసినా ఒకేసారి, ఒకే సమయంలో వందల సంఖ్యలో వాహనాలు రోడ్లపై నుంచి పార్కింగ్ కేంద్రాలకు తరలించడం వారికి కూడా కష్టంగా మారింది. దీంతో ట్రాఫిక్ జాం నగరంలోని ఇతర మార్గాలపైనా తీవ్ర ప్రభావం చూపింది.

హైదరాబాద్ వాసులకు మరోసారి ట్రాఫిక్ కష్టాలు ఎదురయ్యాయి. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాని మోది నగరంలో రోడ్ షో నిర్వహించగా దీని కారణంగా ప లుచోట్ల పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించి ఆయా ప్రాంతాలలోని సాధారణ ట్రాఫిక్‌ను ఇతర మార్గాల గుండా మళ్లించారు. కాగా ఈ రోడ్ షోకు భారీ సంఖ్యలో జన ం వస్తారని, వందల సంఖ్యలో వాహనాలు వస్తాయని తెలిసినా కూడా పోలీసు శాఖ పటిష్టమైన ఏర్పాట్లు చేయక పోవడంతో వాహనదారులు నానాయాతనకు గురయా ్యరు. మోది రోడ్ షో కోసం మధ్యాహ్నం మూడు గంటల నుండే ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేశారు. తెలుగు తల్లి ఫ్లై ఓవర్ నుంచి ఇందిరా పార్క్ మార్గాన్ని మూసి వే యగా ఈ మార్గంలో వెళ్లే వాహనాలను లోయర్ ట్యాంక్‌బండ్ నుంచి గోషాల వైపు మళ్లించారు. దీంతో తెలుగుతల్లి ఫ్లై ఓవర్‌పై వేల సంఖ్యలో వాహనాలు నిలిచి పో వడం, ఇదే సమయంలో ఇందిరా పార్క్ నుంచి తెలుగుతల్లి ఫ్లై ఓవర్ వైపు వచ్చే వాహనాల సంఖ్య కూడా భారీగా వుండడంతో రెండు వైపుల నుంచి వచ్చిన వాహనా లను లోయర్ ట్యాంక్‌బండ్ మార్గంలో మళ్లించడంతో ఈ మార్గంలో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. గోషాల మార్గంతో పాటు ఇందిరా పార్క్ మార్గం కూడా వాహ నాలతో నిండిపోవడంతో ఈ మార్గంలో సాధారణ ట్రాఫిక్ తీవ్ర ఇబ్బందులో పడింది.

మరోవైపు మోది రోడ్ షో నేపథ్యంలో ఆర్టీసీ చౌరస్తా నుంచి కాచిగూడ చౌరస్తా వరకు గల మార్గాన్ని పోలీసులు మధ్యాహ్నం నుంచే దిగ్బంధించడంతో ఈ మార్గాలకు రెండు వైపుల వున్న వారు బయటకు వెళ్లలేక పోయారు. ఆర్టీసీ చౌరస్తా, కాచి గూడ చౌరస్తాలకు దూరంగా వున్న ప్రాంతాలలోనూ మోది రోడ్ షో సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు విధించడంతో అక్కడి ప్రజలు, వాహనదారులు ఇబ్బందులకు లోన య్యారు. ఇక మోది రోడ్ షోకు వచ్చిన వారు తమ వాహనాలను ఎక్కడపడితే అక్కడ ఆపివేయడంతో మొదలైన ట్రాఫిక్ కష్టాలు అంతకంతకూ తీవ్రమై వాహనదారుల కు ప్రత్యక్ష నరకాన్ని చూపాయి. పోలీసులు తెలిపిన దాని ప్రకారం రోడ్ షోక్‌కు వచ్చిన వారు తమ వాహనాలను వారికి సూచించిన ప్రాంతాలలోనే ఆపాల్సి వున్నా అ లా జరగలేదు. వందల సంఖ్యలో వాహనాలు ఏకకాలంలో రహదారులపై రెండు నుంచి మూడేసి లేన్లలో ఆపడంతో సాధారణ ట్రాఫిక్ ముందుకు కదలలేక పోయాయి . దీంతో ట్రాఫిక్ గజిబిజిగా మారింది. దీని కారణంగా లిబర్టి నుంచి హిమాయత్‌నగర్ వైపు వెళ్లే మార్గం, గన్‌ఫౌండ్రీ వద్ద రెండు వైపుల వున్న మార్గాలు ట్రాఫిక్ జాం లో చిక్కుకున్నాయి. ఇదే సమయంలో లక్‌డికాపూల్ నుంచి ట్యాంక్‌బండ్ వెళ్లే మార్గం, ఖైరతాబాద్ వెళ్లే మార్గం, ట్యాంక్‌బండ్ నుంచి లిబర్టి నుంచి చిక్కడపల్లి వెళ్లే మా ర్గం, అబిడ్స్ నాంపల్లి మార్గాలలోనూ ట్రాఫిక్ ఇక్కట్లు తప్పలేదు. ట్రాఫిక్ జాంల కారణంగా వాహనదారుల ఇబ్బందులు ఇలావుంటే ఈ మార్గాల లో వెళ్లిన ఆర్టీసీ బ స్సులు గంటల తరబడి ఆలస్యంగా ప్రయాణాలను సాగించాయి. ట్రాఫిక్ జాంల కార ణంగా కొందరు వాహనదారులు తమ వాహనాలను సమీపంలోని మెట్రో లేదా ప్రైవేటు స్థలాలలో పార్క్ చేసి మెట్రో రైళ్లలో ప్రయాణాలు సాగించారు.



---

# తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

## అవినీతి అక్రమాల కెసిఆర్ పాలనపై ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మండిపాటు

**శివ్వంపేట, నవంబరు 27 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కేసీఆర్ పాలన అవినీతి, అక్రమాలకు నిలయంగా మారిందని, 5 లక్షల 60 వేల కోట్ల అప్పులు చేసి ప్రజానికాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ నిలువున మోసం చేస్తున్నారని అఃల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి తరపున మెదక్ జిల్లా శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్కల గ్రామ శివారులో సోమవారం కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అని, అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తప్పకుండా అమలు చేస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్షల కోట్లు కేసీఆర్ దోచుకున్నారని ఆయన గుర్తు చేశారు. అటు దేశంలో నరేంద్ర మోడీ, ఇక్కడ తెలంగాణలో కేసీఆర్ ఉద్యోగాలు భర్తీ చేయలేక నిరుద్యోగలను నమ్మిస్తూ పాలన సాగిస్తున్నారని ఖర్గే మండిపడ్డారు. తెలంగాణలో ముఖ్య పరిశ్రమలైన బీహెచ్ఈఎల్, డీఆర్‌డీఏ వంటి అనేక పెద్ద పరిశ్రమలను తీసుకువచ్చింది ఇందిరాగాంధీ ప్రభుత్వమే అని ఆయన గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు దళితులను సీఎం చేస్తానని అంటూనే ఎన్నికలు ముగిశాక ముఖ్యమంత్రి కుర్చీలో కేసీఆర్ కూర్చోవడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. రోజూ ప్రతిక్షణం అబద్ధాలు చెబుతూనే ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు కాలం గడుపుతున్నారని విమర్శించారు. మెదక్ జిల్లా ఇందిరా గాంధీ కుటుంబానికి మంచి గుర్తింపు ఇచ్చిందని, ఇందిరా గాంధీ మెదక్ ఎంపీగా గెలుపొందిన విషయాన్ని ఖర్గే గుర్తు చేశారు. నేడు సోనియా గాంధీ కృషి వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని, ప్రజానికం ఈ విషయాన్ని గమనించి మళ్లీ తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యమే తేవాలని, అప్పుడే ఇక్కడి ప్రాంతాలన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయని ఖర్గే అన్నారు. కాంగ్రెస్ హయాంలో పేదలకు భూములు పంచితే బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ ప్రభుత్వం భూములను లాక్కుటుందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ప్రశ్నా పత్రాల లీకులు, పరీక్షల రద్దుతో తెలంగాణ యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నారని ఖర్గే అన్నారు. కార్యక్రమంలో రాయ్‌పూర్ ఎమ్మెల్యే వికాస్ ఉపాధ్యాయ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లా వంశీచంద్‌రెడ్డి, సోమన్నగారి రవీందర్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM


సోమవారం తిరుమలేశుని దర్శించుకున్న ప్రధాని మోడీ

ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
28-11-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 298 పేజీలు : 8+8 వెల : 6.50


సోమవారం షాద్‌నగర్ ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్, హాజరైన జనసందోహం

## పదేళ్ల అభివృద్ధికి మళ్లీ పట్టం కట్టండి

కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ ఆగమైపోతాం
ఆలోచించి ఓట్లు వేయాలి
షాద్‌నగర్ దాకా మెట్రో రైలు పొడిగిస్తాం
వచ్చే ఏడేళ్లలో మరింత అభివృద్ధి
ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కెసిఆర్

**షాద్‌నగర్/సంగారెడ్డి నవంబర్ 27, (ప్రభాతవార్త) :** 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం పూర్తిగా ఆగమైపోయిందని, మళ్లీ వారికి ఓట్లేస్తే ఎనకటి దరిద్రపు రోజులే వస్తాయని ఒక్కసారి ఆలోచించి 10యేళ్లలో అభివృద్ధి చేసిన బిఆర్‌ఎస్ పార్టీకి పట్టం కట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. గడిచిన 10యేళ్లలో షాద్‌నగర్ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశామని, వచ్చే 5 ఏళ్లలో ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయడం నాబాధ్యత అని ఎమ్మెల్యే ≫7


సోమవారం కరీంనగర్ సభలో ప్రధాని మోడీ

కాంగ్రెస్‌కు గ్యారంటీ లేదు..
ఆ సభ్యులు బిఆర్ఎస్‌లోకి ఫిరాయిస్తారు..
సుస్థిర అభివృద్ధికోసం బిజెపిని గెలిపించండి
తెలంగాణలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు బిజెపికి బ్రహ్మారథం పడుతున్నారు
కరీంనగర్ ప్రజా ఆశీర్వాద సభలో ప్రధాని మోడీ

## అవినీతి పార్టీలను తరిమి కొట్టండి

**కరీంనగర్ బ్యూరో, నవంబరు 27, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ డబుల్ ఇంజిన్ సర్కార్ తెలంగాణను ప్రగతిపథంపై వేగంగా దూసుకెళ్లేలా చేస్తుందని భారతదేశం ప్రధానమంత్రి నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. నా తెలంగాణ కుటుంబ సభ్యులందరికి శుభాభినందనలు .. అంటూ మోడీ తెలుగులో ప్రసంగం ప్రారంభించారు. శాతవాహన, కాకతీయులు, మౌర్యుల కర్మభూమి అయిన కరీంనగర్ గడ్డకు నమస్కారాలు అంటూ కరీంనగర్ చరిత్రను గుర్తు చేశారు. సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన సకల జనుల విజయ సంకల్ప సభలో పాల్గొని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రసంగించారు. ప్రస్తుతం తెలంగాణలో నవంబర్ 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిజెపి నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులకు మద్దతుగా కరీంనగర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాన ≫7


సోమవారం కరీంనగర్‌లో ప్రధాని మోడీ సభకు హాజరైన జనసందోహం

## రైతుబంధుకు మళ్లీ బ్రేక్

ఎన్నికల నిబంధనల ఉల్లంఘనతో అనుమతి నిలిపివేశామన్న ఇసి

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి సీజను నిమిత్తం రైతు బంధు పథకంలో రైతులకు ఆర్థిక సహాయం అందించే విషయమై మరోసారి బ్రేక్ పడింది. రైతు బంధు సొమ్ములను పంపిణీ చేసేందుకు రెండు రోజుల క్రితం కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి నిచ్చింది. దీంతో శని, ఆదివారం, సోమవారం మూడు రోజులు బ్యాంకులకు సెలవు కావడంతో మంగళవారం సాయంత్రం వరకూ ఒక్క రోజునే రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. అయితే ఎన్నికల ముందు ఈ విధంగా రైతు బంధు సొమ్ములను రైతులకు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ పలు రాజకీయ పార్టీలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈవిధంగా ఎన్నికల పోలింగ్‌కు రెండు రోజుల ముందు రైతులకు ఆర్థిక సహాయం చేయడం అంటే ఓటర్లను ప్రలోభానికి గురి చేయడమేనని తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. రైతు బంధు నిధుల విడుదలకు ఇచ్చిన అనుమతిని ఉపసంహరించుకుంది. నియమాలను ఉల్లంఘించారని, అందువల్లే ఇచ్చిన అనుమతిని వెనక్కి తీసుకుంటున్నట్లు స్పష్టం చేసింది.
ఎన్నికల ప్రచార సభలపై రైతు బంధు ≫7

## మోడీ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం

స్కాంల పార్టీలు మనకొద్దు..
కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ ఒక్కటే
పెద్దపల్లి సభలో అమిత్‌షా

**పెద్దపల్లి, నవంబరు 27, ప్రభాతవార్త:** మోడీ పాలనలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. బిజెపి ప్రజా సంకల్ప సభ యాత్రలో భాగంగా సోమవారం కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు పెద్దపల్లి భారతీయ జనతా పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర హోం శాఖ మంత్రి స్థానిక జెండా చౌరస్తా కూడలి వద్ద రోడ్ షో స్ట్రీట్ కార్నర్‌లో భాగంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తెలంగాణలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, లక్షలాది మంది యువత నిరుద్యోగ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని, కాంగ్రెస్, బిజెపి పార్టీలు రెండు ఒకటేనని, ఆ పార్టీలను నమ్మి ఓటు వేస్తే తెలంగాణ రాష్టం అప్పుల ఊబిలో కూరుకుపోయినట్లేనని అమిత్ షా అన్నారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాల సిఎం కెసిఆర్ కుటుంబ పాలనలో నీళ్లు, నిధులు, నియామకాలకోసం తెలంగాణ యువత, ప్రజలు విసిగిపోతున్నా ≫7


సోమవారం పెద్దపల్లి సభలో ఈటలతో అమిత్‌షా

## 6 గ్యారంటీల అమలు చూడండి

దొరల తెలంగాణలో ప్రజలకు ఒరిగిందేంలేదు: కోస్గి సభలో ప్రియాంక గాంధీ


సోమవారం కోస్గీ సభలో మాట్లాడుతున్న ప్రియాంక గాంధీ

**కొడంగల్ నవంబర్ 27ప్రభాతవార్త:** ప్రజల ఆకాంక్షలను గౌరవించి మేరకు సోనియమ్మ తెలంగాణ ఏర్పాటు చేయగా అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో 10యేళ్ళ కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందని ఎఐసిసి జనరల్ సెక్రటరీ కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజక వర్గం కోస్గీలో నిర్వహించిన కాంగ్రెస్ బహిరంగ సభకు ప్రియాంక గాంధీ హాజరై ప్రసంగించారు.జై బోలో తెలంగాణ అంటూ ప్రసంగాన్ని ప్రారంభించిన ప్రియాంక గాంధీ మీ అందరిపై రేవంత్‌రెడ్డికి ఎంత ప్రేమ ఉందో వారిని కలిసినప్పుడు అర్థమైందన్నారు. దొరల తెలంగాణలో ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు.
కెసిర్ పాలనలో స్వేచ్ఛ,సమానత్వం,సమాన అభివృద్ధి కరువయ్యాయని విమర్శించారు. ఉద్యమ స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రంలో పాలన కొనసాగుతున్నదని అన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలన చూస్తే దోపిడి తప్ప మరేం లేదన్నారు. కెసిఆర్ కుటుంబం తెలంగాణా ప్రజలసొమ్మును దోచుకుందని పేర్కొన్నారు. తెలంగాణాలో పేదలు, నిరుద్యోగుల సమస్యలు తీరకపోగా రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయని చెప్పారు.పదేళ్లు గడిచాయి.. నిరుద్యోగుల సమస్యలు తీరాయా..
రైతుల కష్టాలుతీర్చారా అని ప్రశ్నించారు. ≫7

## నేడు కోదాడ, హుజూర్‌నగర్‌లో ఏచూరి ప్రచారం



**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ పోటీ చేస్తున్న అభ్యర్థుల తరపున జాతీయ నాయకులు ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కూడా ప్రచారాల్లో పాల్గొంటున్నారు. సోమవారం ఆయన భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం, చర్లలో జరిగిన సభల్లో పాల్గొన్నారు. నేడు ప్రచారానికి చివరి రోజు కావడంతో..
సీతారాం ఏచూరి ప్రచారంలో పాల్గొం ≫7

## కరెంటా! కాంగ్రెస్సా?


సోమవారం ఏటూరునాగారం రోడ్‌షోలో మంత్రి కెటిఆర్

ఏది కావాలో ప్రజలే తేల్చుకోవాలి
డిసెంబర్ 3 తర్వాత సౌభాగ్యలక్ష్మి అమలు
ఏటూరునాగారం రోడ్‌షోలో మంత్రి కెటిఆర్

**ఏటూర్‌నాగారం, నవంబరు 27,ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి విజయం కోసం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీశాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు సోమవారం ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని క్రాస్ రోడ్డు నుండి బస్టాండ్ వరకు రోడ్డు షోలో పాల్గొన్నారు. రోడ్డుషోలో భాగంగా బస్టాండ్ ఆవరణలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం కొనసాగాలంటే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆయన అన్నారు. డిసెంబర్ 3 వ తేదీ తరువాత కోడళ్లకు కేసీఆర్ శుభవార్త చెబుతానని 18 ఏళ్లు నిండిన ఆడబిడ్డలందరికీ కొత్త పథకాన్ని అమలు చేస్తామని దాని పేరే సౌభాగ్య లక్ష్మి అని నెలకు రూ. 3 వేలు వారి ఖాతాలో వేస్తామని కేటీఆర్ అన్నారు. ములుగు నియోజకవర్గం నిజమైన అభివృద్ధి జరగాలంటే బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. దుర్మార్గపు కాంగ్రెస్‌ను ప్రజలు శిక్షించాలని, కాంగ్రెస్ ఒక చెత్త పార్టీ అని దుయ్యబట్టారు. 24 గంటల కరెంటు కావాలా? కాంగ్రెస్ కావాలో ప్రజలు ఆలోచించి ఓటు ≫7

## ఆగని ఐటి సోదాలు

**హైదరాబాద్, నవంబర్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులపై ఐటి దాడుల పరంపర కొనసాగుతున్నాయి. ఇంతకు ముందు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, వినోద్‌ల ఇళ్లపై దాడులు నిర్వహించిన విషయం మరువక ముందే ఆలంపూర్ కాంగ్రెస్ అభ్యర్థి సంపత్ కుమార్ ఇంట్లో ఆదివారం అర్ధరాత్రి సమయంలో ఐటి అధికారులు సోదాలు చేబట్టారు. ఆలంపూర్ లోని వడ్డపల్లి మండలం శాంతినగర్‌లోని సంపత్ కుమార్ ఇంట్లో ఐటి అధికారులు సోదాలు చేబట్టిన సమయంలో విజిలెన్స్ అధికారులు కూడా వారి వెంటవున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ≫7

## నేడు కూకట్‌పల్లిలో పవన్ రోడ్‌షో



**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా జనసేన పోటీ చేస్తున్న కూకట్‌పల్లి నియోజకవర్గంలో నేడు పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రచారం నిర్వహించనున్నారు. జనసేన, బిజెపి పొత్తులో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో జన ≫7

## 4 నుంచి పార్లమెంటు 2న అఖిలపక్ష భేటీ

**న్యూఢిల్లీ, నవంబరు 27:** పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారైన విషయం తెలిసిందే. డిసెంబర్ 4వ తేదీన సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో డిసెంబర్ 2వ తేదీన అఖిలపక్ష సమావేశానికి కేంద్రం పిలుపునిచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం తరఫున పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రకటించారు. ఉదయం 11 గంటలకు అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సాధారణంగా పార్లమెంట్ సమావేశాలకు ఒకరోజు ముందు అఖిల పక్ష సమావేశం జరుగుతుంది. అయితే ఈసారి డిసెంబర్ 3వ తేదీన అయిదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్న నేపథ్యంలో పార్లమెంట్ సమావేశాలకు రెండు రోజుల ముందు అన్ని పార్టీలలతో సమావేశం నిర్వహించారు. తృణమూల్ ఎంపి మహువా మొయిత్రాపై క్యాష్ ఫర్ క్వారీ ఆరోపణలపై ఎథిక్స్ కమిటీ నివేదికను కూడా ఈ సెషన్‌లో లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. ప్యానెల్ సిఫార్సు చేసిన బహిష్కరణ అమలులోకి రాకముందే సభ నివేదికను ఆమోదించాల్సి ఉంటుంది. డిసెంబర్ 4వ తేదీ నుంచి 22 వరకు మొత్తం 19 రోజులు 15 సిట్టింగులతో ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. ఈ సమావేశాల్లో కీక బిల్లులను ప్రవేశపెట్టే అవకాశంఉంది.
ఐపిసి, సిఆర్‌పిసి ఎవిడెన్స్ యాక్ట్‌ల సవరణలకు సంబంధించిన బిల్లులు చర్చకు రానున్నాయి. ఈ బిల్లులకు సంబంధించిన మూడు నివేదికలు ఇప్పటికే కేంద్ర హోంశాఖ స్టాండింగ్ కమిటీకి చేరాయి. అదేవిధంగా పార్లమెం ≫7

## ప్రచార హోరుకు నేడే తెర

● ఇక పోల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి సారించనున్న పార్టీలు ● పతాక స్థాయికి చేరిన డబ్బు,మద్యం పంపిణీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,నవంబరు 27:** అసెంబ్లీ ఎన్నికల రణక్షేత్రం తుది అంకానికి చేరుకొంది. రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం మరికొన్ని గంటల్లో ముగియనుంది. మంగళవారం సాయంత్రం 5 గంటలకు మైకులన్నీ బందు కానున్నాయి. సాయంత్రం ప్రచార హోరు ఆగిపోనుంది. 30న జరగనున్న పోలింగ్‌లో అభ్యర్థుల భవితవ్యాన్ని ఓటర్లు తేల్చనున్నారు. ఈ నేపథ్యంలో ఈలోగా ఇక మిగిలిన వ్యూహాలపై పార్టీలు దృష్టి సారించాయి. అధికారమే పరమావధిగా రాజకీయ పార్టీలు సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి. హ్యాట్రిక్‌పై బిఆర్ఎస్ కన్నేస్తే... మార్పు కోసం కాంగ్రెస్... డబుల్ ఇంజిన్ భరోసా అంటూ బిజెపి శ్రమిస్తున్నాయి. ఎన్నికల కదనరంగంలో పార్టీలు హోరాహోరీగా తలపడ్డాయి. ఎలాగైనా మెజారిటీ స్థానాల్లో విజయం సాధించి అధికార పీఠాన్ని దక్కించుకోవాలన్న ధ్యేయంగా ఆహోరాత్రులు శ్రమించాయి. ఆకర్షణీయమైన పథకాలు,హామీలతో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అన్ని రకాల వ్యూహ ప్రతి వ్యూహాలను అమలు చేశాయి. మేనిఫెస్టోలు,గ్యారంటీలు,భరోసా అంటూ ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాయి. ప్రచార పర్వం తారా స్థాయికి చేరింది. అభ్యర్థులు, పార్టీ నేతలు,కార్యకర్తలు,శ్రేణులతో పాటు ముఖ్యనేతలు,అగ్రనేతలు ప్రచారాన్ని హోరెత్తించారు. నేతలు పరస్పర ఆరోపణలతో ఎన్నికల వాతావరణాన్ని వేడెక్కించారు.సవాళ్లు,ప్రతిసవాళ్లతో రాజకీయాన్ని రంజుగామార్చారు. ఎత్తులు, పైఎత్తు ≫6



వార్త


మనుషుల వెనుక చెప్పే మాటలను వారి ముఖాల మీదనే చెబితే సమాజం నిలబడడం కష్టం.

- బాల్జాక్

# విషమిస్తున్న విషసంస్కృతి!


ఆటపాటల్లో, విద్య, వైద్య, సాంకేతిక రంగాల్లో దేశయువత ఎంతో కీర్తిప్రతిష్టలు సంపాదించింది. భారత్‌ను ప్రపంచ పటంలో విశిష్టస్థానంలో ఉంచుతున్నదని ఒకపక్క సంతోషిస్తుంటే మరొకపక్క అనైతిక కార్యక్రమాలకు మాదకద్రవ్యాల రవాణా, వినియోగం, వ్యాపారాలకు దేశాన్ని అడ్డాగా మారుస్తున్నారనే ఆవేదన వ్యక్తం అవుతున్నది. దేశంలో ఇటీవల పట్టుబడుతున్న మాదకద్రవ్యాల విక్రయాలు, అక్రమ మద్యం సరఫరాలతో పెరుగుతున్న నేరాలు దేశప్రతిష్టను మంటగల్పుతున్నాయనే ఆవేదన వ్యక్తం అవుతున్నది. అందులోనూ ఇటీవల పట్టుబడుతున్న భారీస్థాయి మాదకద్రవ్యాలు, రవాణా చేస్తున్న కొందరు విద్యార్థుల, మరికొందరు సినీ, రాజకీయ ప్రముఖుల పేర్లు వింటుంటే విస్మయం కలుగుతుంది. ఈవ్యాపారం లో కీలకపాత్ర వహిస్తున్న నైజీరియన్లు పట్టుబడుతున్న ప్పుడు ఎందరి పేర్లో వెలుగులోకి వస్తున్నాయి. అయితే సాక్ష్యాధారాలు లేకపోవడంతో వెల్లడించలేకపోతున్నట్లు చెబుతున్నారు. మానవ సమాజాన్ని కాటేస్తున్న ఈ మాదక ద్రవ్యాల వ్యాపారం దేశవ్యాప్తంగా చాపకింద నీరులా విస్తరించిపోతున్న విషయం ఏనాడో గుర్తించారు. మరొకపక్క గంజాయి లాంటి మత్తుపదార్థాల ఉత్పత్తులు తెలుగు రాష్ట్రాల్లో భారీగా జరుగుతున్నాయి. ప్రధానంగా ఖమ్మం, వరంగల్‌తోపాటు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం తదితర జిల్లాల్లో సాగు విస్తారంగా పెరిగిపోతున్నది. గతంలో కొందరు రాజకీయ నాయకుల పాత్ర ఉన్నట్లు కూడా వెలుగుచూసింది. ఇక కొకైన్, బ్రౌన్‌షుగర్, చెరస్ వంటి మాదకద్రవ్యాల వినియోగం అదుపు లేకుండా పెరిగిపోతున్నది. గతంలో ఎక్కడో మూలాలో, సందు గొందుల్లో ఎంతో రహస్యంగా ఈ వ్యాపారం జరిగేది. మాదకద్రవ్యాలు విక్రయించేవారు కానీ, వాడకందార్లు కానీ పోలీసులు అంటే వణికిపోయేవారు. పట్టుబడితే జీవిత కాలం జైలులోనే మగ్గిపోతుందని భయపడేవారు. రానురాను పోలీసులన్నా, ఎక్సైజ్ అధికారులన్నా భయభక్తులు సన్నగిల్లడం వల్లనో లొసుగులతో తప్పించుకోవడంను భయం అనే భావన పెరిగిపోవడంతో క్రమేణా ఈ వ్యాపారం ప్రకారం వాడకందారులను పెంచుకుంటున్నారు. ఈవ్యాపారం బాగా లాభసాటిగా మారిపోవడంతో యువత ఇందులో ప్రవేశిస్తున్నది. ఈ మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. అందులోనూ మధ్య తరగతి, ఎగువ మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారే. సమాజంపై ఎంతటి తీవ్ర ప్రభావం చూపుతున్న ఈ మద్యం, మాదకద్రవ్యాల వినియోగాన్ని, వ్యాపారాన్ని పాలకులు నిరోధించడంలో విఫలమవుతున్నారేమోన నిపిస్తున్నది. ఈ అనర్థాలన్నింటికి మూలం మద్యం అనేది కాదనలేని వాస్తవం. కానీ ప్రభుత్వాలకు మద్యాదాయమే మహా ప్రసాదంగా మారిపోయింది. యేడాది యేడాదికి పెంచుకుంటూపోతున్నారు. సమాజం ఏమైనా ప్రజారోగ్యం ఏమైనా తమకేమి అన్నట్లు ఆదాయమే లక్ష్యంగా ప్రభుత్వాలు దిగజారిపోయాయి. మద్యం వ్యాపారుల మధ్య పోటీపెట్టి రుసుము పెంచుకుంటున్నారు. దీంట్లో పెట్టిన పెట్టుబడిని తిరిగి రాబట్టుకునేందుకు కొందరు వ్యాపారులు నక్షత్రహోటళ్లు, క్లబ్‌లు, పబ్ యజమానులు వినియోగదారులను ఆకర్షించేందుకు రకరకాల పద్ధతులను అవలంబిస్తున్నారు. అందులో భాగంగా ఎక్కువ కిక్ ఇచ్చేందుకు మద్యంలో, సిగరెట్‌లలో మాదకద్రవ్యాలను నింపి అందిస్తున్నారు. దీనికితోడు దేశంలోని కొన్ని నగరాల్లో రష్యా, ఉజ్బెకిస్థాన్ తదితర దేశాల నుంచి అందమైన యువతులను తీసుకువచ్చి నాట్యం పేరుతో అర్ధనగ్నంగా చిందులు వేయిస్తున్నారు. మద్యం, మాదకద్రవ్యాల మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియకుండా పోతున్నది. గతవారంలో ఆంధ్రప్రదేశ్ ప్రకాశంజిల్లాలో ఒక మెడికల్ కాలేజీలో విద్యార్థుల మధ్య ఏర్పడిన వివాదం ఎంతటి తీవ్ర పరిస్థితులకు దారితీసిందో చూస్తుంటే ఆవేదన కలగకతప్పదు. మెడిసిన్ లాంటి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్న విడియోను టీవీల్లో చూసినవారంతా విస్తుపోతున్నారు. అక్కడే కాదు ఆతర్వాత కర్నూలు జిల్లాలో ఒక కాలేజీలో విద్యార్థుల వద్ద మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. ఇక నక్షత్రాల హోటళ్లలో, క్లబ్‌ల్లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొనడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. అదే నాగరికత అనిభావించి అందులో మునిగితేలుతున్నారు. పండుగల సందర్భంగా కొందరు పబ్ యజమానులు ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక కార్యక్రమాల్లో ప్రదర్శిస్తున్న నృత్యాలు, వెకిలి చేష్టలు విషసంస్కృతికి పరాకాష్టగా చెప్పొచ్చు. మొత్తం మీద ఇదే మనసంస్కృతిగా భావించేదురదృష్టపు రోజులు దాపురించాయి. నగరాల్లోనే కాదు పట్టణాలదాటి క్రమేపీ జిల్లాలు, మండలాలు, చివరకు గ్రామాలకుకూడా ఈ పాశ్చాత్య సంస్కృతి ప్రభావం సోకుతుంది. గ్రామీణ జనజీవన ప్రవంతిలో భాసిల్లుతున్న మనసంస్కృతి, సంప్రదాయాలు నాగరికత భయభక్తులు కొట్టుకుపోతున్నాయి. వాటి స్థానంలో డిస్కో, కేఫే, క్లబ్, పబ్ డాన్సులు ప్రత్యక్షమవుతున్నాయి. ఇందులో మాదకద్రవ్యాలు పోటు చేసుకుంటుండడంతో యువత బలైపోతున్నది. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఈ సంస్కృతి అంతకంతకు విస్తరిస్తున్నది. మరోపక్కన్న లైంగిక నేరాలు పెరిగిపోతున్నాయి. దేశవ్యాప్తంగా జరుగుతున్న హత్యల్లో సెక్స్‌వల్ సంబంధించిన నేరాలు అధికశాతం ఉన్నట్లు పోలీసుల రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఈ నేరాలు పెరగడానికి ఈ విషసంస్కృతి కూడా ఒకకారణమని అధికారులుకూడా అంగీకరిస్తున్నారు. ఈ విషసంస్కృతిని రూపుమాపేందుకు ప్రభుత్వంతోపాటు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, మేధావులు నడుం కట్టాలి. ప్రజల భాగస్వామ్యమే మన సంస్కృతి పరిరక్షణకు ఏకైక మార్గం.

ధర్మాత్ముడైన మనిషి మంచి గంధపు చెట్టు వంటివాడు. తనను నరికే గొడ్డలికి కూడా అది సువాసన ఇస్తుంది.



తులసీదాస్

మన జీవితాలను ప్రకాశవంతం చేసుకోవచ్చని మహాత్ముల జీవితాలు గుర్తు చేస్తాయి.



లాంగ్‌ఫెలో

## ప్రజావాక్కు



### నాయకులు సర్దుకుపోవాలి

కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు, అసమ్మతి అసంతృప్తి, అవగాహనారాహిత్యం వంటివిఎక్కువగా ఉంటాయి. ఎన్నికల్లో విజయం సాధించిపార్టీ అధికారంలోకివస్తే ముఖ్యమంత్రి పదవి కోసం కొట్టుకోవటం వలనఇవన్నీ మరింత ఎక్కువ అవుతాయి. ఈకారణంగా ప్రభుత్వాలు కూడా పతనమవుతుం టాయి. ఆ మధ్య కర్ణాటక, మధ్యప్రదేశ్, పంజాబ్‌రాష్ట్రాలలో అదే జరిగింది. అయితే తెలంగాణలో అలాజరగకుండా జాగ్రత్తపడాలి. రాష్ట్రంలో ఒకవేళ పార్టీ అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి పదవి కోసం కొట్లాడుకోవడం, అసమ్మతినిరాజేయటం, అసంతృప్తితో పార్టీకి రాజీనామా చేయడం వంటి పనులకు స్వస్తి పలకాలి. ముఖ్యమంత్రి ఎవరైనా వారికి మద్దతు పలికి పాలనలో వారికి సహకారం అందించాలి. ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను పకడ్బందిగా అమలు చేయాలి. అవినీతికి తావులేని స్వచ్ఛమైన పాలన అందించాలి. అలాఅయితేనే బట్టి విక్రమార్క చేసిన పాదయాత్రకి, రేవంత్‌రెడ్డి, బిఆర్‌ఎస్ ప్రభుత్వంపై చేసిన పోరాటాలకి, కొనుగోలు వ్యూహాలకు, కార్యకర్తలు పడ్డ శ్రమకి తగిన ఫలితం లభించినట్టు అవుతుంది.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### తారుమారైన అంచనాలు

భారత్ క్రికెట్ జట్టు 1983, 2011 వరల్డ్ కప్ మ్యాచ్‌లనే కాకుండా ఇంకా చాలా వన్డే మ్యాచ్‌లను శనివారం తేదీల్లో ఆడి గెలిచింది. టీమ్ ఇండియాకి శనివారం అచ్చొచ్చినరోజు. 2023 వరల్డ్ కప్‌ఫైనల్ మ్యాచ్‌ను కూడా శనివారం నిర్వహించి ఉంటే బాగుండేది. శనివారం సెంటిమెంట్‌తో భారత జట్టు వరల్డ్ కప్‌ను కచ్చితంగా గెలుచుకుని ఉండేది. అది జరగలేదు. టీమ్ ఇండియా కోట్లాది మంది భారతీయులను తీవ్ర నిరాశకు గురి చేసింది. స్వదేశంలో అదీ ప్రధానమంత్రి పేరుతో ఉన్న మైదానంలో టీమ్ ఇండియా ఓడిపోయింది. వరల్డ్‌కప్ ప్రారంభానికి చాలాముందునుంచే ఈమెగా టోర్నమెంటు విజేతలం మనమే వరల్డ్‌కప్ మనదే అంటూ ఎంతో నమ్మకంతో చెప్పుకుంటూ వచ్చారు. అయితే చివరికి ఏమైంది అంచనాలు తప్పయ్యాయి.

-మిథునం, హైదరాబాద్

### విచ్చలవిడిగా వీధికుక్కలు

విచ్చలవిడిగా వీధి కుక్కలు పట్టణాల్లో, గ్రామాల్లో విస్తరించి ఉన్నాయి. కావున వెంటనే అధికారులు, ప్రభుత్వం వాటిపై చర్యలుతీసుకోవాలి. పెద్దవాళ్లు, చిన్నపిల్లలు స్కూల్ నుండి వచ్చే వాళ్లకు చాలా భయంగా మారింది. కుక్కలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి.

- దేవులపల్లి రమేశ్, నంగునూర్, సిద్దిపేటజిల్లా

### మద్దతుగా నిలవాలి

భారత రాజ్యాంగం ప్రకారం 25 సంవత్సరాలు నిండిన వారు ఎవరైనా సరేఎన్నికల్ల పోటీ చేయవచ్చు. కానీ ఇప్పుడున్న సమాజంలో డబ్బు బలం లేకుండా ఎన్నికల్లో పోటీ చేయడం కష్టం. అందువల్ల యువత రాజకీయాల్లోకి రాలేకపోతున్నారు. ఒకవేళ స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగిన వారిపై కొంత మంది రాజకీయ నాయకులు వారికున్న అధికారమదంతో దాడులు చేయించడం, వేధింపులకు గురి చేయడం వంటి నీచమైన పనులు చేస్తున్నారు. ప్రస్తుతమున్న అసమర్థ రాజకీయ నాయకుల పనితీరుకు ఇది నిదర్శనం. ఇందుకు కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తోన్న శిరీష అనే అమ్మాయే ఇందుకుఉదాహరణ. ప్రస్తుతం తనుఇలాంటి వేధింపులనే ఎదుర్కొంటోంది. అందరి నాయకులవలె ఎన్నికల్లో గెలవడానికి అడ్డదారులు తొక్కి, కోట్ల రూపాయలను ఖర్చు చేయకుండా ప్రజలు ఇచ్చి చందాలతో ఎన్నికల ప్రచారం చేస్తూ నేటి యువతికి ఆదర్శంగా నిలుస్తోంది. అసలు తను గెలుస్తుందో లేదో తనకే తెలీదు. కానీ ప్రచారంలో ప్రజల నుంచి ఎక్కువ ఆదరణ వస్తుండడంతో ఇతర పార్టీల అభ్యర్థులు తనకి అడ్డంకులు సృష్టిస్తున్నారు. రాజకీయం అనేది వారసత్వం కాదు. అది పౌరసత్వం అనే విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### ఆశపోతుల ఆరాటం

అసెంబ్లీ ఎన్నికల్లో కాకుంటె లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశాలు ఉంటాయి. కాని అవకాశాల కోసం ఎవరూ ఎదురు చూడడంలేదు. తమకంత ఓపిక లేదన్నట్టుగా ప్రవర్తిస్తున్నారు. టికెట్ ఇవ్వలేదని తెలిసిన వెంటనే కోపోద్రేక్తులు అవుతున్నారు. సొంత పార్టీ వారినే తిడుతూ నిన్నమొన్నటి వరకు విమర్శించిన పార్టీలోకి వెళ్లి చేరుతున్నారు. వీరు నిజంగా పార్టీ విధేయులై ఉంటే ఇలా ఎప్పటికీ చేయరు. టికెట్ ఎవరికిచ్చినా పార్టీ గెలుపుకోసం పనిచేస్తారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### కబ్జాలను అరికట్టండి

గత కొన్నేళ్లుగా పలువురు చెరువులను ఆక్రమించుకుంటున్నారు. యంత్రాలు పెట్టి చదును చేసి నిర్మాణాలను చేపడుతున్నారు. భూముల ధరలు పెరగడంతో చివరికి రహదారులను కూడా కబ్జా చేసి దారుణాలకు పాల్పడుతున్నారు. స్థానిక అధికారులు సర్వేచేసి ఆక్రమణలను తొలగించాలి. భూ కబ్జాలు చేసి స్థిరనివాసం ఏర్పర్చుకుంటున్నవారిని కఠినంగా శిక్షించాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా


**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# తగ్గిపోతున్న గుణాత్మక రాజకీయాలు!

నేర చరిత ఉన్న రాజకీయ నాయకులకు పార్టీ టికెట్లు ఇవ్వకుండా ఎన్నికల సంఘం కూడా తగుచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. రాజకీయాల్లో డబ్బు, మద్యం తీసుకోకుండా ప్రతి ఒక్కరూ విధిగా బాధ్యతలు నిజాయితీగా ఓటు వేసినప్పుడే ప్రశ్నించడానికి అవకాశం ఉంటుంది. పనిచేయకుండా అమలు కాని వాగ్దానాలు ఇస్తే ఓటర్లు కూడా ఓడిస్తారనేటువంటి ఒక అభిప్రాయాన్ని కూడా రాజకీయ నాయకుల్లో బలంగా కలిగిస్తే ఓటర్లు కొంత విజయం సాధించినట్లే. ఓ రకంగా గుణాత్మక రాజకీయాలు కూడా రాజకీయాలను ప్రభావితం చేయడంతోపాటు సుపరిపాలనను కూడా కొంతవరకు ఉపయోగపడతాయనే అంశాన్ని ప్రతి ఒక్కరు గ్రహించి ముందు ఓటుని నిజాయితీగా బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

డాక్టర్ కందగట్ల శ్రవణ్‌కుమార్

తెలంగాణలో నేటి పరిస్థితుల్లో రాజకీయాలు అనేక మలుపులను దారి తీస్తున్నాయి. ఎందుకంటే 1980-90 సంవత్సరాలలో రాజకీయాలు చాలా గుణాత్మకంగా ఉన్నాయి. కాని ఇప్పుడు అవి గుణాత్మకంగా కంటే 'పరిమాణాత్మకంగా' మారుతున్నటువంటి తరుణం నేడు కనిపిస్తుంది. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదం నుండి ప్రజలు ఎన్నికలకు వాడుకుని ఓటు బ్యాంకుగా మారుతున్నటువంటి రాజకీయాలు నేడు తెలంగాణలో చూస్తున్నాం. రాజకీయాలంటే డబ్బు, మద్యం, పలు ప్రలోభాలకు గురి చేయడం, అమలు చేయని వాగ్దానాలు, హామీలు ఇవ్వడం, అవసరాల కోసం పార్టీలు మారడం వారి గెలుపుకై మరొక పార్టీని నిందించడం, కుల, మతాల విద్వేషాలను రెచ్చగొట్టడం, అవసరమైనప్పుడు వాటిని మచ్చిక చేసుకోవడం లాంటి అనేక అంశాలు నేడు రాజకీయాల్లో చూస్తున్నాం. కానీ ఇలాంటి రాజకీయాలు దీర్ఘకాలికంగా ఎటువంటి ప్రయోజనాలను ఇవ్వవు. సమాజంలో ఉన్నటువంటి నేటి యువత వీటిని గమనిస్తూ రాజకీయాలు అంటే ఇదే అనే సందేహంలో కూడా ఉండే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా తెలంగాణ లాంటి రాష్ట్రంలో గత పదేళ్లలో జరుగుతున్నటువంటి రాజకీయాలు అనేక పరిణామాలకు చోటు చేసుకున్నాయి. ఈ పరిణామాల దృష్ట్యా గుణాత్మక రాజకీయాలు తెలంగాణలో తగ్గిపోతున్నాయని ప్రజలలో నేడు చర్చ జరుగుతుంది. సాధారణంగా చాలా కాలం నుండి రాజకీయాల్లో పోటీ చేసే అభ్యర్థుల్లో ఎక్కువ శాతం మంది నేరచరిత నేపథ్యం ఉన్న అభ్యర్థులకు పార్టీలు టికెట్స్ కేటాయిస్తున్నాయి. ఇటీవల 'ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్' ప్రకటించినటువంటి నివేదిక ప్రకారం 119 నియోజకవర్గాల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, ఎంఐఎం ఈ నాలుగు పార్టీల నుండి మొత్తం 360 మంది అభ్యర్థులు పోటీలో ఉంటే వారిలో 226మందికి నేరచరిత్ర ఉంది అని పేర్కొన్నారు. బిఆర్ ఎస్‌లో 50 మందిపై 120కేసులు నమోదు అయితే, కాంగ్రెస్ పార్టీలో 84 మందిపై 540 కేసులు, బిజెపిలో 78 మందిపై 549 కేసులు, ఎంఐఎంలో ఆరుగురుపై 11 కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. అయితే నేరచరిత్ర ఉన్న అభ్యర్థులకు టికెట్లు ఇవ్వడం వల్ల ప్రజల్లో నాయకులపై పార్టీలపై విశ్వాసం తగ్గిపోయే అవకాశం ఉంది. సమాజంలో ఉన్న ప్రజలకు యువతకు పార్టీలపై అభ్యర్థులపై నమ్మకం సన్నగిల్లే ప్రమాదం కూడా ఉంటుంది. కాబట్టి రాజకీయ పార్టీలు మంచి అభ్యర్థులను తమ అభ్యర్థులుగా ప్రకటిస్తే మంచిదని ప్రజలు చాలారోజుల నుంచి అభిప్రాయపడుతున్నారు. ఎన్నికలంటే డబ్బుతో కూడుకున్న వ్యవహారం అని పోటీ చేయడానికి అభ్యర్థులలో లక్షల్లో కాకుండా కోట్లలో ఆదాయం ఆస్తులు ఉండాలనే భావన నేటి యువతలో, ప్రజల్లో కూడా ప్రస్తుత పార్టీలు ఒక అభిప్రాయాన్ని ఏర్పరుస్తున్నాయి. ఎందుకంటే ఒకప్పుడు తక్కువ ఖర్చుతో పోటీచేసి అభ్యర్థి గుణగణాలు, వెనుక ఉన్న పార్టీ బట్టి గెలిచేవారు. కానీ ఇప్పుడు ఓటర్లకు డబ్బు, మద్యం, పలు, అవసరాలు తీర్చి ఓటు బ్యాంకులు సాధించుకోవాలని పలు పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. కాబట్టి ఎన్నికల్లో ఖర్చుపెట్టే డబ్బు కూడా విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా ఇది తెలంగాణ రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువ ఉందని తెలుస్తుంది. ఎందుకంటే ఉత్తరాది రాష్ట్రాల్లో ఒక ఎమ్మెల్యే కావడానికి లక్షల్లో మాత్రమే ఖర్చుచేస్తే సరిపోతుంది. కాని తెలంగాణ లాంటి రాష్ట్రంలో లక్షల్లో ఖర్చు చేసినా కనీసం కార్పొరేటర్ కూడా అవ్వలేరని ముఖ్యంగా ఇది తెలంగాణ రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల కంటే ఈపరిస్థితి ఎక్కువ ఉందని తెలుస్తుంది. ఈ మధ్య కాలంలో ఎన్నికల సంఘం ఐదురాష్ట్రాలు ఎన్నికల కోడ్ సందర్భంగా తనిఖీల్లో విలువైన వస్తువులు, నగదు, మద్యం, డ్రగ్స్, ఆభరణాలు స్వాధీనం చేసినట్టు పేర్కొంది. అందులో అత్యధికంగా తెలంగాణలోనే దాదాపు 659 కోట్ల నగదును పట్టుకున్నారని తెలిసింది. అంటే దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో పట్టుకున్న నగదు కానీ, ఖర్చుపెట్టే డబ్బు కానీ ఎక్కువ ఉందని అర్థమవుతుంది. ఇలా కొనసాగితే సామాన్యులు, మధ్యతరగతి ప్రజలు ఎన్నికల్లో పోటీచేసే అవకాశం లేకుండాపోతుంది. ప్రజాస్వామ్యంలో సాధారణ మనిషి కూడా పోటీ చేసేస్థాయికి ఎదిగినప్పుడే ఆ రాజకీయాలు గుణాత్మకంగా సాగినట్టుకానీ ఆ పరిస్థితులు నేడు తెలంగాణలో కనిపించడం లేదు. అమలు కానీ హామీలు, వాగ్దానాలు ఈ మధ్య అన్నిపార్టీలు ఒక పార్టీనిచూసి మరొకటి ప్రజలకు అధికారంలోకి వస్తే అమలు కానీ ఉచిత హామీలు, వాగ్దానాలు చేస్తూ ప్రజలను సోమరులుగా చేసే తప్పుడు హామీలను కూడా ఇస్తున్నాయి. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి, దేశఆర్థిక, సామాజిక పరిస్థితులను మార్చడానికి కావలసినటువంటి కొన్ని పథకాలు, ప్రజాసంక్షేమం కోసం కొన్ని విధానాలను ప్రజలు కోరుకుంటున్నారు అవి కాకుండా కులాలవారీగా, మతాలవారీగా, సంఘాలవారీగా పలువాగ్దానాలు అన్ని పార్టీలు ఇస్తున్నాయి. వాటి అమలు సాధ్యాసాధ్యాలని పట్టించుకోవడం లేదనే విమర్శ అన్ని పార్టీలకు ఉంది. రాజకీయాల్లో పోటీ చేసే అభ్యర్థులు కానీ పార్టీ ముఖ్య నాయకులు తమ పార్టీ అధికారంలోకి వస్తే ఏం చేస్తుంది? ఎలా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లుతుంది? అని ఒక దూరదృష్టితో కూడిన విజన్‌ని ప్రజల్లో చెప్పకుండా ఇతర పార్టీలను దూషిస్తూ, ఇతర పార్టీలకు సంబంధించినటువంటి అంశాలను ఎక్కువగా ఫోకస్ చేస్తూ వ్యక్తిగత విమర్శలు, దూషణలు తోటే ప్రచారాన్ని చేస్తున్నాయి. ప్రజలకు చేయాల్సినటువంటి పనులను గాలికి వదిలేసి ఎక్కువ మంది నాయకులు పక్షపార్టీలను నిందిస్తూ ప్రచారాన్ని సాగిస్తున్నాయి. దీనివల్ల ప్రజలు ఏం కోరుకుంటున్నారు, వారికి ఏందేవాలనే ఒక లక్ష్యం పూర్తిగా అందరికి చేరదు. ఎందుకంటే రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలకంటే సామాజిక సంక్షేమం కోసం చెప్పే మాటలే ప్రజల్ని ఆలోచింపచేస్తాయి. ఎన్నికలంటే ప్రచారాలు ఓటు బ్యాంకును తమ వైపునకు తిప్పుకునే విధంగా చేసే వాగ్దానాలు, హామీలు డిక్లరేషన్లు ఉంటాయి. ప్రజలు కూడా వీటిని తమ ప్రాంతాలకు సంబంధించినటువంటి అభివృద్ధి కోణంలోనే చూడాలేతప్ప కుల, మత, సంఘాలవారీగా తమ అవసరాలు తీర్చేవిధంగా గానీ, డబ్బు కోసం, మద్యం కోసం ఓటు వేస్తే ఐదు సంవత్సరాలు బాధపడాల్సి వస్తుంది. పోటీచేసే వ్యక్తి బలమైన వ్యక్తి లేకపోతే బలమైన పార్టీ నుండి వచ్చాడా అనే విషయాన్ని ఆలోచించకుండా గెలిపిస్తే మంచి చేస్తాడా? మన సమస్యలపై పోరాడుతాడా అనే విషయాన్ని గమనించి డబ్బు తీసుకోకుండా నిజాయితీగా ఓటు వేసే చైతన్యం ఓటర్లలో మరింత రావాల్సిన అవసరం ఉంది. కొంతమంది ప్రలోభాలకు లొంగి డబ్బు తీసుకొని ఓటు వేస్తే ఆ ప్రభావం మీద ప్రజలందరిపై కూడా పడే ప్రమాదం ఉంది. చివరగా పది సంవత్సరాలకు ముందు ఉన్న రాజకీయాలకు నేటి రాజకీయాలకు చాలా వ్యత్యాసం ఉందని చాలా మంది ప్రజలు బాధపడుతున్నారు. ఎందుకంటే అప్పుడు, ఇప్పుడు జరుగుతున్నటువంటి వ్యత్యాసాన్ని ప్రజలు గమనించారు. రాజకీయాలంటే కేవలం ప్రజలని ఐదేళ్లకోసారి తప్పుడు వాగ్దానాలు ఇస్తూ ఓట్లుపడే వరకు వారికి కావలసిన హామీలు ఇస్తూ తర్వాత గాలికి వదిలేసే రాజకీయ వ్యవస్థ ఉన్నంతకాలం ఈ సమాజంలో రాజకీయాల పట్ల అందరికీ మంచి అభిప్రాయం ఏర్పడదు. అదే విధంగా పనిచేయని సంక్షేమం కోసం పోరాడని, అమలు కానీ హామీలను ఇస్తున్న రాజకీయ నాయకులను, పార్టీలను చిత్తుగా ఓడించాల్సినటువంటి బాధ్యత ఓటర్లపై కూడాఉంది. నేర చరిత ఉన్న రాజకీయ నాయకులకు పార్టీ టికెట్లు ఇవ్వకుండా ఎన్నికల సంఘం కూడా తగుచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. రాజకీయాల్లో డబ్బు, మద్యం తీసుకోకుండా ప్రతి ఒక్కరూ విధిగా బాధ్యతలు నిజాయితీగా ఓటు వేసినప్పుడే ప్రశ్నించడానికి అవకాశం ఉంటుంది. పనిచేయకుండా అమలు కాని వాగ్దానాలు ఇస్తే ఓటర్లు కూడా ఓడిస్తారనేటువంటి ఒక అభిప్రాయాన్ని కూడా రాజకీయ నాయకుల్లో బలంగా కలిగిస్తే ఓటర్లు కొంత విజయం సాధించినట్లే. ఓ రకంగా గుణాత్మక రాజకీయాలు కూడా రాజకీయాలను ప్రభావితం చేయడంతోపాటు సుపరిపాలనను కూడా కొంతవరకు ఉపయోగపడతాయనే అంశాన్ని ప్రతి ఒక్కరు గ్రహించి ముందు ఓటుని నిజాయితీగా బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●



# అక్షరాస్యత శాతాన్ని పెంచడం ఆవశ్యకం

డి.జె.మోహన్

ఒక వ్యక్తి ఆర్థిక, సామాజిక, సాంఘిక అభివృద్ధి ఆ వ్యక్తి విద్యాస్థాయి మీద ఆధారపడి ఉంటుందనేది కాదనలేని నిజం. ఇది వ్యక్తికే కాకుండా కుటుంబానికి, ప్రాంతానికి, దేశానికి, ప్రపంచానికి ఆపాదించవచ్చు. అభివృద్ధి చెందిన దేశాలలో ఉండే ప్రజల అక్షరాస్యతా శాతం కచ్చితంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో నివసించే ప్రజల అక్షరాస్యత కంటే ఎక్కువగానే ఉంటుంది. అక్షరాస్యతా శాతాన్ని లెక్కించడానికి అక్కడ ఉండే ప్రజలలో చదవడం, రాయడం వచ్చే వారిని అక్షరాస్యులుగా పరిగణిస్తున్నారు. ఇది ఒకకోణం మాత్రమే. మరో కోణంలో చూస్తే ఇప్పుడున్న ప్రపంచ ప్రజల ఆలోచనా సరళిలో విప్లవాత్మకమైన ఆధునిక పోకడలు వచ్చిచేరాయి. అందువలన అక్షరాస్యులు నిర్వచనాన్ని మార్చవలసిన అవసరం ఉంది. కానీ ఇప్పుడున్న గణాంకాలన్నీ కూడా కేవలం పై రెండు అంశాల ప్రాతిపదికనే లెక్కించబడ్డాయి. ముందుగా ఈ గణాంకాలు ఎలా ఉన్నాయో చూస్తే ప్రపంచవ్యాప్తంగా 2020 సంవత్సరం ప్రాతిపదికగా సుమారు 763 మిలియన్ల మంది యువకులు, పెద్దలకు ప్రాథమిక అక్షరాస్యతా నైపుణ్యాలు లేవు. 15 సంవత్సరాలపైబడి ఉండే పురుషుల అక్షరాస్యతా రేటు 90 శాతం కాగా, స్త్రీలు 82.7 శాతంతో పురుషుల కంటె కొంచెం తక్కువ శాతంతో వెనుకబడి ఉన్నారు. దేశానికి, దేశానికి ఈ గణాంకాలలో కొంత తేడా ఉండడం మనం గమనించవచ్చు. ఈ గందరగోళానికి కారణం చాలా దేశాలు ప్రతిసంవత్సరం తమ అక్షరాస్యతను నివేదించవు. అలాగే చాలా దేశాలు అక్షరాస్యతగా అర్హత పొందే వాటిపై సరిపోలని నిర్వచనాలను కలిగి ఉన్నాయి. అభివృద్ధి చెందిన దేశాలు దాదాపు ఎల్లప్పుడూ 96శాతం లేదా అంత కంటే ఎక్కువ వయోజన అక్షరాస్యత రేటును నమోదు చేస్తుంటే దీనికి విరుద్ధంగా తక్కువ అభివృద్ధి చెందిన దేశాలు సగటు అక్షరాస్యత రేటు 65శాతం మాత్రమే నమోదు చేశాయి. నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్(ఎన్.ఎస్.ఓ)వారు విడుదల చేసిన డేటా ప్రకారం 2021 నాటికి భారతదేశ సగటు అక్షరాస్యత రేటు 77.70 శాతంగా నమోదయింది. ఇందులో పురుషులు 84.70శాతం స్త్రీలు70.30శాతంగా ఉన్నారు. అలాగే 2019-21లో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్.హెచ్.ఎఫ్.ఎస్)-5 విడుదల చేసిన గణాంకాల ప్రకారం 15 నుండి 49 సంవత్సరాల వయస్సుగల పురుషులలో 87.4 శాతం, మహిళల్లో 71.5శాతం అక్షరాస్యత కలిగి ఉన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశ మొత్తం జనాభాలో 76.34 కోట్ల మంది అక్షరాస్యులు ఉన్నారు. వీరిలో పురుషులు 43.46 కోట్లు కాగా మహిళల 32.8 కోట్ల మంది ఉన్నారు. దేశం మొత్తం అక్షరాస్యత శాతం 72.9 శాతం. ఇందులో పురుషుల అక్షరాస్యత రేటు 80.89 శాతం, స్త్రీల అక్షరాస్యతరేటు 64.64శాతం జాతీయస్థాయిలో 16.25శాతం పాయింట్లు లింగ వ్యత్యాసాన్ని ఇదిసూచిస్తుంది. రాష్ట్రాల వారీగా చూసుకుంటే కేరళ 96.2 శాతంతో అత్యధిక అక్షరాస్యత రేటు కలిగిన రాష్ట్రంగానూ, ఆంధ్రప్రదేశ్ 66.4 శాతంతో చివరనఉంది. ఆంధ్రప్రదేశ్‌లో పురుషుల అక్షరాస్యత రేటు 73.4 శాతం, స్త్రీల అక్షరాస్యత రేటు 59.5 శాతంగా నమోదు చేయబడింది. తెలంగాణలో సగటు అక్షరాస్యతరేటు 72.8 శాతం వీరిలో పురుషుల అక్షరాస్యతా రేటు 80.5శాతం, మహిళల అక్షరాస్యతరేటు 65.1 శాతంగా ఉంది. మనదేశంలో మొత్తం అక్షరా స్యత రేటు 77.7 శాతం. ఇందులో గ్రామీణ ప్రాంతాల రేటు 73.5 శాతంగానూ, పట్టణ ప్రాంతాలరేటు 87.7శాతంగా ఉంది. గ్రామీణప్రాంతంలో ప్రాథమిక స్థాయివరకు 20.9శాతం, అప్పర్ ప్రైమరీవరకు 17.2 శాతం సెకండరీ, హైయర్ సెకండరీ వరకు 24.9శాతం, గ్రాడ్యుయేషన్ వరకు 5.7శాతం చదివిన వారు ఉన్నారు. ఇదే పట్టణ ప్రాంతాలలో తీసుకుంటే ప్రాథమికస్థాయివరకు 14.7శాతంఉన్నతస్థాయి వరకు 14శాతం, సెకండరీ స్థాయి వరకు 35.8శాతం, గ్రాడ్యుయేషన్ స్థాయివరకు 21.7శాతం మంది చదివినవారు ఉన్నారు. మనదేశం వందశాతం అక్షరాస్యత రేటు సాధించడానికి ఎన్నోసవాళ్లు ఎదుర్కోవాలి. అన్నిటికన్నా పెద్దసవాళ్లు పేదరికం, ఆర్థిక అసమానత. పేదలు కేవలం పొట్ట పోషించుకోవడం పైనే దృష్టి పెడతారు. అలాగే గిరిజన ప్రాంతాలలో నివసించే ప్రజలు, సామాజికంగా కట్టు బాట్లు, మూఢనమ్మకాలు ఎక్కువగల కొన్ని వర్గాలలో బాలికలను బడికి పంపించరు. అధిక జనాభా కూడా ఒక అడ్డంకిగా నిలుస్తుంది. విద్య ఉమ్మడి జాబితాలో ఉన్న కారణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై ఎక్కువ బడ్జెట్‌ని కేటాయిస్తున్నాయి. అందరికి పాఠశాలను అందుబాటు లోకి తెచ్చింది. అయినా ప్రజలలో అవగాహన, చైతన్యం లేనంత వరకూ వందశాతం అక్షరాస్యత సాధించడం కష్టం. ●

# ఆర్థిక విధానాల్లో లోపంవల్లే పెరుగుతున్న పేదరికం!



సిహెచ్ వి ప్రభాకర్‌రావు

ఎన్నికలు రాగానే అన్ని పార్టీలకు, నాయకులకు ప్రజల పేదరికం, సమస్యలు గుర్తుకొస్తాయి. అన్ని రోజులు ఒకేలా ఉండయని, ప్రజలు కూడా ఎంతో కొంత తమ బాగోగుల గురించి ఆలోచిస్తారనే ఇంగితజ్ఞానం లేని రాజకీయ పార్టీలు, ఓట్లు దండుకోవడానికి ఎన్ని పాట్లుపడాలో అన్నీ ఫీట్లు వేస్తారు. ప్రతి మనిషికి కావాల్సిన కూడు, గుడ్డ, నీడ కల్పించడంలో విఫలం అయిన ప్రభుత్వాలు, మళ్లీ ఎన్నికల్లో అవే హామీలను కొత్త పేర్లతో గుప్పిస్తూ ప్రజలను మోసం చేయడానికి ధైర్యంగా ముందుకు వస్తున్నాయి. పించన్లు, రైతుబంధు, దళిత బంధు, బిసిబంధు, మరో బందు అనే పేర్లతో ప్రజలకు వ్యక్తిగత సహాయం చేసి, ఎన్నికల్లో లబ్ధి పొందాలనే లక్ష్యంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్న రాజకీయ పార్టీలకు సరైన ఆర్థిక విధానాలు లేకపోవడంతో, దేశ ప్రగతి తిరోగమన దిశలో సాగుతుందనే ప్రచారం జరుగుతుంది. ఆర్థిక విధానాలలో ముందుచూపులేని ఉపాధి కల్పన విధానాలు లేకపోవడమే యువతకు, నిరుద్యోగులకు శాపంలా మారింది. కాంగ్రెస్, బిజెపి పార్టీలు గత 75సంవత్సరాలుగా కేంద్రంలో కాంగ్రెస్, తెలుగుదేశం, బిఆర్ఎస్, డిఎంకె, సమాజ్‌వాది పార్టీ, ఆర్‌జెడి, కమ్యూనిస్టుపార్టీలు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నా, రోజురోజుకూ దేశంలో పేదరికం పెరిగిపోతుంది. గతంలో ఇందిరాగాంధీ పేదరికాన్ని నిర్మూలించాలి అనే నినాదంతో అధికారంలోకి వచ్చినా, ఆ తరువాత కాలంలో మారిన ప్రపంచ పరిస్థితుల నేపథ్యంలో ఆర్థిక సరళీకరణ విధానాల నేపథ్యంలో ప్రచారం పెరిగింది. ప్రసార, సమాచార మాధ్యమాల పెరుగుదలతో ప్రపంచమంతా ఒక కుగ్రామంలా మారిందనే ప్రచారం జరుగుతుంది. కానీ అదే కాలంలో పేదరికం కూడా అంతకంటే వేగంగా పెరుగుతుంది. భారతదేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేని పనులను చేసి, ప్రజలకు మరింత ఉన్నతమైన జీవితాన్ని అందిస్తాననే హామీతో అధికారంలోకి వచ్చిన బిజెపి పాలనలో గత తొమ్మిదిన్నర ఏళ్లలో దేశంలో పేదరికం పెరిగింది. కానీ తగ్గలేదు. అంకెల గారడీతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేసినా, ఇటీవల దేశప్రధానే స్వయంగా 80కోట్ల మంది ప్రజలకు ఉచితంగా మరో ఐదేళ్లపాటు ప్రతి ఒక్కరికి ఐదు కిలోల బియ్యం ఇస్తామని చేసిన ప్రకటనే దేశ ప్రజల ఆర్థిక స్థితికి అద్దంపడుతుంది. అధికారంలో ఉన్నవారు ఎవరైనా క్షేత్రస్థాయిలో జరుగుతుంది మాత్రం ఒకటే. పేదవారి



జీవితాలు మరింత పేదరికంలో మగ్గిపోవడమే. భారతదేశ ఆర్థిక ప్రగతి శరవేగంతో పరిగెడుతుందని, ప్రపంచంలో ఐదోవ ఆర్థిక వ్యవస్థగా ఏదిగామని, మరో రెండేళ్లలో ఐదు ట్రిలియన్లకు ఎదుగుతామని, ఇదో గొప్ప విజయమని బిజెపి ప్రభుత్వం, నాయకులు ప్రచారం చేసుకొంటున్నారు. అలాగేరాష్ట్రాలలో ఉన్న ఆయా పార్టీల ప్రభుత్వాలు కూడా తమహయాంలో రాష్ట్ర ప్రగతి మూడుపువ్వులు, ఆరుకాయలుగా ఎదిగిందని ప్రజలు ఎంతో అభివృద్ధి చెందారని ప్రకటించుకొంటున్నాయి. దేశం ప్రపంచంలోనే గొప్పగా అభివృద్ధి చెందుతుందనే ప్రచారం జరుగుతున్నా వాస్తవానికి దేశంలో ప్రజల పరిస్థితి రోజురోజుకూ దిగజారిపోతుందని ప్రభుత్వ లెక్కలే చెపుతున్నాయి. ఐక్యరాజ్యసమితి, ఐఎంఎఫ్ కానీ దేశంలోని గణాంకశాఖ విడుదల చేస్తున్న వివరాలను పరిశీలించినా ఈ విషయం స్పష్టం అవుతుంది. ఈ నేపథ్యంలో దేశంలోని ఐదురాష్ట్రాల ఎన్నికల్లో నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యాయి. తెలంగాణలో మరో రెండు, మూడు రోజుల్లో ఎన్నికలు జరగబోతున్నాయి. అన్ని మిజోరాం మినహా మిగతా నాలుగు రాష్ట్రాలలో బిజెపి, కాంగ్రెస్ పోటీ చేస్తుంది. తెలంగాణలో మాత్రం బిఆర్ఎస్ అధికారంలో ఉండి, కాంగ్రెస్‌తో పోటీ ఇస్తుంది. అన్ని పార్టీల ఎన్నికల మేనిఫెస్టోలుచూస్తే, పేర్లు మారి పథకాలు ప్రకటించారే కానీ మూల సమస్యలైన నిరుద్యోగం, పేదరికం విషయంలో ఎలాంటి ప్రయోజనాత్మక కార్యక్రమాలు చేపడతామనే అంశాన్ని మాత్రం దాటవేస్తున్నాయి. మహిళలకు వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు ఇప్పుడు ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని మరింత పెంచుతామనే హామీ తప్ప యువతకు, నిరుద్యోగులకు శాశ్వత సంపాదన కలిగించే పథకాలు ఏవీ ఈ ఎన్నికల ప్రణాళికలో లేకపోవడం, ఆయా పార్టీలకు సరైన ఆర్థిక విధానాలు లేవని, తాత్కాలికంగా కొన్నివర్గాలకు లంచంగా, సంక్షేమ పథకాల పేర ఇచ్చి, అధికారంలోకి రావడమే పార్టీల పరమావధిగా కనబడుతుంది. పేదల దుస్థితిని ఆర్థిక దృష్టితో కాకుండా, మత, జాతుల పేర కూడా కొన్ని పార్టీలు విభజించి, ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నాయి. ఒక పార్టీని బూచిగా చూపి మరోపార్టీ అల్పసంఖ్యాకులను, దళితులను, విడదీసి, ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారు. ఆర్థికంగానే కాకుండా విద్య, వైద్యంలో కూడా పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయి. పేదరికానికి విద్య ప్రధానం అన్నమాట కూడా నిజమే. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినా, ఇంకా వీరికి సరైన విద్యావకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. ఎన్నికల ప్రణాళికలో ఎన్ని హామీలు ఇచ్చినా, నిజాయితీతో ప్రజలలోని పేదరికాన్ని తొలగించిన రోజే దేశ, రాష్ట్ర ప్రగతికి అవకాశం ఉంటుంది. సరైన ఆర్థిక విధానాలు లేక రోజురోజుకూ సంక్షేమ పథకాల వ్యయం పెరిగిపోయి, ఆర్థిక పరిస్థితి దిగజారిపోయి, దేశమే పేద దేశంగా మారి, మళ్లీ యాభై దశకంలోని పరిస్థితి రాకుండా చూడవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు. ●

# చీఫ్‌గెస్ట్‌గా రామ్‌చరణ్

సంతోషం.. సినిమా అవార్డులు... ఏటా నిర్వహించే ఈ వేడును ఇపుడు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ సారి ఈ వేడుకలు సౌత్‌ఇండియా మొత్తం తిరిగి చూసేలా గోవాలో నిర్వహించేందుకు సురేష్ కొండేటి ప్రణాళికలు సిద్ధంచేశారు.. డిసెంబర్ 2వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు నుంచి డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియం, గోవాలో జరగబోతున్నాయి.. ఈవేడుక లకు సంబంధించి ఇప్పటికే పెద్దఎత్తున డిజిటల్ ప్రమోషన్స్ తోపాటు గోవాలో సైతం ఆఫ్‌లైన్ అన్‌లైన్ ప్రమోషన్స్ పెద్దఎత్తున జరుగుతునాననయి.. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా మెగాపవర్ స్టార్ రామ్‌చరణ్, ఆర్‌ఆర్‌ఆర్ లాంటి బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టి ప్రస్తుతం శంకర్ దర్శకత్వం లో గేమ్ చేంజర్ సినిమా చేస్తున్న ఆయన ప్రస్తుతం మైసూర్‌లో షూటింగ్‌లో ఉన్నారు. సురేష్ కొండేటి తాజాగా మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్‌ను కలిసి ఆయన ను సంతోషం సౌత్‌ఇండియా అవార్డుల వేడుకకు ముఖ్య అతిథిగా హాజరుకా వాలని కోరితే అందుకు ఆయన సంతోషంగాగ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రస్తుతం గోవాలో ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ జరుగుతోంది.. దాన్ని అనుసరిస్తూ సంతోషం సౌత్ ఇండియన్ ఫిలిం అవార్డుల వేడుక కూడ ఘనంగా



# సిద్ధు జొన్నలగడ్డ 'టిల్లు స్క్వేర్' రెండో పాట

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ డీజే టిల్లుతో మంచి గుర్తింపు తెచ్చుకుని, సక్సెస్‌ఫుల్ స్టార్‌గా మారారు. ఈచిత్రం ఆయనకు, ఆయన పోషించిన పాత్రకు ఎందరో అభిమానులను సంపాదించి పెట్టింది.. ఇపుడు డీజే టిల్లు చిత్రానికి సీక్వెల్‌గా రూపొందుతున్న టిల్లు స్క్వేర్‌తో అలరించటానికి సిద్ధమవుతున్నారు సిద్ధు.. మల్లిక్ రామ్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. తన అందం, అభినయంతో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేకస్థానం సంపాదించుకున్న అనుపమ



పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన మొదటి గీతం టికెట్టే కొనకుండా.. పాటలో అనుపమగ్లామరస్ అవతార్ టాక్ ఆఫ్‌ది టౌన్‌గా నిలిచింది.. ఇపుడు రెండో పాటలో కూడ ఆమె ఆకట్టుకుంటోంది. ఇక సిద్ధు జొన్నలగడ్డ పాటకి మరింత ఉత్సాహం తీసుకొచ్చారు. రాధిక.. పాట ఆకర్షణీయగా బీట్‌ను కలిగి ఉంది.. రామ్ మిరియాల తన విలక్షణమైన శైలిలో పాటను సర్వరపరచటమే కాకుండా ఆయనే స్వయంగా ఆలపించారు. ఈ గీతానికి కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ సహనిర్మాతగా వ్యవహరిస్తునాననరు. ఈచిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. ఈచిత్రం 2024 ఫిబ్రవరి 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది

# నవదీప్ సరికొత్తగా ..

సూపర్ టాలెంట్ యాక్టర్ నవదీప్ కొంత విరామం తర్వాత హీరోగా, సరికొత్తగా నవదీప్‌గా 2.0గా కన్పించబోతున్న చిత్రం లవ్..మౌళి. విభిన్నమైన ఈచిత్రానికి అవనీంద్ర దర్శకుడు.. ఈచిత్రాన్ని నైరా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్ బ్యానర్లతోకలిసి నిర్మాణ పనులు టాలీవుడ్ టాలెంటెడ్‌టెక్నీషియన్లుకు అడనగా మారిన సి.స్పేస్ బాధ్యతలు తీసుకుంది.. ఇప్పటిఏ ఈసినిమా నుంచి రిలీజైన నవదీప్ లుక్‌తోపాటు విడుదలైన ఏంతమ్ ఆఫ్ లవ్ మౌళి సాంగ్‌ఉ మంచి స్పందన వచ్చింది. ఈచిత్రంలో చాలా డిఫరెంట్‌గా నవదీప్ కన్పించటంతో ఈసినిమా నవదీప్2.0గా అభిమానులంతా ఒక డిఫరెంట్‌కాన్సెప్ట్‌లో ఉంటుందని మంచి అంచనాలతో ఈసినిమా గురించి ఎదురుచూస్తునాననరు.. తాజాగా విడుదలైన వల్, మౌళి హీరో టీజర్ చూస్తుంటే. వీరి అంచ




నాలను మరింత పెంచేలా ఉంది..నవదీప్ మాట్లాడుతూ, మనం లైఫ్‌లో ఎన్నో చేయాలనుకుంటామని, కానీ జరిగేది వేరు అని అన్నారు. మనం పెట్టే పరుగులో ఆ విషయాన్ని గమనించం అనాననరు.. అయితే ఎక్కడో ఒక దగ్గర ఆగి ఆలోచిస్తూ మనకు ఆ విషయం తెలుస్తుందన్నారు. హీరోయిన్ పంఖురి గిద్వాని మాట్లాడుతూ ,నా లైఫ్‌లో నేను చేయలేను అనుకున్న సాహసాలన్నీ ఈచిత్రం షూటింగ్ టైమ్‌లో చేశానని అన్నారు. ప్రేమ గురించి ఎంతో నిజాయితీగా బ్యూటిఫుల్‌గా చెప్పిన లవ్‌స్టోరీ అన్నారు. అందరం ఓ ఫ్యామిలీలా కలిసి ఈచిత్రానికి పనిచేశామని తెలిపారు.. సమావేశంలో నటి భావన, కళా దర్శకుడు కిరణ్ మామిడి తదితరులు పాల్గొన్నారు.



# కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లిన 'కాంతార చాప్టర్ 1

కాంతార సినిమా ఎంతటి ఘన విజయంసాధించిందో తెలిసిందే. ప్రస్తుతం కాంతార చాప్టర్1 ఫస్ట్‌లుక్ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేలా.. కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లేలా ఈ పస్ట్‌లుక్ ఉంది.. టీజర్‌లో రిషబ్‌శెట్టి లుక్ చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు.. దర్శకఉడిగా రిషబ్‌శెట్టి క్రియేట్ చేసిన ప్రపంచం ఎలా ఉంబోతోందా? అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ఇక ఈ టీజర్‌లో విన్పించిన సంగీతం ఇంకా చెవుల్లో మార్మోగుతూనే ఉంది.. ఏడు భాషల్లో కాంతార ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను, టీజర్‌ను రిలీజ్ చేశారు.. గత ఏడాది కాంతార దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కాంతార చిత్రంలో చూపించిన విజువల్స్ ఆర్ఆర్, ప్రకృతికి మనిషికి ఉండాల్సిన బంధం, ఉన్న సంబంధాన్ని ఎంతో గొప్పగా చూపించారు.. హోంబలే ఫిల్మ్స్ సంస్థ నుంచి వచ్చేచిత్రాలు పాన్‌ఇండియా స్థాయిలో అలరిస్తున్న సంగతి తెలిసిందే.




ఈవెంట్ పిక్: ఫిల్మ్‌ఫేర్ ఓటిటి అవార్డుల వేడుకలో ఆలియాభట్, విజయ్‌వర్మ

# నందమూరి కళ్యాణ్‌రామ్ 'డెవిల్'

వైవిధ్యమైన సినిమాలన చేస్తూ తనదైన గుర్తింపు సంపాదించుకున్న టాలీవుడ్ హీరో నందమూరి కళ్యాణ్‌రామ్ ..ఆయన హీరోగానటిస్తున్న తాజా చిత్రం డెవిల్.. ఈచిత్రాన్ని అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా డైరెక్టు చేస్తున్నారు. రీసెంట్‌గా రిలీజైన డెవిల్ మూవీ టీజర్, మాయ చేశావే.. సాంగ్‌కు చాలా మంచిస్పందన వచ్చింది. ఈక్రమంలో మేకర్స్ ఈ సినిమా నుంచి దిస్ ఈజ్ లేడీ రోజ్. అనే లిరికల్ వీడియోను సెకండ్ సాంగ్‌గా రిలీజ్ చేశారు.. ఈ పాటను జవాన్



చిత్రంలో టైటిల్‌ట్రాక్‌తో ఆకట్టుకున్న లేటెస్ట్ సింగింగ్ సెన్సేషన్ రాజకుమారి పాడటం విశేషం.. ఆమె ఎనర్జిటిక్ వాయిస్ పాటకు మరింత ఎట్రాక్షన్‌గా మారింది.. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందించారు.. ఈ పాటకు శ్రీహర్ష ఇమాని సాహిత్యం అందించారు. ఈ పాటలో నందమూరి కళ్యాణ్‌రామ్ తెలుపు రంగు షూట్ డ్రెస్‌లో ఆకట్టుకున్నారు. ఈసాంగ్ థియేటర్స్‌లో ఆడియెన్స్‌కు కళ్లకు విందులా ఉంటుందని మేకర్స్ తెలిపారు.

# ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుంది:

క్రైమ్, సస్పెన్స్ థ్రిల్లర్‌లో క్లూస్‌టీం ప్రాముఖ్యను చూపించేలా తెరకెక్కించిన చిత్రం అథర్వ.. ఈ మూవీని నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో పెగ్గో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మించారు.. ఈమూవీలో కార్తీక్ రాజు, సిమ్రాన్ చౌదరి, ఐరా హీరోహీరోయిన్లుగా నటించారు. ఈచిత్రానికి మహేష్‌రెడ్డి దర్శకత్వం వహించారు. సుభాష్ నూతలపాటి నిర్మించారు. విజయ, ఝాన్సీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా వ్యవహరించారు. డిసెంబర్ 1న ఈచిత్రం థియేటర్లలోకిరానుంది. ఈనేపథ్యంలో మూవీ డైరెక్టర్ మహేష్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.



**అథర్వ కథ ఎలా పుట్టింది? ఈ కథకు మూలం ఏంటి?**

క్లూస్ టీం హెడ్ వెంకన్న గారి ఇంటర్వ్యూని చూశాను.. మామూలుగా ఓక్రైమ్ జరిగినపుడు క్లూస్ టీం చేసే పనే అధికంగా ఉంటుంది. వారు సేకరించేవే కోర్టులోసాక్ష్యాలుగా నిలబడతాయి.. క్రైమ్ కేసుని 70శాతం వరకు క్లూస్‌టీం పరిష్కరిస్తుంటుంది.. అలా క్లూస్‌టీం గురించి ఇంతవరకు ఎవ్వరూ చెప్పలేదు.. వాళ్ల గురించి చెప్పాలని ఈ కథ రాసుకున్నాను.

**ఈచిత్రంలో ఎలాంటి సీన్లు ఎక్కువగా ఉంటాయి? ఈమూవీ ఏ జానర్‌లో ఉంటుంది?**

అథర్వ క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్ జాన్‌లో ఉంటుంది. మర్డర్, రాబరీ సీన్లతో సినిమాను అల్లుకున్నాను.. చాలా వరకు రియలిస్టిక్‌గా ఉంటుంది.. యదార్థ సంఘటనలను కూడ ఇందులో వాడుకున్నాం.. కాకపోతే సినిమా కోసం కాస్త ఫిక్షన్ కూడ యాడ్ చేశాను.

**ఈసినిమాకు కారీనతక్ రాజు ఎలా పనిచేశారు? మీరు అనుకున్న రిజల్ట్ వచ్చిందా?**

ఈ మూవీకి నేనుమాత్రమే కొత్తవాడిని.. అందరికీ సినిమాలు చేసిన అనుభవం ఉంది.. కార్తీక్‌రాజు అల్‌రెడీ మూవీస్ చేశాడు.. సీనియర్ ఆర్టిస్టులు కూడ పనిచేశారు. ఈ మూవీకి వార అనుభవం కలిసి వచ్చింది

**ఈచిత్రంలో ఎలాంటి ట్విస్టులు, టర్న్స్ ఉంటాయి?**

ఈచిత్రం సెకండాఫ్‌లో ప్రతి పది నిముషాలకు ఓ ట్విస్ట్ ఉంటుంది.. ప్రీ క్లైమాక్స్, క్లైమాక్స్‌ను ఎవరూ ఊహించరు. ఆ సీన్లకు ప్రేక్షకుడికి ఫుల్ హై వస్తుంది.

# నా కెరీర్‌లో బెస్ట్ క్యారెక్టరైజేషన్ చేశా: నితిన్

టాలెంటెడ్ హీరో నితిన్ హీరోగా వక్కంతం దర్శకత్వంలోశ్రేష్ట్ మూవీస్ ఆదిత్య మూవీస్ అండ్‌ఎంటర్‌టైన్‌మెంట్స్, రుచిత ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సుధాకర్‌రెడ్డి, నికితారెడ్డి నిర్మిస్తున్న చిత్రం ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్. డిసెంబర్ 8న విడుదల కానుంది.. ఈచిత్రం ట్రైలర్‌ను సోమవారం విడుదల చేశారు. ఈసందర్భంగా నితిన్ మాట్లాడుతూ, నటుడిగా నా 21 ఏళ్ల




కెరీర్‌లోఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్.. నా 32వ చిత్ర మన్నారు. నేను చేసిన బెస్ట్ క్యారెక్టరైజేషనన మూవీస్‌లో ఇది నెంబర్ వన్ అవుతుందన్నారు. వక్కంతం వంశీగారు రాసిన కిక్, రేసుగుర్రం, టెంపర్ చిత్రాలన్నీ బావుంటాయన్నారు. వాటిన్నంటికీ తగ్గట్టుగా ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ మూవీ ఉంటుందన్నారు.. డిసెంబర్ 8న రిలీజ్ అవుతుందని, ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయటమే ఈ మూవీ గోల్ అన్నారు. నాన్‌స్టాప్‌గా అందరినీ నవ్విస్తామన్నారు. స్క్రీన్‌ప్లే కూడ కొత్తగా ఉంటుందన్నారు. మంచి కథ, పాటలు కూడ ఉంటాయన్నారు. అలాగే మంచి డ్యాన్స్ కూడా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నిర్మాత సుధాకర్‌రెడ్డి, డైరెక్టర్ వక్కంతం వంశీ తదితరులు పాల్గొన్నారు.

# 'హరోం హర' పవర్ ఆఫ్ సుబ్రహ్మణ్యం టీజర్

హీరో సుధీర్‌బాబు పాన్‌ఇండియా చిత్రం హరోం. హర.. సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో ఎస్ఎస్‌సి బ్యానర్‌పై సుమంత్ జి.నాయుడు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రభాస్,మమ్ముట్టి, టైగర్‌ష్రాఫ్, విజయ్ సేతుపతి, కిచ్చి సుదీప్ పవర్ ఆఫ్ సుబ్రహ్మణ్యం పేరుతో తెలుగు, మలయాళం, హిందీ, తమిళ, కన్నడ భాషల్లో హరోం హర టీజర్‌ను విడుదల చేశారు. హీరోని పోలీసులు అరెస్టు చేయటం తో టీజర్ ప్రారంభమవుతుంది.. అతని మద్దతుదారులు వారిని ఆపటానికి ప్రయత్నిస్తారు. సుబ్రహ్మణ్యంగా సుధీర్‌బాబు, సాధా రణ వ్యక్తి.. కానీ పరిస్థితులు అతన్ని హింసాత్మక మార్గంలో నడపవలసి వస్తుంది.. కథాంశాన్ని రివీల్ చేయకుండా, అన్ని ప్రధాన పాత్రలను, అద్భుతంగా టీజర్ ప్రజెంట్ చేసింది.. సాధారణ వ్యక్తి మంచి శక్తివంతమైన వ్యక్తిగా, ఎదిగే సుబ్రహ్మణ్యం పాత్రను అద్భుతంగా పోషించారు సుధీర్‌బాబు.. తన పాత్రలో చాల లేయర్స్ ఉన్నాయి.. వచ్చే ఏడాది ప్రారంభంలోతెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీలో విడుదల కానున్న ప్రాజెక్టుపై టీజర్ చాలా ఎక్సయిట్‌మెంట్‌ను క్రియేట్ చేసింది.



# 'కూర్మ నాయకి' ప్రారంభం

వర్సటైల్ హీరోయిన్ వరలక్ష్మీశరత్‌కుమార్ ప్రధాన పాత్రలో కె.హర్షవర్ధన్ దర్శకత్వంలో రూపొందుతున్న యూనిక్ సోషియో ఫాంటసీ ఎంటర్‌టైన్‌మెంట్ కూర్మ నాయకి.. రోహన్ ప్రొడక్షన్స్, ఎంఎం క్రియేషన్స్, కాలభైరవ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కె.విజితరావు నిర్మిస్తున్న చిత్రం సోమవారం ప్రారంభమైంది. తొలి సన్నివేశానికి నిర్మాత డివివి దానయ్య క్లాప్ ఇచ్చారు.. లౌక్య సాయి కెమెరా స్విచ్చాన్‌చేశారు. బెక్కం వేణుగోపాల్ తొలి సన్నివేశానికి గౌరవ దర్శకత్వం



వహించారు. హీరో తిరువీర్, శ్రీను గనిరెడ్డి మేకర్స్‌కు స్క్రిప్టు అందించారు. శేఖర్ చంద్ర సంగీతం అందిస్తున్నారు. స్నిగ్ధ మణికాంత్, పూజిత సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.. మూవీ లాంచ్ ఈవెంట్‌లో తిరువీర్ మాట్లాడారు.. ఇప్పటి ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా సోషియో ఫాంటసీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రాన్ని రూపొందిస్తున్నామన్నారు. అన్ని విషయంలో కేర్ తీసుకుని ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారన్నారు. కార్యక్రమంలో కెహర్షవర్ధన్, మణికాంత్ తదితరులు మాట్లాడారు. నిర్మాతలు మాట్లాడుతూ, డివివి దానయ్య గారికి, బెక్కం వేణుగోపాల్‌గారికి హీరో తిరువీర్‌గార్లకు ఈ వేడుకు వచ్చిన అతిథులకు ధన్యవాదాలు అని అన్నారు. కాన్సెప్ట్ చాలా బాగుంటుందన్నారు. తప్పకుండా అందరినీ అలరిస్తుందని అన్నారు.

# ప్రతిఒక్కరికీ నచ్చేలా తీశాను:

**సుడిగాలి సుధీర్‌కు ఉన్న క్రేజ్ అందరికీ తెలిసిందే. తాజాగా ఆయన కాలింగ్ సహస్ర అనే చిత్రంలో నటిస్తున్నారు. షాడోమీడియా ప్రొడక్షన్స్, రాధా ఆర్ట్స్ పతాకాలపై అరుణ్ విక్కిరాలా దర్శకత్వంలో విజేష్ తయాల్, చిరంజీవి పమిడి, వెంకటేశ్వర్లు కాటూరి నిర్మిస్తున్నారు సుధీర్ సరసన డాలీషా హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రాన్ని డిసెంబర్ 1న గ్రాండ్‌గా రిలీజ్ చేస్తునాననరు. ఈసందర్భంగా దర్శకుడు అరుణ్ విక్కిరాలా మీడియాతో మాట్లాడారు.**

**ఈచిత్రం టైటిల్ అర్థమేంటి?**

కాలింగ్ అనేది కంపెనీ పేరు. సహస్ర అనేది హీరోయిన్ పాత్ర పేరు.. కాలింగ్ సహస్ర అనేది కథలోంచి పుట్టిందే. సినిమాకు సరిపోయే టైటిల్‌పెట్టాం.



**సుధీర్‌ను ఇంతవరకు కమెడియన్‌గానే చూశాం... ఈ కథలో ఆయన్ని ఎలా చూడబోతున్నాం?**

కాలింగ్ సహస్ర స్టార్ట్ అయిన తర్వాత పది నిముషాలకు సుధీర్ అనే వ్యక్తిని మీరు మరచిపోతారు.. .ఆయన పోషించే పాత్రలోకి వెళ్తారు.. పాత్రతో కనెక్ట్ అవుతారు.. ఇందులో సుధీర్ కమెడియన్‌గా ఎక్కడా కన్పించడు.. ఇదిఓ ప్రయోగమే.. మీ అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను.

**సుధీర్‌కాకుండా ఇతర పాత్రలకు ఎలాంటి ఇంపార్టెన్స్ ఉంటుంది?**

ఈచిత్రంలో సుధీర్‌తోపాటుగా శివ బాలాజీ గారి పాత్ర , డాలీషా క్యారెక్టర్లకు మంచి పేరు వస్తుంది.. డాలీషా ఓ ఫైట్ సీక్వెన్స్ చేసింది. ఫైట్‌మాస్టర్‌చూసి క్లాప్స్ కొట్టేశారు.

**నిర్మాతలు ఎలా సహకరించారు?**

నిర్మాత ఎంతో సహకరించార. వారు లేకపోతే ఈ సినిమా ఇక్కడి వరకు వచ్చేది కాదు. డిసెంబర్ 1న వస్తున్నామంటే దానికి కారణం కూడ వారే.. యానిమల్‌తో పాటుగా వస్తున్నాం.

**ట్విస్టులు ఎలా ఉంటాయి?**

ఈచిత్రంలో చాలా ట్విస్టులుంటాయి.. ఆ ట్విస్టులు అందరికీ తెలిసినా కూడ థియేటర్‌కు వచ్చిచూస్తారు. ఇందులో మంచి ప్రేమకథ కూడ ఉంటుంది.. ఇందులో నేరుగా సందేశం ఇవ్వం.. కానీ అంతర్లీనంగా ఓ మెసేజ్ ఉంటుంది..

# కోటి దీపోత్సవంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నా

**● ఉత్తరాఖండ్ టన్నెల్‌లో చిక్కుకున్నవారు సురక్షితంగా బయటకు రావాలని ఆకాంక్షిస్తూ దీపాలు వెలిగిద్దాం: ప్రధాని నరేంద్రమోడీ**



**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** కార్తీక పౌర్ణమి రోజున కోటి దిపోత్సవంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని ప్రధాన మంత్రి నరేంద్రమోడి అన్నారు. సోమవారం ఎన్‌టిఆర్ స్టేడియంలో నిర్వహించిన కోటి దిపోత్సవానికి విశిష్ట అతిథిగా ప్రధాని మోడి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడికి వేదపండితులు ఆశీర్వచనం అందించారు. భక్తులతో పాటు గోవింద నామస్మరణ ప్రధాని మోడి చేశారు. ఈ సందర్భంగా ప్రాంగణమంతా గోవిందనామ స్మరణతో ప్రాంగణం మార్మోగింది. అనంతరం ప్రధాని తొలి కార్తీక దీపాన్ని వెలిగించారు. ఇల కైలాసాన ఆదిదేవుడికి మోడి హారతి ఇచ్చారు. ఈసందర్భంగా మోడి మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి రోజు కోటి దిపోత్సవంలో పాల్గొనడం అదృష్టం అని, ఆ దేవుడి దీవెనలతో ఈ రోజు ఇక్కడ ఉన్నానన్నారు. ఈ రోజు కాశీలో దీపోతవ్సం జరుగుతోందని, తాను ఇక్కడ దిపోత్సవంలో పాల్గొంటున్నాని చెప్పారు. ఈ రోజు తిరుమల శ్రీనివాసుడి దర్శనభాగ్యం కలిగిందన్నారు. శ్రీనివాసుడి దర్శనభాగ్యం మాటల్లో చెప్పలేదనిందన్నారు. కానీ ఇది చాలా ప్రత్యేకమైంద న్నారు. కోటి దిపోత్సవం నిర్వహిస్తున్న వారిని ఈ సందర్భంగా అభినందించారు. శ్రీశైలం నుంచి వేములవాడ వరకు భద్రాద్రి నుంచి అలంపూర్ వరకు ఆధ్యాత్మిక వెల్లివిరుస్తుందన్నారు. పోతన, నన్నయ్య, తిక్కన, ఎర్రాప్రగడ తెలుగు సాహిత్యాన్ని పరిపుష్టం చేశారని ప్రధాని మోడి పేర్కొన్నారు. దీపం జ్యోతి పరబ్రహ్మ స్వరూపం అతి శ్లోకానుసారం దీపమే దైవమని ప్రధాని తెలిపారు. దీపజ్యోతి మనకు వెలుగు రేఖలను అందిస్తుందన్నారు. చీకట్లను తొలగిస్తుందన్నారు. ఈ రోజు అయోధ్యకు రాముడు తిరిగి వచ్చినందుకు, శివుడు భూమిపైకి వచ్చిన గుర్తుగా మనం దీపం వెలిగిస్తామన్నారు. ఈ రోజు దీపాలకు మరో ప్రత్యేక ఉందన్నారు. ఈ దీపాలు ఆత్మనిర్భర్ భారత్‌ను సూచిస్తాయని, వికసిత భారత్‌ను ప్రతిబింబిస్తాయన్నారు. కాశీ, ఉజ్జయినీ ఆలయాలను అద్భుతంగా తీర్చిదిదాదమన్నారు. త్వరలోనే అయోధ్యలో ఆలయాన్ని ప్రారంభించుకోనున్నామన్నారు. ఉత్తరాఖండ్‌లో టన్నెల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. కోటి దీపోత్సవంతో ప్రతి ఒక్కరు సురక్షితంగా బయటకు రావాలని ఆకాక్షిస్తూ దీపాలు వెలిగిద్దామని భక్తులకు సూచించారు. బతుకమ్మ, బోనాల పండగను జాతీయ పండుగగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

# పురాతన రామమందిరంలో వైభవంగా ముగిసిన యజ్ఞ పూజలు

**హైదరాబాద్ (గోషామహాల్), నవంబరు 27,ప్రభాతవార్త:** చారిత్రాత్మకమైన సీతారాంబాగ్‌లో ఉన్న పురాతన రామమందిరంలో 45 రోజులపాటు నిర్వహించిన భారత భాగ్యసమృద్ధి యజ్ఞం పూర్ణాహుతి పూజ కార్యక్రమం లో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆమె మాట్లాడుతూ సనాతన ధర్మం కేవలం ఆధ్యాత్మికతతో నిండినదే కాదు.. శాస్త్రబద్ధంగా నిరూపించబడింద న్నారు. తెలంగాణ తో బలమైన ఆధ్మాతిక్మకత బంధం ఉందనే భావిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఎంతో ఆదరిస్తున్నారు. భారతీయ ఆధ్యాత్మికత ప్రభావం, మానవ శరీరం,మెదడుపై ప్రభావితం చూపుతుందని, చిన్నారులకు ఆద్మాత్మికత మార్గం చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. భారత భాగ్య సమృద్ధి యజ్ఞ నిర్వాహన ఎంతో మహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన మాధవిలతను అభినందించారు. అంతకు ముందు యాగశాలకు చేరుకున్న గవర్నర్ తమిళిసై ప్రదక్షణాలు చేసి భగవంతునికి నమస్సుమాంజలులు అర్పించారు. అనంతరం యాజ్ఞికుల ద్వారా వేదాశీస్సులు అందుకున్నారు. వేదపండితులు నాలుగు వేదముల ఆధారంగా అందించిన భగవంతున్ని ఆశీర్వచనాలు తీసుకున్నారు. యజ్ఞ నిర్వాహకులు కొంపెల్ల మాధవీలత ద్వారా గవర్నర్ సత్కారం చేసి తీర్థప్రసాదాలు అందచేశారు.



కొంపెల్ల మాధవీలత ద్వారా సత్కారం అందుకుంటున్న గవర్నర్ తమిళిసై

# కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేకి

## రైతుబంధు ఆపాలని కాంగ్రెస్ నేతలు ఇసికి ఫిర్యాదు చేశారు : మంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 27:** కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. రైతుబంధు ఆపాలని కాంగ్రెస్ నేతలు ఈసీకి ఫిర్యాదు చేయలేదా? అని ప్రశ్నించారు. సోమవారం సాయంత్రం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రైతుబంధు దుబారా అని కాంగ్రెస్ నేత ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అంటున్నారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కర్ణాటకలో రైతుబంధు ఆపేశారని విమర్శించారు.

ఇక్కడ కూడా రద్దు చేసేందుకు కుట్ర పన్నుతున్నారని అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ గెలవగానే రైతుబంధు రద్దయ్యిందని, తెలంగాణలోనూ అదే కుట్ర చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. రైతులకు రైతుబంధు దక్కకూడదన్నదే కాంగ్రెస్ ఆలోచన. అందుకే అక్టోబర్ 23న కాంగ్రెస్ నేతలు ఈసీకి పిర్యాదు చేశారు.

అయితే,రైతుబంధు కొత్త పథకం కాదని, ఇప్పటి వరకు 11 సార్లు ఇచ్చామని, మరోసారి పంపిణీ చేసేందుకు అనుమతివ్వాలంటూ తెలంగాణ ప్రభుత్వం కోరితే... కేంద్ర ఎన్నికల సంఘం అనుమతిచ్చింది. దీనికి బిఆర్ఎస్, బిజెపి, ఎన్నికల కుమ్మకక్కయ్యాయని రేవంత్ ఆరోపించారు. పోలింగ్‌కు 4 రోజుల ముందు రైతుబంధు ఇవ్వడమేంటని ప్రశ్నించారు. రైతులపై ప్రేమే ఉంటే... ఈసీ నిర్ణయాన్ని స్వాగతించొచ్చు కదా? అని హరీశ్ అన్నారు. ఈసీ అనుమతిని రద్దు చేసుకోవాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్ మరోసారి ఎన్నికల సంఘానికి లేఖ రాసిన సంగతి వాస్తవం కాదా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రైతుల నోటి దగ్గర ముద్దను లాక్కున్న పార్టీ కాంగ్రెస్ అని మండిపడ్డారు

# మన రాష్ట్రంలో పాలన ఢిల్లీదా? మనదా!

## మీరే నిర్ణయం తీసుకోవాలి: మంత్రి కెటిఆర్



అంబర్‌పేటలో ఎన్నికల ప్రచారంలో ప్రసంగిస్తున్న మంత్రి కెటిఆర్

**హైదరాబాద్ నవంబరు 27, ప్రభాతవార్త:** ఢిల్లీ పెద్దల కనుసన్నల్లో మన పాలన ఉండాలా? మన పాలన మన చేతుల్లో ఉండాల్లో మనమే నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర మంత్రి కెటిఆర్ ఓటర్లను కోరారు. ఓవైపు ప్రధానీ, మరోవైపు రాహుల్‌గాంధీ వంటి వారు గుంపులు గుంపులు ఒక్క కెసిఆర్‌ను ఎదుర్కవడానికి వస్తున్నారని, వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. హైదరాబాద్‌నగరం ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టుకుని కాపాడుతుందని, వారందరికి గౌరవం దక్కేలా బిఆర్ఎస్ పార్టీ చొరవ తీసుకుంటోందన్నారు. సోమవారం రాత్రి అంబర్‌పేట, ముషీరాబాద్ నియోజకవర్గాల బిఆర్ఎస్‌అభ్యర్థులు కాలేరు వెంకటేశ్, ముఠాగోపాల్‌కు మద్దతుగా కెటిఆర్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి ప్రసంగించారు. నగరానికి వరదలు వస్తే ప్రధానమంత్రి ఒక్క పైసా ఇవ్వలేదని, గుజరాత్‌లో వరదలు వస్తే మాత్రం రూ.1000కోట్లు ఇచ్చారని విమర్శించారు. ఇదీ ఈ ప్రాంతం నుంచి కేంద్ర కేబినెట్ మంత్రిగాప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్‌రెడ్డి ఇక్కడపైసా పని చేసింది లేదన్నారు. తమ పార్టీ బిఆర్ఎస్ అభ్యర్థి కాలేవు వెంకటేశ్ భారీ మెజారిటీతో గెలిపిస్తే అంబర్‌పేట సెంటర్‌లో మెట్రోరైల్, హిందూ, క్రిస్టియన్‌లకు శ్మశాన వాటికకు స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

# కెసిఆర్ నం. వన్ పాలకుడైతే ఎందుకు డబ్బులు పంచుడు?

## పిసిసి మాజీ అద్యక్షుడు విహెచ్



**హైదరాబాద్,నవంబరు 27,ప్రభాతవార్త:** కెసిఆర్ నెంబర్ వన్ పాలకుడైతే ఎందుకు డబ్బులు పంచుతున్నారు? ప్రజలు కాంగ్రెస్ వైపఉ మల్లుతున్నారు దీనితో కెసిఆర్‌కు ఓటమి భయం పట్టుకుంది బిఆర్ఎస్ విచ్చలవిడిగా డబ్బులు పంచుతున్నది అని పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు డబ్బులు తీసుకొని ఓటు మాత్రం కాంగ్రెస్‌కు వేయాలని ఆయన కోరారు. గజ్వేల్ వదలి కామారెడ్డి పోయినప్పుడే ప్రజలకు బిఆర్ఎస్ ఓటమి పాలవుతోందని అర్థమైందని అన్నారు.

# ప్రచార హోరుకు నేడే తెర

≫లతో రాజకీయ పార్టీలు పోరును రక్తికట్టించాయి. ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని కైవసం చేసుకునేందుకు అధికార బిఆర్ఎస్ తీవ్రంగా యత్నిస్తోంది. 2014,2018 ఎన్నికల్లో ఘన విజయంతో రాష్ట్ర పాలనా పగ్గాలు దక్కించుకొన్న కెసిఆర్ నేతృత్వంలోని గులాబీ దళం.., హ్యాట్రిక్ విజయంపై కన్నేసింది. పదేళ్లుగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతో పాటు కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అన్న నినాదంతో ఎన్నికలు ఎదుర్కొంటోంది. పార్టీ అధినేత కెసిఆర్ రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కెటిఆర్,హరీశ్‌రావు మంత్రులు,అభ్యర్థులు విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినప్పటికీ రెండు ఎన్నికల్లో అధికారాన్ని దక్కించుకోలేకపోయిన కాంగ్రెస్... ఈసారి ఎలాగైనా గెలిచి తీరాలని శ్రమిస్తోంది. ఇటీవలి కర్ణాటక ఎన్నికల గెలుపు స్ఫూర్తితో రాష్ట్రంలోనూ అదే తరహా వ్యూహంతో ముందుకెళ్తోంది. ఆయా వర్గాలే లక్ష్యంగా గ్యారంటీలు ప్రకటించి... గతానికి భిన్నంగా దూకుడుగానే వెళ్తోందని చెప్పవచ్చు. పొత్తులో భాగంగా సిపిఐకి ఓ స్థానాన్ని కేటాయించిన కాంగ్రెస్ పార్టీ... కోదండరాం నేతృత్వంలోని జన సమితి మద్దతు పొందింది. షర్మిల నేతృత్వంలోని వైఎస్సార్‌టీపీ సంఘీభావం ప్రకటించింది. కెసిఆర్ సర్కార్ వైఫల్యాలు ప్రధానంగా ఎత్తిచూపుతూ పదేళ్ల హయాంలో అమలు చేయని హామీలు ప్రస్తావిస్తూ వెళ్తోంది. మార్పు కావాలి. కాంగ్రెస్ రావాలి అంటూ ప్రజల్లోకి వెళ్లింది. అభ్యర్థిత్వాల విషయంలో సుదీర్ఘ కసరత్తు చేసిన పార్టీ సర్వేల ఆధారంగా ఎంపిక చేసింది. బిఆర్ఎస్‌లో అవకాశం రాని సీనియర్ నేతలు,బిజెపిలో అసంతృప్తిగా ఉన్న నేతలను పార్టీలో చేర్చుకొని వారికి ఎన్నికల్లో అవకాశం ఇచ్చింది. ఆర్థికంగా,ఇతర రకాలుగా బలంగా ఉన్న నేతలకు టిక్కెట్లు ఇచ్చి బరిలో దింపింది. డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదంతో బిజెపి ఎన్నికలపై కమలం అధినాయకత్వం దృష్టి సారించింది. రెండు చోట్లా బిజెపి ప్రభుత్వం ఉంటే అభివృద్ధి మరింత పరుగులు పెడుతుందంటూ ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తోంది.

# ఉద్యమ ముసుగులో రాష్ట్రాన్ని దోపిడి చేసిన కెసిఆర్

**హరీశ్‌రావు దురుసు మాటలతో రైతుబంధు ఆగిపోయింది**
**దొరల ప్రభుత్వాన్ని గద్దె దించుదాం**
**మరిపెడ బహిరంగ సభలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి**

**మరిపెడ, నవంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల దశాబ్ధాల కల సోనియాగాంధి నెరవేర్చారని నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణ ప్రజలను ముఖ్యమంత్రి దగా చేస్తున్నారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటి కేంద్రంలో డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి జాటోతు రామచంద్రునాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ హరీష్‌రావు దురుసు ప్రవర్తనతోనే రైతులకు రైతుబంధు రాకుండా పోయిందన్నారు. కేంద్రంలో అధికారం పోయిరా పర్వాలేదని 1200మంది తెలంగాణ అమరవీరుల త్యాగాలు, తెలంగాణ తల్లుల కడుపుకోత చూడలేక సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే రాష్ట్రం కెసిఆర్ కుటుంబ కబంధ హస్తాల్లో బంధీ అయిపోయిందన్నారు. ప్రత్యేక తెలంగాణ సాదించుకుంటే నీళ్లు, నిధులు, నియామకాలు, దక్కుతాయని పోరాడి సాదించుకోవడం జరిగిందన్నారు. సాదించుకున్న తెలంగాణలో ఒక్క కేసిఆర్ కుటుంబానికి మాత్రమే ప్రయోజనం దక్కిందన్నారు. నిధులు వారికే దక్కాయని నియామకాల ఊసే లేదని, నీళ్లు వారి పంటపొలాలకు దక్కాయని ఆరోపించారు. పదేళ్లుగా ఉద్యోగ నియామకాలు లేకపోవడంతో విద్యావంతులైన నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. దీనికి నైతిక బాధ్యత కేసిఆర్ కుటుంబం వహించాలన్నారు. డబుల్‌బెడ్‌రూం అన్న కేసిఆర్ ఎక్కడ ఇచ్చారో చూపాలన్నారు. 100తప్పులు జరిగాయని ఇక శిశుపాలునికి పట్టిన గతి పడుతుందన్నారు. ఈ ఎన్నికల్లో కేసిఆర్ నమ్ముకున్నది మద్యం, డబ్బు పంపిణీ అన్నారు. ఇలాంటి మత్తులో ప్రజలు మునగవద్దని, గడీల దొరల పాలన బొంద పెట్టాలన్నారు. మరిపెడ మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా చేస్తామని హామి ఇచ్చారు.

# బిఆర్ఎస్‌కు ఓట్లు వేస్తే మళ్లీ దగాపడతారు

**కాంగ్రెస్‌కు ఓటేసి ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసుకోండి: ప్రియాంక గాంధీ**



సోమవారం భువనగిరి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ప్రచార సభలో మాట్లాడుతున్న ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ

**భువనగిరి, ప్రభాతవార్త:** తెలంగాణలో జరుగుతన్న ఎన్నికలు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు, తెలంగాణ ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీలకు మధ్య జరుగుతున్న యుద్ధమని, ప్రజలు దీర్ఘంగా ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారంలోకి తీసుకురావాలని ప్రియాంక గాంధీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేస్తే మరోసారి దగా పడి మోసానికి గురవుతారని హెచ్చరించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఈ రెండు పార్టీలు ఒక్కటేనని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీ పథకాలను అధికారంలోకి వచ్చిన వెంటనే అములు చేసి రాష్ట్ర ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తుందని తెలిపారు. ఎన్నికల ప్రచార సభలో భాగంగా యాద్రాద్రి జిల్లా భువనగిరి నియోజకవర్గ కేంద్రంలో సోమవారం అంబేద్కర్ చౌరస్తాలో అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార సభకు వేలాదిమంది తరలివచ్చారు. ముఖ్యఅతిధిగా హాజరైన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వారి ఉద్దేశించి ప్రసంగించారు. భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి చెయ్యి గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందన్నారు . రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ రెండు పార్టీల ఒప్పదంతోటే అటు దేశాన్ని, ఇటు రాష్ట్రాన్ని దివాలా తీయించిందని ఆమె వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన ప్రాజెక్టుల తప్పా కొత్త ప్రాజెక్టులు నిర్మించలేదని, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే అవినీతి కుంభకోణంలో పేరుకుపోయిందని ఆమె అన్నారు. ఎన్నికల్లో తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. భువనగిరి నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించే నాధుడే లేదని ఆయన అన్నారు.

# పంట పెట్టుబడి ఇస్తే కాంగ్రెస్‌కు కడుపు మంట ఎందుకు?

## మంత్రి కెటిఆర్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 27:** రైతుల పంటకు పెట్టుబడి ఇస్తే కాంగ్రెస్ వాళ్లకు కడుపుమంట ఎందుకు అంటూ ఎక్స్(ట్విట్టర్)లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రశ్నించారు. ఎరువులకు,విత్తనాలకు పైసలిచ్చే... రైతుబంధును బంద్ పెట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు.

వ్యవసాయం చేసే రైతులపైన పగ ఎందుకని అడిగారు. అన్నదాతకు సాయం అందకుండా అడ్డుపుల్లలు వేసి వికృతానందం పొందుతున్నారెందుకని కాంగ్రెస్ పార్టీపై కెటిఆర్ ధ్వజమెత్తారు.

దుక్కిదున్నే రైతులపై ద్వేషం ఎందుకని... అన్నంపెట్టే రైతుల మీద అక్కసు ఎందుకంటూ మంత్రి ఆరోపించారు. కర్షకుడికి కడుపునిండా కరెంట్ ఇస్తుంటే చూసి ఓర్వలేని బుద్ది ఎందుకు అంటూ విమర్శించారు.

# తెలంగాణ అభివృద్ధి బాధ్యత కూడా కాంగ్రెస్‌దే

## మాజీ కేంద్రమంత్రి జైరాం రమేష్



**హైదరాబాద్, నవంబరు 27,ప్రభావార్త:** తెలంగాణ ప్రజలను కెసిఆర్ నమ్మించి మోసం చేశారని రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ రాష్ట్ర అభివృద్ధి బాధ్యత కూడా తీసుకుంటుందని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్రమంత్రి జైరాం రవమేష్ అన్నారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 30న జరగనున్న ఎన్నికల్లో తెలంగాణ ప్రజల భవిష్యత్ నిర్ణయించబడుతుందన్నారు. తొమ్మిదేళ్ల క్రితం సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని అయినప్పటికీ కెసిఆర్ మాయమాటలు చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చాడన్నారు. ఇప్పుడు తెలంగాణ ప్రజలు కెసిఆర్ మోసాన్ని గుర్తించి కాంగ్రెస్‌కు పట్టం కడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రజలసంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్‌పార్టీ ఆరుగ్యారెంటి స్కీంలను ప్రకటించిందని. దేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి పథకాన్ని ఇప్పటివరకు అమలు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించిన స్కీంలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసేందుకు తమపార్టీ కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో అప్పులను కట్టడి చేస్తే ..ఆరుగ్యారెంటీ స్కీమ్‌లతోపాటు మరిన్ని స్కీమ్‌లను ప్రజలకు అందించే వెసులుబాటు ఉంటుందని పేర్కొన్నారు. ధనికరాష్ట్రాన్ని అప్పుల కుంపటిగా మార్చిన కెసిఆర్ దేశంలోనే ఫర్‌క్యాప్ట ఆదాయంలో నెంబర్ వన్ అని మాయమాటలు చెబుతున్నారని దేశంలో ఫర్‌క్యాప్ట ఆదాయంలో హర్యానా, కర్ణాటక రాష్ట్రాలు ముందజంలో ఉన్నాయన్నారు.

# కెసిఆర్ పాలనలో అభివృద్ధి శూన్యం

## త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్

## ప్రజల పక్షాన పోరాడేది ఎర్ర జెండానే



ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడుతున్న త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్

**ఇబ్రహీంపట్నం, నవంబరు 27, ప్రభాతవార్త:** పదేండ్ల పాలనలో తెలంగాణలో కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని త్రిపుర మాజి ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ విమర్శించారు. సోమవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని పోల్కంపల్లి, దండుమైలారం, ఆరుట్ల, గ్రామల్లో సిపిఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య తరపున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... బిజెపి,బిఆర్ఎస్ ఒక్కటేనని బిఆర్ఎస్‌కు ఓటేస్తె బిజెపికి ఓటేసినట్లేనని అన్నారు.దేశంలో బిజెపి ప్రభుత్వం పెట్టుబడి దారులతో కుమ్మక్కయ్యి దేశాన్ని ఖూని చేస్తుందని విమర్శించారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాది కల్పించడానికి ఉపాధి హామీ పథకాన్ని సిపిఐ(ఎం) పోరాడి తీసుకవచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. పెరిగిన ధరలకు అనుగూణంగా ఉపాధి హామీ పథకాన్ని 200ల రోజులకు పెంచి రూ.600వేతనం ఇవ్వాలని ప్రభుత్వన్ని సిపిఐ(ఎం) పార్టీనే డిమాండ్ చేస్తుందని పెర్కొన్నారు.

బిఆర్ఎస్ తన అధికారాన్ని తప్ప ప్రజాసమస్యలు పట్టించుకున్న దాఖలాలు లేవని ఆరోపించారు.దేశంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నిర్మించిన రాజ్యంగాన్ని నిర్వీర్యం చేసి దళిత, గిరిజన, పేదల హక్కులను కాలరాసే కుట్రలు చేస్తుందని అదే ప్రయత్నం తెలంగాణలోను జరుగుతుందని అన్నారు.బిజెపి, బిఆర్ఎస్ శత్రువులని ప్రజలను నమ్మించి కేంద్రంలో దోస్తీ చేస్తుందని ఆరోపించారు. కేంద్రంలో, రాష్ట్రంలో నిరుద్యోగుల, ఉద్యోగుల, రైతాంగ సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు.నూతన పెన్షన్ విదానంతో రిటైర్డ్ ఉద్యోగుల బ్రతుకు భరోస లేకుండా పోయిందని ఈ విధానాన్ని సిపిఐ(ఎం) పాలిత రాష్ట్రాల్లో నివారించగలిగామని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాల్సిన ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు తెగనమ్మడం సిగ్గుచేటన్నారు.

# కర్ణాటక ప్రభుత్వంపై కేంద్ర ఎన్నికల సంఘం ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 27:** కర్ణాటక ప్రభుత్వంపై కేంద్ర ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలంగాణలో కర్ణాటక సర్కార్ ప్రకటనలు ఇవ్వడాన్ని ఈసీ తీవ్రంగా పరిగణించింది. ఈ నేపథ్యంలో కర్ణాటక సీఎస్‌కు... కేంద్ర ఎన్నికల సంఘం లేఖ రాసింది. ప్రకటనల జారీ ఎన్నికల నియమావళి ఉల్లంఘన అవుతుందని... ఈసీ తన లేఖలో పేర్కొంది. మంగళవారం సాయంత్రం 5లోపు వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. ఇక నుంచి ప్రకటనలు ఆపివేయాలని సూచించింది. ప్రకటనల జారీపై సంబంధిత శాఖ కార్యదర్శిపై చర్యలు ఎందుకు తీసుకోరాదో తెలపాలని లేఖలో పేర్కొంది. రెండు రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులకు ఈసీ సమాచారం పంపింది. తెలంగాణలో కర్ణాటక ప్రభుత్వ పథకాలను ప్రచారం చేస్తున్నారంటూ... బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాయి. రాష్ట్రంలో ఎన్నికల వేళ స్థానిక మీడియాలో... కర్ణాటక ప్రభుత్వ ప్రచారాలను తప్పుబడుతూ తమ ఫిర్యాదులో పేర్కొన్నాయి. బిజెపి,బిఆర్ఎస్ ఫిర్యాదులపై స్పందించిన ఈసీ.. ప్రకటనల కోసం కర్ణాటక ప్రభుత్వం అనుమతి తీసుకోలేదని తెలిపింది. కర్ణాటక సర్కార్ కనీసం దరఖాస్తు చేయలేదని పేర్కొంది.



ప్రచారంలో జెపి నడ్డా మాట్లాడుతున్న దృశ్యం

# తెలంగాణలో అవినీతి పాలన

## బిజెపి పాలిత రాష్ట్రాల్లో విద్య, వైద్యం ఎంతో అభివృద్ధి: జెపి నడ్డా

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణలో 10 సంవత్సరాలు అవినీతి పాలన జరిగిందని అందుకే ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు వ్యతిరేకిస్తున్నారని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం శాసనసభ ఎన్నికల్లో భాగంగా బిజెపి జగిత్యాల అభ్యర్థి భోగ శ్రావణికి మద్దతుగా బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా జగిత్యాలలో రోడ్‌షో నిర్వహించి అంగడి బజార్‌లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా మాట్లాడుతూ ఎందరో ప్రాణాలు త్యాగం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారని సాధించుకున్న తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో 10 సంవత్సరాలు పరిపాలించాలన్నారు.బిఆర్ఎస్ కాంగ్రెస్ రెండు జూట పార్టీలని ఈ పార్టీలను ప్రజలు నమ్మొద్దని బిజెపి పార్టీ ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి చేస్తామని దేశంలో బిజెపి పరిపాలించే రాష్ట్రాల్లో మేం పెట్టిన మేనిఫెస్టో ప్రకారం అభివృద్ధి చేస్తున్నామని తెలంగాణలో కూడా మా అధికారం వచ్చిన వెంటనే అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.



సోమవారం ఉదయం తిరుమలేశుని ధ్వజస్తంభంవద్ద మొక్కుతున్న ప్రధాని మోడీ

# తరిమి కొట్టండి

>> మంత్రి నరేంద్రమోడీ పాల్గొన్నారు. హుజూర్‌బాద్ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో ఫాంహౌస్ తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు ట్రైలర్ చూపించిన గడ్డ కరీంనగర్ అని తెలిపారు. తెలంగాణలో నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికల్లో కెసిఆర్ ఖేల్ ఖతం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా తెలంగాణకు చేకూరిన ప్రయోజనాలను ఆయన ప్రజలకు వివరించారు. యావత్ తెలంగాణ .. పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా .. నేను ఎక్కడకు పోయినా తెలంగాణ అంతా ఒక్కటే మాట చెప్తోందని, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అవ్వాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వంలో తొలి సిఎం బిసి వర్గం నుంచే ఉంటారని బిజెపి హామీ ఇస్తుందన్నారు.

రాబోయే 5 సంవత్సరాలు తెలంగాణ ప్రగతి కోసం చాలా ముఖ్యమైనవని, ఎందుకంటే తెలంగాణ ప్రస్తుత వయస్సు 10 సంవత్సరాలు అని చెప్పారు. తెలంగాణకు బిజెపి ప్రభుత్వం చాలా అవసరమన్నారు. దేశ అభివృద్ధిలో బిజెపి మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఎవరైనా దేశం కోసం ఓటు వేసామంటే, అది బిజెపికే అని అర్థమవుతుందన్నారు. తెలంగాణలో పరివర్తన కనిపిస్తోందన్నారు. రాష్ట్రంలో మార్పు నిశ్చయమని, ప్రజలు బీఆర్ఎస్‌ను పరుగెత్తించి, కాంగ్రెస్ పార్టీని అడ్డుకుంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, సీఎం కేసిఆర్ ప్రజలను మోసం చేసేందుకు ఎలాంటి అవకాశం వదిలిపెట్టరని ఆరోపించారు. అవినీతి, కుటుంబ రాజకీయాలు అంటేనే కాంగ్రెస్, బీఆర్ఎస్ గుర్తొస్తాయన్నారు. కాంగ్రెస్ సభ్యులకు గ్యారెంటీ లేదు, వాళ్ళు ఎప్పుడైనా బీఆర్ఎస్‌లో చేరుతారని, అందుకే ఎవరూ కాంగ్రెస్‌కు ఓటు వేయరని తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటు వేయడం అంటే మళ్ళీ కేసిఆర్‌ను గద్దె ఎక్కించడమేనని, అందుకే పొరబాటున కూడా కాంగ్రెస్‌ను ఓటు వేయవద్దన్నారు. మార్పునకు ఒకటే ముందు, కమలం బటన్ నొక్కి బిజెపిని గెలిపించాలని కోరారు.

బిజెపి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కోసం మోడీ సర్కారు నిధులు ఇచ్చిందని, కానీ కెసిఆర్ సర్కారు అడ్డుకుందని కెసిఆర్ కరీంనగర్‌ను లండన్ చేస్తానని తప్పుడు వాగ్ధానం చేశారని, కానీ బిజెపితోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. కెసిఆర్ సాగునీటి పేరుతో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. కాళేశ్వరం అవినీతి గురించి తెలంగాణ ప్రజలకే కాదు, యావత్ దేశ ప్రజలకు తెలుసునని తెలిపారు. అవినీతికి పాల్పడిన బీఆర్ఎస్‌కు తగిన శిక్ష పడాలా, వద్దా అని ప్రజలను ప్రశ్నించారు. తెలంగాణకు బిఆర్ఎస్ సర్కారు కాదు, కాంగ్రెస్ సర్కారు కాదు, గడిచిన పదేండ్ల పాలనలో గ్యారెంటీలను పూర్తి చేసే బిజెపి సర్కారు తెలంగాణకు కావాలన్నారు. అందరికి ఉచిత రేషన్ ఇవ్వడం, ఉచిత వైద్యం అందించడం, చవక ధరకు మందులు అందించడం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. కేసిఆర్ పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వలేదని, కానీ కేంద్ర ప్రభుత్వం పేదలకు లక్షల ఇండ్లు కట్టిస్తే వాటిని తెలంగాణ ప్రభుత్వం పేదలకు అందకుండా చేసిందని విమర్శించారు.

బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు తక్కువగా ఉన్నాయని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వంలో పెట్రోల్, డీజిల్ రూపంలో ప్రజల నుండి డబ్బులు లూటీ చేస్తుందన్నారు. బిజెపి సర్కారు ఇచ్చిన తొలిరోజే పెట్రోల్ బంకులో ప్రజలకు తేడా చూస్తారని తెలిపారు. తెలంగాణలో బిఆర్ఎస్ నావ మునిగిపోతుందని ఆ విషయం బీఆర్ఎస్‌కు కూడా అర్థమయ్యిందన్నారు. డిసెంబర్ 3న వాళ్ళ కరెంటు కట్ అవుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం వచ్చాక లిక్కర్ స్కాం దర్యాప్తు వేగవంతమవుతుందన్నారు. పొరబాటున రాష్ట్రంలో కాంగ్రెస్ వస్తే వాళ్ళకు తెలంగాణ ఏటీఎం అవుతుందన్నారు. ఒక రోగాన్ని తగ్గించేందుకు మరొక రోగాన్ని తెచ్చుకోవద్దన్నారు. తెలంగాణ అభివృద్ధికి నాకు సపోర్టు చేస్తూ బీజేపీని గెలిపించండి అని ప్రజలను విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ బీజేపీ పార్టీ సూపర్ ఫాస్ట్ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

**ఒక్క ఛాన్స్ ఇవ్వండి .. బండి సంజయ్**

ప్రజల కోసం ఇన్నాళ్ళు పోరాడిన .. నాకు అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ ఇవ్వండి కరీంనగర్‌కు రక్షణ కవచంగా నిలుస్తా అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ తెలిపారు. కరీంనగర్ ఎస్ఎస్ఆర్ కళాశాల మైదానంలో జరిగిన సకల జనుల విజయ సంకల్ప సభలో పాల్గొని మాట్లాడారు. స్మార్ట్ సిటీ నిధులు, గ్రామీణ సడక్ యోజన నిధులు, జాతీయ రహదారులిచ్చిందెవరు? ఈ దేశ అభివృద్ధికి నిధులిచ్చిందెవరో ప్రజలు గమనించాలన్నారు. డబ్బు సంపాదన ఉంటే బండి సంజయ్ 2 సార్లు జైలుకు వెళ్ళేవాడా అని వ్యాఖ్యనించారు. దయ చేసి కరీంనగర్‌లో పోటీ చేస్తున్న ముగ్గురు అభ్యర్థులను బేరీజు వేయండన్నారు. ఎవరు భూకబ్జాలకు పాల్పడుతున్నారు. ఎవరి కష్టార్జితంతో కరీంనగర్‌లో ఇట్లాంటి వాతావరణం చేశారో ఆలోచించండి అని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అప్పులు తీరి సుస్థిర పాలనతో అభివృద్ధి చేయడం సాధ్యమన్నారు.



ఆదివారం ఒడిశాలోని పరదీప్‌లో బోయితాబంధన వేడుకల్లో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# పట్టం కట్టండి

>> అంజయ్య యాదవ్‌ను గెలిపించే బాధ్యత మీదే నని ఆయన సభకు హాజరైన ప్రజలకు, అభిమానులకు, కార్యకర్తలు తెలిపారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా షాద్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ గెలుపుకు మద్దతుగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ వాళ్ల ఎన్నికల్లో గెలవాలనే లక్ష్యంతో అభాండాలు, అబద్ధాలు ఆడుతున్నారని, వారు ఎన్ని కుట్రలు చేసిన వచ్చేది మాత్రం మన ప్రభుత్వమేనని ఆయన అన్నారు. రైతు బంధు పైసలు పడకుండా చేసింది వారే, 3 గంటల కరెంటు చాలు అంటుంది వారే, పటిష్టంగా తయారు చేసిన ధరణిని తీసేస్తామంటుంది వారే అంటూ ఆయన తనదైన శైలిలో కాంగ్రెస్ తీరుపై విరుచుకుపడ్డారు. ఎన్నికల కమీషన్ రైతు బంధుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన మళ్లీ ఆపింది ఈ కాంగ్రెసోళ్లే అని ఆయన మండి పడ్డారు. రైతు నోటికాడి బుక్కను గుంజుకుంటున్న కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే మళ్లీ ఎనకటి దరిద్రపు రోజులే వస్తాయని విమర్శించారు. వచ్చే 5 ఏళ్లను ఉజ్వల భవిష్యత్తును అందించే ఆయుధం మీ చేతుల్లో ఉందని, ఆలోచించి ఓటు వేయాలని ఆయన ప్రజలను కోరారు. కాంగ్రెస్ కుట్రలను పసిగట్టి వారికి ఓట్లు వేయొద్దని, మళ్లీ ఆ పొరపాటు చేయొద్దని ఆయన ప్రజలకు తెలిపారు.

**షాద్‌నగర్‌కు మెట్రో రైలు....**

అంతర్జాతీయ విమానాశ్రయనికి అత్యంత సమీపంలో ఉన్న మీ షాద్‌నగర్ ప్రాంతానికి మెట్రో రైలు తీసుకువచ్చే బాధ్యత నాదేనని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. షాద్‌నగర్ వరకు మెట్రో వస్తే ఇక్కడి భూములు మూడింతలు పెరుగుతాయని ఆయన స్పష్టంచేశారు. అదేవిధంగా ఇక్కడి ప్రాంతానికి సాగు,తాగునీరు అందించే బాధ్యత సహితం నాదేనని, మీ లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును కచ్చితంగా ప్రారంభిస్తామని ఆయన హామీ ఇచ్చారు. సాగునీరు కోసం ఉద్దండపూర్ నుంచి సహితం నీరు అందిస్తామని ఆయన తెలిపారు.

**వజ్రతునక లాంటి మీ అంజన్నను గెలిపించాలి...**

షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజన్న మొదటి నుంచి నా వెంటే ఉన్నాడు. తను చీమకు కూడా అన్యాయం చేయని గొప్ప మనిషి అని ఇలాంటి వారు చాలా తక్కువగా ఉంటారని, ఆయనను మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకునే బాధ్యత మీదేనని సీఎం అన్నారు. నిరంతరం నియోజకవర్గ అభివృద్ది కోసం పాటుపడే ఇలాంటి ఎమ్మెల్యే మీకు ఉండటం మీ అదృష్టమని, ఎప్పుడు ప్రజల మధ్యనే ఉంటాడని ఎమ్మెల్యేను ముఖ్యమంత్రి కేసీఆర్ కొనియాడారు.

**'రేషన్ కార్డు దారులకు 5లక్షల బీమా సౌకర్యం'**

రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులందరికి 5లక్షల భీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని తారా కళాశాల ఆవరణలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కేసిఆర్ పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర రైతులకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను ఉచితంగా అందిస్తున్నామని, రాబోయే రోజుల్లో ప్రజలకు రౌండ్‌ద క్లాక్‌గా తాగు నీరు అందించేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. గత ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిని ఓడించినా నేను నియోజకవర్గ ప్రజలపై అలగలేదని, సంగారెడ్డికి మెడిక్ కళాశాల, నర్సింగ్ కళాశాలలు మంజూరు చేశామన్నారు. గత కాంగ్రెస్ పాలనను, 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనను ప్రజలు బేరీజు వేసకుని ఓట్లు వేయాలని సూచించారు.

# కరెంటా! కాంగ్రెస్సా?

>>వేయాలని అన్నారు. సిఎం కెసిఆర్ అడగకుండానే ములుగు జిల్లాను ఏటూర్‌నాగారం రెవెన్యూ డివిజన్‌ను, ములుగు మెడికల్ కళాశాలను మంజూరు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే బడే నాగజ్యోతిని ఎమ్మెల్యేగా గెలిపించిన తరువాత ఏటూర్‌నాగారంలో బస్ డిపో, కమలాపూర్‌లో బిల్ట్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తామని ఈ సందర్భంగా కేటీఆర్ తెలిపారు. బిజెపి ప్రభుత్వ పాలనలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్నంటాయని, మోడీ ప్రియమైన ప్రధాని కాదని, పిరమైన ప్రధని అని ఎద్దేవా చేశారు. జనవరిలో కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లను అందజేస్తామని అన్నారు.

## ఆగని ఐటి సోదాలు

>> ఇంకా రెండు రోజుల గడువు మాత్రమే వున్న సమయంలో ప్ర చారంలో బిజీగా వున్న వేళ సంపత్‌కుమార్ ఇంట్లో ఐటి అధికారులు అర్థరాత్రి వేళ దాడులు నిర్వహించడంతో ఆయన సతీమణి ఒక్కసారిగా అనారోగ్యం పాలయ్యారు. దీంతో ఆమెను ఆసుపత్రికి తరలించి వైద్య సేవలందించడంతో కోలుకున్నారు. దాడుల సమయంలో సంపత్‌కుమార్ ఇంట్లో లేరని తెలుస్తోంది.

## 4 నుంచి పార్లమెంటు

>> ట్‌లో పెండింగ్‌లో ఉన్న చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎలక్షన్ కమిషనర్‌ల నియామకానికి సంబంధించిన బిల్లులపై కూడా ఈ సమావేశాల్లో చర్చ జరగనుంది. ఈ సారి అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆలస్యంగా పార్లమెంట్ వింటర్ సెషన్ మొదలవుతున్నది. క్రిస్మస్ పండుగకు ముందు సెషన్ ముగియనుంది.

# పవన్ రోడ్‌షో

>>సేన పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా ఇప్పటికే కూకట్‌పల్లిలో ఆదివారం నియోజకవర్గంలో అమిత్‌షాతో కలిసి పవన్ కల్యాణ్ ప్రచారంలో పాల్గొన్నారు. నేడు ప్రచారానికి చివరి రోజు కావడంతో పవన్ సొంతంగా రోడ్ షోను నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2 గంటకు బాలానగర్ నుంచి హస్మత్‌పేట అంబేద్కర్ విగ్రహం వరకు సాగనుందని పార్టీ వర్గాలు తెలిపాయి. బాలానగర్ చౌరస్తా నుంచి మొదలు కానున్న రోడ్ షో న్యూబోయిన్‌పల్లి సిగ్నల్ క్రాస్ నుంచి వయా బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ మీదుగా ఓల్డ్ బోయిన్‌పల్లి చెక్‌పోస్ట్, హస్మత్‌పేట బస్టాప్, అంబేద్కర్ విగ్రహం వరకు రోడ్ షో కొనసాగునున్నట్లు పార్టీ నేతలు తెలిపారు. కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి జనసేన అభ్యర్థిగా ప్రేమకుమార్ బరిలో ఉన్నారు.

# ఏచూరి ప్రచారం

>>టున్నారు. రెండు నియోజకవర్గాల్లో కూడా ఆయన నేడు మధ్యాహ్నం జరిగే రోడ్‌షోలో ప్రచారం నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం 19 స్థానాల్లో పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థులు ఇప్పటికే విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అభ్యర్థుల ప్రచారంతోపాటు .. సిపిఎం పార్టీ అభ్యర్థుల తరపున పార్టీ కేంద్ర నాయకత్వం ప్రచారంలో పాల్గొంటుంది. సిపిఎం పార్టీ ఎవరితో పొత్తు లేకుండానే ఎన్నికల్లో పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. సిపిఐ పార్టీ కాంగ్రెస్‌తో ఉన్న పొత్తు మూలంగా కొత్తగూడెంలో పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. మిగిలిన 118 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుంది.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:27/11/23

DAY - SINGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 527263
2nd Prize Rs.7000/- 59726
3rd Prize Rs.3500/-
13017 27563 27986 40187 49783
54602 54753 58242 74033 89035
4th Prize Rs.200/-
1098 1496 2288 3196 5183 5472 6127
6340 8193 8639
5th Prize Rs.100/-
0308 0711 0946 3453 4537 5961 6811
7223 7319 7404
6th Prize Rs.50/-
0034 0745 2063 4410 5955 7028 8273
0081 0765 2323 4524 5978 7087 8486
0110 0786 2450 4549 6043 7155 8616
0155 0811 2457 4666 6170 7290 8712
0166 0984 2601 4700 6334 7538 8930
0209 1089 2715 4852 6400 7890 8951
0294 1338 2755 4980 6421 7916 9283
0346 1342 3382 5002 6500 7926 9797
0360 1404 3502 5202 6568 7951 9898
0378 1493 3545 5341 6621 7960 9915
0398 1569 3569 5390 6723 8059
0451 1574 3592 5451 6739 8067
0518 1767 4333 5679 6806 8124
0579 1953 4395 5748 6823 8231
0663 2032 4409 5849 6864 8263

DAY - KUIL SERIES Dr No:215
1st Prize Rs.100000/- 651138
2nd Prize Rs.7000/- 73976
3rd Prize Rs.3500/-
00898 02570 17407 36854 46305
58086 66259 66554 81214 94309
4th Prize Rs.200/-
1506 1739 2380 4239 5085 6831 9740
9805 9830 9887
5th Prize Rs.100/-
0962 2103 2150 4829 5851 5865 6186
7347 8352 8847
6th Prize Rs.50/-
0024 1863 3118 4352 5591 7415 8839
0042 1865 3124 4376 5817 7416 8864
0222 1976 3172 4538 5844 7582 8954
0257 2135 3236 4572 5888 7759 8995
0295 2289 3331 4613 6075 7965 9118
0343 2329 3399 4704 6276 8007 9233
0733 2527 3415 4726 6605 8062 9404
1093 2594 3489 4859 6619 8104 9628
1288 2689 3506 4882 6629 8145 9899
1313 2744 3511 5098 6642 8174 9917
1455 2749 3717 5124 6946 8212
1540 2880 3757 5185 7110 8271
1560 2888 3818 5285 7192 8370
1736 2927 4145 5452 7292 8415
1850 3062 4314 5582 7397 8456

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:27/11/23

DAY - ROSA SERIES Dr No:215
1st Prize Rs.100000/- 841390
2nd Prize Rs.7000/- 36079
3rd Prize Rs.3500/-
00508 04882 11037 13116 16210
21113 24307 46911 65442 86757
4th Prize Rs.200/-
3020 3936 3976 4456 5479 5610 6168
6600 7693 8565
5th Prize Rs.100/-
0038 1945 2810 3553 5216 5831 6328
6916 7160 7456
6th Prize Rs.50/-
0009 1648 2703 4375 5749 7167 8489
0120 1686 2963 4461 5794 7351 8677
0162 1730 3295 4488 5796 7374 8751
0236 1775 3310 4732 6094 7447 8955
0311 1883 3348 4908 6098 7478 9109
0525 1933 3467 4999 6113 7728 9450
0951 2032 3567 5042 6115 7811 9456
1128 2036 3702 5090 6202 8015 9523
1152 2099 3767 5104 6323 8093 9568
1264 2162 3988 5187 6347 8178 9769
1271 2460 4002 5240 6423 8259
1301 2498 4010 5441 6476 8352
1421 2629 4082 5519 6543 8409
1467 2665 4087 5742 6763 8440
1596 2674 4157 5744 6867 8444

DAY - DEAR SERIES Dr No:215
1st Prize Rs.100000/- 972625
2nd Prize Rs.7000/- 48436
3rd Prize Rs.3500/-
08970 11105 13267 15370 27894
47536 47754 55673 60088 90487
4th Prize Rs.200/-
0410 0993 2045 3880 4647 5690 6381
7720 7849 8757
5th Prize Rs.100/-
1528 1766 2519 3014 3946 3988 5698
5702 7270 7663
6th Prize Rs.50/-
0060 1618 2655 4730 5786 7295 8885
0111 1648 2667 5228 5903 7306 8926
0118 1703 3099 5232 6026 7463 9173
0136 1876 3442 5287 6093 7511 9278
0142 2014 3572 5294 6195 7709 9503
0185 2128 3643 5353 6332 7816 9514
0397 2171 3743 5413 6506 7828 9540
0522 2190 3812 5561 6515 7880 9543
0671 2232 3845 5629 6550 8129 9705
0912 2330 3999 5641 6688 8166 9993
0965 2344 4013 5716 6701 8352
0969 2441 4310 5746 6953 8597
1248 2443 4522 5755 7152 8600
1300 2603 4595 5759 7195 8606
1522 2645 4660 5765 7274 8822

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:27/11/23

DAY - THANGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 216649
2nd Prize Rs.7000/- 81628
3rd Prize Rs.3500/-
00906 10778 12089 23122 28516
32064 67485 68179 79924 80910
4th Prize Rs.200/-
1401 3256 4941 5135 6054 6279 6582
6966 7443 8051
5th Prize Rs.100/-
1092 1204 1266 2158 2405 4150 4905
5130 5390 6884
6th Prize Rs.50/-
0029 1723 3606 5359 6625 7692 8984
0189 1872 3884 5415 6676 7729 9018
0369 1878 4012 5464 6772 7766 9041
0459 1972 4134 5510 6801 7801 9259
0612 2027 4314 5758 6862 8067 9268
0689 2093 4573 5881 7046 8138 9337
0791 2130 4666 5945 7073 8148 9398
1005 2500 4700 6107 7154 8183 9454
1184 2634 4779 6238 7155 8235 9497
1371 2807 4933 6268 7383 8388 9705
1374 2895 4985 6301 7420 8685
1391 3114 4996 6307 7428 8710
1550 3155 5046 6510 7453 8875
1636 3257 5054 6538 7467 8921
1658 3457 5121 6562 7505 8947

DAY - VAIRAM SERIES Dr No:74
1st Prize Rs.50000/- 768251
2nd Prize Rs.7000/- 65789
3rd Prize Rs.3500/-
00091 14331 14990 31211 48514
50206 56027 70744 80300 84519
4th Prize Rs.200/-
0190 2521 2817 3672 5463 6997 7534
9230 9621 9763
5th Prize Rs.100/-
0317 1627 1642 2728 3796 3964 7053
8139 8367 9475
6th Prize Rs.50/-
0120 1051 2435 4185 5404 7302 9013
0196 1096 2522 4227 5412 7328 9161
0221 1100 2580 4319 5713 7480 9170
0276 1107 2684 4326 5830 7557 9231
0298 1138 2938 4334 5999 7686 9268
0382 1348 3042 4418 6183 7700 9500
0479 1531 3112 4421 6311 7962 9593
0488 1534 3134 4426 6482 8104 9651
0588 1574 3416 4595 6533 8186 9708
0677 1591 3425 4755 6608 8372 9941
0735 1727 3431 4765 6674 8416
0845 1986 3475 4796 6722 8419
0857 2303 3570 5200 7198 8528
0944 2360 3716 5267 7269 8566
0988 2398 3918 5351 7281 8992

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:27/11/23

DAY - NALLANERAM SERIES Dr No:215
1st Prize Rs.50000/- 526145
2nd Prize Rs.7000/- 71993
3rd Prize Rs.3500/-
00814 02432 13098 17554 18510
20848 27349 35806 41460 98689
4th Prize Rs.200/-
0393 0758 1054 1479 3453 4112 6338
7867 9247 9573
5th Prize Rs.100/-
1916 1924 2000 3216 3320 4157 4889
5570 6357 9081
6th Prize Rs.50/-
0038 1811 3621 4999 6879 7967 8948
0200 1910 3718 5088 6920 8068 9129
0205 1956 3766 5165 6962 8143 9219
0305 1992 3870 5184 7068 8177 9382
0506 2001 3874 5457 7072 8212 9471
0509 2490 4225 5508 7193 8245 9474
0604 2631 4230 5611 7239 8403 9500
0720 2632 4349 5689 7305 8462 9534
0749 2758 4380 5814 7376 8463 9854
0908 2946 4412 6029 7441 8489 9863
0978 3118 4423 6159 7688 8560
1067 3250 4482 6295 7732 8602
1746 3280 4549 6482 7791 8658
1774 3292 4717 6663 7932 8896
1804 3525 4834 6706 7942 8943

DAY - MANI SERIES Dr No:74
1st Prize Rs.50000/- 965550
2nd Prize Rs.7000/- 85596
3rd Prize Rs.3500/-
12756 49313 59511 61503 70994
80859 86520 89636 91274 96073
4th Prize Rs.200/-
0557 0708 3323 3375 3938 4883 6566
8292 8470 8957
5th Prize Rs.100/-
0881 2182 3657 5994 6917 7175 7824
7854 9243 9877
6th Prize Rs.50/-
0000 1087 2814 4010 5661 7978 9046
0060 1104 2870 4059 5701 8004 9103
0099 1189 3000 4204 5918 8105 9179
0100 1413 3055 4388 6132 8155 9197
0108 1416 3066 4672 6180 8203 9207
0122 1431 3093 4740 6342 8224 9229
0176 1485 3163 4772 6824 8322 9323
0186 1487 3272 4846 6947 8351 9447
0189 1641 3355 4854 7034 8403 9553
0222 1800 3518 4936 7348 8510 9781
0296 1889 3575 5000 7390 8568
0401 2197 3703 5024 7693 8683
0629 2206 3806 5386 7768 8905
0742 2713 3967 5569 7835 8955
0940 2743 3978 5577 7913 8994

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:27/11/23

DAY - KUMARAN SERIES Dr No:215
1st Prize Rs.50000/- 955717
2nd Prize Rs.7000/- 46264
3rd Prize Rs.3500/-
00629 04119 05100 16727 24713
54554 67780 74935 85201 88983
4th Prize Rs.200/-
1927 2002 2106 2959 4606 5217 5537
8009 9817 9873
5th Prize Rs.100/-
1680 1790 1849 3260 3974 4843 5652
9013 9758 9959
6th Prize Rs.50/-
0142 2130 3759 5331 6920 7954 9259
0176 2169 3813 5340 7066 7998 9397
0407 2176 4030 5399 7079 8253 9446
0415 2185 4149 5410 7101 8476 9492
0786 2314 4287 5416 7208 8628 9497
0897 2362 4293 5523 7238 8680 9616
1025 2376 4324 6045 7367 8684 9678
1031 2510 4359 6096 7369 8761 9942
1232 2627 4377 6132 7410 8812 9960
1336 3007 4398 6191 7450 8973 9995
1414 3017 4416 6218 7484 9063
1460 3126 4418 6330 7526 9102
1807 3145 4614 6338 7680 9116
1959 3186 4891 6674 7755 9185
2036 3347 5218 6771 7787 9235

DAY - VISHNU SERIES Dr No:215
1st Prize Rs.50000/- 836633
2nd Prize Rs.7000/- 52305
3rd Prize Rs.3500/-
14438 26303 28244 32629 36336
39832 43442 60986 66519 73192
4th Prize Rs.200/-
0462 1937 3863 4473 6822 7545 8022
8114 8846 9359
5th Prize Rs.100/-
0180 0408 1179 1809 6028 8193 8312
8879 9757 9992
6th Prize Rs.50/-
0007 1806 3038 4601 6268 7764 9197
0148 1928 3146 4624 6329 7910 9198
0528 1943 3219 4876 6355 7944 9278
0839 1962 3282 4886 6478 8202 9316
0993 2019 3396 5029 6578 8252 9550
1087 2066 3488 5089 6594 8335 9595
1195 2170 3553 5471 6763 8427 9735
1241 2292 3875 5704 6871 8689 9834
1296 2363 3879 5820 6901 8750 9889
1458 2657 3910 5876 6963 8850 9929
1461 2799 4026 5986 7250 8853
1504 2838 4037 5997 7292 8954
1607 2886 4276 6008 7474 8981
1651 2933 4298 6038 7704 9004
1767 3003 4427 6070 7708 9157

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:27/11/23

DAY - SWARNALAXMI SERIES Dr No:215
1st Prize Rs.50000/- 258433
2nd Prize Rs.7000/- 82105
3rd Prize Rs.3500/-
14233 25303 36616 47730 58821
69941 71714 82547 82962 93169
4th Prize Rs.200/-
2026 3436 3644 6159 6920 7950 8223
8353 8550 9562
5th Prize Rs.100/-
0349 1154 3322 3359 4489 5155 6081
7576 7913 8904
6th Prize Rs.50/-
0032 1475 3251 4963 6138 7452 9102
0063 1650 3646 5039 6341 7599 9138
0171 1782 3671 5074 6343 7771 9177
0193 1866 3676 5133 6365 7806 9307
0224 1918 3685 5316 6527 8153 9379
0460 2046 3739 5370 6623 8197 9458
0499 2283 4024 5468 6886 8309 9486
0622 2605 4057 5477 6974 8352 9620
0695 2629 4280 5508 6984 8459 9793
0790 2633 4384 5625 7105 8523 9886
0856 2668 4435 5858 7200 8544
1091 2757 4440 5908 7249 8571
1110 2797 4543 5921 7265 8676
1198 2983 4679 6024 7349 8678
1290 3153 4826 6048 7387 8975

DAY - LION SERIES Dr No:74
1st Prize Rs.50000/- 946707
2nd Prize Rs.7000/- 68970
3rd Prize Rs.3500/-
13834 24419 35217 46131 57253
68652 79338 81236 92389 92983
4th Prize Rs.200/-
0425 1785 1879 2343 2999 4330 6268
9018 9596 9701
5th Prize Rs.100/-
0020 0980 2189 3174 3428 4367 5119
7161 7344 9961
6th Prize Rs.50/-
0280 2140 3822 4851 6190 7058 9295
0359 2144 3832 4884 6240 7251 9340
0483 2206 3940 4993 6417 7444 9349
0807 2523 3985 5026 6465 7571 9359
0879 2641 3993 5059 6500 8125 9449
0880 2657 4031 5204 6618 8180 9513
1128 2751 4040 5308 6661 8181 9524
1139 2793 4053 5477 6666 8283 9777
1238 2896 4078 5513 6755 8301 9917
1360 3198 4120 5711 6780 8660 9998
1412 3382 4149 5761 6839 8806
1575 3611 4645 5860 6899 8817
1656 3659 4742 5864 6941 8838
1697 3706 4774 6095 6952 8953
1831 3780 4783 6109 7024 9271

# అభివృద్ధి, సంక్షేమం

>> రని అన్నారు. భారత ప్రధాని మోడీ పాలనలో అవినీతి రహిత, పారదర్శక జవాబుదారితనంతో కూడిన పాలన ప్రగతి పథంలో భారత దేశం పరిగెడుతుందని పేర్కొన్నారు. బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పదేళ్ల పాలనలో 11వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగి మూడవ స్థానం దిశగా ప్రయాణిస్తుందని అన్నారు. తెలటంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, అదేవిధంగా ఉద్యోగుల ప్రయోజనాలతోపాటు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతామని అమిత్ షా పేర్కొన్నారు. అయోధ్య రామ మందిరం నిర్మాణం పూర్తయిందని, జనవరి 22 రోజున శుభ ముహూర్తం ఏర్పాటుచేసుకొని అయోధ్య రామాలయాన్ని ప్రారంభం చేసుకోబోతున్నామని అన్నారు. తెలంగాణలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రజలు అయోధ్యలోని శ్రీరాములు వారి దర్శనం ఉచితంగా ఉంటుందని అన్నారు. తెలంగాణలో బిజెపి పార్టీ ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అదేవిధంగా పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రదీప్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, సిలారపు పర్వతాలు, జంగా చక్రధర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, తంగడ రాజేశ్వర్ రావు తదితరులున్నారు.

# అమలు చూడండి

>> పదేళ్ల కెసిఆర్ పాలనలో ఏ వర్గానికైనా మేలు జరిగిందా అన్నారు. ప్రాజెక్టు పేరుతో కమీషన్‌లు దండుకున్నారు తప్ప ప్రజలకు కెసిఆర్ చేసిందేమి లేదన్నారు.. ప్రజాస్వామ్యంలో ప్రజల సొమ్ము ప్రజలకే చెందాలన్నారు. పదేళ్ళుగా అటు దేశంలో మోడీ సర్కార్..ఇటు రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కార్ అధికారంలో ఉన్నాయని మోడీ దేశ సంపదను కొద్దిమంది పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్, బిజెపి ఒకరికొకరు సహాయం చేసుకుంటున్నారని, ధరణీ పేరుతో మీ భూములను బిఆర్ఎస్ సర్కార్ గుంజుకుందని, దొరల తెలంగాణాలో ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని భరోసా కల్పించారు. దొరల ప్రభుత్వం కావాలో.. ప్రజల ప్రభుత్వం కావాలో తెల్చుకోవాలన్నారు. కొడంగల్‌లో రేవంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని, అలాగే రాష్ట్రంలో కాంగ్రేస్‌ను అధికారంలోకి తీసుకురావాలని ప్రజలు పిలుపునిచ్చారు. సమావేశంలో పిసిసి అద్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడుతు ఈ కొడంగల్ నాకు అస్థిత్వాన్ని ఇచ్చిందని, పోరాటాన్ని నేర్పిందన్నారు. 20 ఏండ్లు రైతులు, విద్యార్థులు, నిరుద్యోగల పక్షాన పోరాడానని, కొడంగల్ గడ్డ నా అడ్డా అంటూ ప్రసంగించారు. మీ బిడ్డ..మీరు నాటిన మొక్క..రాష్ట్రానికి నాయకత్వం వహించే స్థాయికి ఎదిగిందని, మీరు పెంచిన ఈ చెట్టును నరికకేందుకు కేసీఆర్, మోదీ భుజాన గొడ్డలి వేసేందుకు బయలు దేరింద్రన్నారు. కేసీఆర్ లక్షకోట్లు దోచుకుండు..పది వే ఎకరాలు దోచుకుండని అన్నారు. కొడంగల్ సాక్షిగా చెబుతున్నా కేసీఆర్‌కు చర్లపల్లి జైల్లో డబుల్‌బెడ్ రూం ఇల్లు కట్టించడం ఖాయమన్నారు. రాష్ట్రంలో దొరల పాలన పోవాలి..ఇందిరమ్మ రాజ్యం రావాలని పిలుపునిచ్చారు. సభలో జిల్లా కాంగ్రేస్ అద్యక్షులు రామోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డిలతో పాటు అన్ని మండలాల నుంచి కాంగ్రేస్ నాయకులు, రేవంత్ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు.

# రైతుబంధుకు మళ్లీ బ్రేక్

>> పెట్టుబడి సాయం గురించి ప్రస్తావించరాదని, అదే విధంగా ఎన్నికల్లో లబ్ది పొందేలా వ్యాఖ్యలు చేయరాదని ఎన్నికల సంఘం ముందే షరతులు విధించింది. అయితే రైతు బంధు పథకం నిధుల విడుదలకు సంబంధించి మంత్రులు, కొందరు ప్రజా ప్రతినిధులు ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా వ్యాఖ్యలు చేయడంతో అనుమతిని ఉపసంహరించుకున్నట్లు స్పష్టం చేసింది. తెలంగాణలో ప్రస్తుత యాసంగి పంట సీజనుకు సంబంధించి రైతు బంధు పథకం కింద పెట్టుబడి సాయం పంపిణీకి కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం రాత్రి అనుమతి ఇచ్చింది. ఈ నెల 28వ తేదీ వరకూ చెల్లింపులు చేపట్టాలని నిబంధనలు విధించింది. 2018 అక్టోబరు 5వ తేదీన కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా చెల్లింపులను పూర్తి చేయాలని నిర్దేశించింది. కాగా యాసంగి సీజన్ ఆరంభానికి ముందు తెలంగాణ ప్రభుత్వం రైతు బంధు నిధులను విడుదల చేస్తోంది. ఈ సారి అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కోడ్ అమల్లోకి రావడంతో ప్రభుత్వం యాసంగి సీజన్‌కు రైతు బంధు నిధులను విడుదల చేయ లేదు. అయితే ఇది గతం నుండి కొనసాగుతున్న పథకమని, దీనికి కోడ్ వర్తించదని, యదావిధిగా ఈ పెట్టుబడి సాయాన్ని అందించేందుకు అనుమతించాలని తెలంగాణ ప్రభుత్వం గత నెలలో ఎన్నికల సంఘానికి కోరుతూ లేఖ రాసింది. దాన్ని పరిశీలించిన ఎన్నికల సంఘం మూడు రోజుల క్రితం రైతులకు నిధుల విడుదలకు అనుమతి ఇచ్చింది. ఈ నెల 28వ తేదీ సాయంత్రానికి ప్రచార గడువు ముగుస్తున్నందున, అప్పటి నుండి ఈ నెల 30వ తేదీన పోలింగ్ ముగిసేంత వరకూ నిధులను జమ చేయవద్దని ఆదేశాలు జారీ చేసింది. తాజాగా ఇచ్చిన అనుమతిని ఉపసంహరించుకుంది.

## వారం - వర్జ్యం

తేది : 28-11-2023, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
బ.పాడ్యమి మ.2.05, రోహిణి మ.1.31,
వ.రా.7.13-8.51, దు.ఉ.8.33-9.18
2) రా.10.38-11.29
శుభసమయం ఉ.7.00-7.45, అనురాధ కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** పనులపట్ల మీ శ్రద్ధ తగ్గినట్లు అనిపిస్తుంది. అయినప్పటికీ అదృష్టం అండగా నిలుస్తుంది. వస్తులాభం.

**వృషభం:** ఇతరులకు మీ వంతు సహాయ సహకారాలను అందిస్తారు. నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు.

**మిథునం:** కోర్టు వ్యవహారాలలో అనుకూలమైన మార్పులు చోటు చేసుకుంటాయి.

**కర్కాటకం:** అనుకూలమైన ఓ సమాచారాన్ని సకాలంలో అందుకుంటారు.

**సింహం:** శ్రమకు తగిన గుర్తింపును పోరాడి తెచ్చుకుంటారు. ఆశించిన సెలవులు మంజూరవుతాయి.

**కన్య:** ఆదాయ మార్గాలు వృద్ధి చేసుకునే విషయమై దీర్ఘాలోచనలు సాగిస్తారు. దైవ దర్శనం.

**తుల:** వృత్తి వ్యాపారాభివృద్ధికి దోహద పడే ప్రణాళికలను అమలు పరుస్తారు.

**వృశ్చికం:** మధ్యవర్తిత్వాలు లాభించవు. సన్నిహిత వర్గం అందుబాటులో ఉంటారు.

**ధనుస్సు:** షేర్లు, భూముల క్రయవిక్రయాలలో స్వల్ప లాభ సూచన. ఒప్పందాలు లాభిస్తాయి.

**మకరం:** నూతన గృహం కొనుగోలు యత్నాలు దాదాపు పూర్తవుతాయి.

**కుంభం:** శాస్త్రసాంకేతిక విషయాలపైన ఆసక్తిని చూపుతారు.

**మీనం:** నేడు జరిపే విచారణలు, సంప్రదింపులు, సంభాషణలు అనుకూలఫలితాలను ఇస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పాక్‌లో 2025 ఛాంపియన్ ట్రోఫీ

## భారత్ రాకుంటే పరిహారం చెల్లించాల్సిందే

## అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌కు స్పష్టం చేసిన పాక్ బోర్డు




**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** పాక్‌లో జరిగే 2025 ఛాంపియన్ ట్రోఫీ మ్యాచ్‌కు సంబంధించి భద్రత, రాజకీయ కారణాలతో తమ దేశ పర్యటనకు భారత్ నిరాకరిస్తే అందుకు పరిహారం చెల్లించాల్సిందేనని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు స్పష్టం చేసింది. 2025లో జరగబోయే ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ హక్కులకు సంబంధించి అగ్రిమెంట్‌ను తమతో చేసుకో వాలని ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌కు (ఐసీసీ) పాకిస్తాన్ క్రికెట్ (పిసిబి) బోర్డు తేల్చిచెప్పింది. ఒక వేళ వివిధ కారణాలను సాకుగా చూపి పాకిస్థాన్‌లో పర్యటించడానికి భారత్ క్రికెట్ జట్టు నిరాకరించినట్లయితే అందుకు తమకు తగు పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేసింది. అయితే ఛాంపియన్స్ ట్రోఫీకి హోస్ట్‌గా పాకిస్థాన్‌ను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ గుర్తించింది. కానీ అందుకు సంబంధించిన ఒప్పందాన్ని మాత్రం ఇంకా చేసుకోలేనది సమాచారం. మరోపక్క 2025 ఛాంపియన్స్ ట్రోఫీని పాకిస్థాన్‌లో నిర్వహించే విషయమై చర్చించేందుకు అహ్మదాబాద్‌లోని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ బోర్డుతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ జకా అష్రఫ్, సిఇఒ సల్మాన్ నసీర్ భేటీ అయ్యారు. భారత్ క్రికెట్ బోర్డు తమ జట్టును పాకిస్థాన్‌కు పంపించేందుకు మరోసారి నిరాకరించే అకాశాలపై ఇందులో చర్చించారు. దీంతో పాటు ఏ పరిస్థితులో నైనా అంతర్జాతీయ క్రికెట్ మండలి ఈ క్రికెట్ టోర్నమెంట్‌పై ఏపక్ష నిర్ణయాలు తీసుకోకూడదని విజ్ఞప్తి చేసింది. భద్రతా కారణాల రీత్యా పాకిస్థాన్‌లో ఆడేందుకు భారత్ నిరాకరిస్తే స్వతంత్ర భద్రతా ఏజెన్సీని నియమించాలని సూచించింది. దీంతో పాటు, భారత్ సమా టోర్నీలో పాల్గొనే జట్టు భద్రతా పరిస్థితులను అంచనా వేయడానికి పాకిస్థాన్ ప్రభుత్వం, భద్రతా అధికారులతో ఏజెన్సీ అనుసంధానం చేయగలదని అంతర్జాతీయ క్రికెట్ మండలికి పాక్ బోర్డు తెలిపింది.

గత రెండేళ్లలో ఎలాంటి భద్రతా పరమైన సమస్యలు లేకుండానే అనేక అగ్రశేణి జట్లు పాకిస్థాన్‌లో పర్యటించాయని వెల్లడించింది. ఇదే సమయంలో పాకిస్థాన్, భారత్ ప్రభుత్వాల మధ్య ఉన్న సంబంధాల దృష్ట్యా భద్రత, రాజకీయ కారణాల వల్ల పాకిస్థాన్‌లో ఆడకుండా భారత్ మళ్లీ వెనక్కి తగ్గే అవకాశం ఎక్కువగా ఉందని పాకిస్థాన క్రికెట్ బోర్డు పదే పదే పేర్కొంది.

ఇక ఛాంపియన్స్ ట్రోఫీకి ఆతిధ్యమిచ్చే హక్కులను పాక్ వదలుకోబోదని స్పష్టం చేసింది. అయితే ఇదే సందర్భంలో పాకిస్థాన్‌లో ఇండియన్ క్రికెట్ టీమ్ పర్యటించే విషయమై భారత్ ప్రభుత్వమే తుది నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నట్లు సమాచారం. కాగా ఈ ఏడాదాది అగస్టులో పాక్-శ్రీలంక ఆతిధ్యమిచ్చిన ఆసియా కప్‌లో దాయాది దేశానికి వెళ్లేందుకు భారత్ నిరాకరించింది, భారత్ క్రికెట్ జట్టు మ్యాచ్‌లన్నింటినీ శ్రీలంకలోనే ఆడింది.



## ఓటమిపాలైన భారత్ బ్యాడ్మింటన్ జోడీ

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** ఈ ఏడాది ఆరోటైటిల్ సాధించాలని ఎంతగానో ఆశలు పెట్టుకున్న భారత్ బ్యాడ్మింటన్ జోడీ సాత్విక్ సాయిరాజ్, చిరాగ్‌శెట్టి నిరాశను మిగి ల్చారు. చైనా మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్- 750 టోర్నీలో సాత్విక్, చిరాగ్ ద్వయం రన్నరప్‌గా నిలిచింది. 71 నిముషాల పాటు హోరా హోరీగాసాగిన పురుషుల డబుల్స్ ఫైనల్లో ప్రపంచ ఐదో ర్యాంక్ జంట సాత్విక్, చిరాగ్ 19-21, 21-18, 19-21 స్కోర్‌తో ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్‌లో ఉన్న చైనా ఆటగాళ్లు లియాంగ్ వై కెంగ్, వాంగ్ చాంగ్ జోడీ చేతిలో ఓడిపోయింది. విజేతగా నిలిచిన లియాంగ్, వాంగ్ చాంగ్‌లకు 85,100 డాలర్లు ప్రైజ్‌మనీ, 11 వేల ర్యాంకింగ్ పాయింట్లు, రన్నరప్‌లైన సాత్విక్, చిరాగ్‌లకు 40,250 డాలర్లు ప్రైజ్‌మనీ కింద ప్రకటించారు.

## గుజరాత్ టైటాన్స్‌కు కెప్టెన్‌గా శుభమన్



**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** భారత్ క్రికెట్ జట్టు యంగ్ బ్యాటర్ శుభమన్ గిల్ ప్రమోషన్ కొట్టాడు. వచ్చే ఏడాది 2024 ఇండియన్ ప్రీమియర్ లీగ్ పోటీలకు గాను గుజరాత్ టైటాన్‌కు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య, ముంబాయికి ట్రేడవడం వల్ల శుభమన్ గిల్‌కు జట్టు సారధ్య బాధ్యతలను గుజరాత్ టైటాన్స్ యాజమాన్యం అప్పగించింది. రానున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టును నడిపించేందుకు శుభ్‌మన్ గిల్ రెడీ అని గుజరాత్ టైటాన్స్ ట్విట్టర్ వేదికగా సోమవారం పేర్కొంది. ఈ కొత్త జర్నీ స్టార్ట్ చేయనున్న గిల్‌కు శుభాకాంక్షలు అని తెలిపింది. కెప్టెన్‌గా ప్రకటించిన అనంతరం గిల్ స్పందిస్తూ గుజరాత్ టైటాన్స్‌కు కెప్టెన్ కావడం తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. తనపై ఉంచిన నమ్మకంతో కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించిన యాజమాన్యానికి ధన్యవాదాలు అని చెప్పారు. అంతేకాకుండా రెండు సీజన్లు ఆడిన అనుభవంతో జట్టును ముందుకు నడిపిస్తానని స్పష్టం చేశారు. కాగా శుభ్‌మన్ గిల్ తన ఇండియన్ ప్రీమియర్ లీగ్ కెరీర్‌లో 33 ఇన్నింగ్స్‌ల్లోనే 1,373 పరుగులు, 47.34 బంతుల్లో చేశాడు. అందులో 3 సెంచరీలు, 8 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక గత సీజన్‌లోనే 17 మ్యాచ్‌ల్లో గిల్ 890 పరుగులు బాది టోర్నీలోనే అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇక ప్లే ఆఫ్‌లో ముంబయి ఇండియన్స్‌పై శుభమన్ 60 బంతుల్లో 129 పరుగులు చేసి గుజరాత్ గెలుపులో కీలకంగా మారాడు. అయితే ఇప్పటి వరకూ గుజరాత్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన హార్దిక్ పాండ్య నాటకీయ పరిణామాల మధ్య తన ముంబాయి ఇండియన్స్ జట్టులోకి వెళ్లడం విశేషం. దీంతో శుభ్‌మన్‌ను కెప్టెన్సీ వరించింది. గుజరాత్ టైటన్స్ జట్టు తమ కెప్టెన్ హార్దిక్ పాండ్యను అట్టిపెట్టుకున్నట్లు ప్రకటించినప్పటికీ, తదుపరి కొన్ని గంటల్లోనే సంచలన ప్రకటన చేసింది. హార్దిక్ గుజరాత్ టైటాన్స్‌ను వదిలి పెట్టి ముంబాయిలో చేరనున్నట్లు సమాచారం అందిందని తెలిపింది. 2022 ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో గుజరాత్‌ను ఛాంపియన్‌గా, 2023లో రన్నరప్‌గా నిలిపిన కెప్టెన్ మార్దిక్ పాండ్యా రానున్న 2024 సీజన్‌లో ముంబాయి ఇండియన్స్‌కు ఆడేందుకు నిర్ణయించుకుని ఆ దిశగా ఏర్పాట్లు చేసుకున్నాడు అయితే హార్థిక్ పాండ్యాను జట్టులోకి తీసుకున్న ముంబాయి, ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ కామెరూన్ గ్రీన్‌ను బెంగుళూరుకు ఇచ్చేయడం గమనార్హం.




## భారత్ పర్యటనకు అఫ్ఘాన్ జట్టు

### షెడ్యూల్ ఖరారు

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** భారత్ పర్యటనకు గాను ఆఫ్గాన్ జట్టు షెడ్యూల్ ఖరారైంది. జనవరి 11వ తేదీ నుండి 17 వరకూ భారత్‌తో ఆఫ్గాన్ జట్టు మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌ను ఆడనుంది. ఈ విషయాన్ని ఆఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు (ఎసిబి) నిర్ధారించింది. భారత్, ఆఫ్గాన్‌లు ఇప్పటి వరకూ అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ), ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) నిర్వహించే మ్యాచ్‌లలో తప్ప నేరుగా తలపడింది ఇప్పటి వరకూ ఏదీ లేదు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక క్రికెట్ సంబంధా లను పెంచుకునేందుకు గాను ఇటీవల ముగిసిన వన్డే వరల్డ్ కప్‌లో అనూహ్యమైన ఫలితాలతో ప్రశంసలు పొందిన ఆఫ్గానిస్థాన్ క్రికెట్ జట్టు తొలిసారి భారత్ పర్యటనకు రానుంది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఆఫ్గానిస్థాన్ భారత్ వేదికగా తలపడుతుండటం ఇదే ప్రధమం. గతంలో ఆఫ్గానిస్థాన్ క్రికెట్ జట్టు 2018లో బెంగుళూరు వేదికగా జరిగిన ఏకైక మ్యాచ్ ఆడేందుకు వచ్చింది కానీ వైట్ బాల్ క్రికెట్‌లో మాత్రం ఇదే తొలిసారి కావడం గమనార్హం. కాగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక క్రికెట్ సంబంధాలను పెంచుకునేందుకు ఈ సీరిస్ ఉపయోగపడుతుందని భారత్, ఆఫ్గాన్ క్రికెట్ బోర్డులకు చెందిన ప్రతినిధులు తెలిపారు. వాస్తవానికి ఈ మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌ను ఈ ఏడాది జూన్‌లో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ ముగిసిన తర్వాతే నిర్వహించాలని భావించినా అప్పుడు ఆ నిర్ణయం అమలు చేయడంతో అవాంతరాలు ఏర్పడ్డాయి.

## ఉగాండా చేతిలో జింబాబ్వే ఓటమి

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** ప్రపంచ కప్‌లో నెదర్లాండ్స్, అఫ్ఘానిస్థాన్ వంటి అసోసియేట్ టీములు ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, పాకిస్తాన్ వంటి అగ్రశ్రేణి జట్లకు మట్టికరిపించిన జ్ఞాపకాలు మరువక ముందే మరో సంచలనం నమోదైంది. తూర్పు ఆఫ్రికా దేశమైన ఉగండా, ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టెస్ట్ హోదా కలిగిన జింబాబ్వేను ఓడించి ఔరా అనిపించింది. మరోపక్క వచ్చే ఏడాది 2024 అంతర్జాతీయ క్రికెట్ మండలి పురుషుల టీ 20 ప్రపంచ కప్ జరుగనున్న నేపథ్యంలో దీనికి వెస్టిండీస్, అమెరికాలు సంయుక్తంగా ఆతిధ్యమివ్వనున్నాయి. ఇందులో భాగంగా ఆఫ్రికన్ రీజియన్ క్వాలిఫయర్స్ పోటీల్లో ఉన్న ఉగండా, జింబాబ్వేను చిత్తు చేసింది. మొదట జింబాబ్వే 138 పరుగులకే కట్టడి చేసిన ఉగండా, అనంతరం లక్ష్యాన్ని 19.1 ఓవర్లలోనే ఛేదించింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 138 పరుగులు చేసింది. జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా 39 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 48 పరుగలతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఉగండా బౌలర్లలో భారత సంతతి ఆటగాడు దినేశ్ నక్రానీ తన 4 ఓవర్లలో 12 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు అనంతరం 137 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఉగండా మరో 5 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. ఉగండా బ్యాటర్లలో అల్పేశ్ రంజానీ 26 బంతుల్లో 40 పరుగులకు 4 ఫోర్లు, 2 సిక్సర్లు, రియాజత్ అలీ షా 28 బంతుల్లో 42 పరుగులతో 5 ఫోర్లు, ఒక సిక్సర్‌తో రాణించాడు. ఈ టోర్నీలో ఉగండాకు ఇది రెండోవిజయం కావడం విశేషం. తొలి మ్యాచ్‌లో టాంజానియాను ఓడించిన ఉగండా, అనంతరం రెండో మ్యాచ్‌లో నమీబియా చేతిలో ఓటమిపాలైంది. ఆ జట్టు తర్వాతి మ్యాచ్‌లలో నైజీరియా, రువాండా, కెన్యాతో తలపడాల్సి ఉంది. ఈ మ్యాచ్‌లలో విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిస్తే ప్రపంచ కప్ క్వాలిఫయర్స్‌లో చోటు దిక్కించుకునే అవకాశం కలుగనుంది.

## వాణిజ్యం

## ఫోర్బ్స్ జాబితాలోకి 19 యేళ్ల కుర్రోడు

**ముంబై, నవంబరు 27:** ఒకప్పుడు బిలియనీర్లుగా మారటానికి వ్యాపారులకు అనేక సంవత్సరాలు పట్టేది. కుబేరుడిగా గుర్తింపు తెచ్చుకోవడం కంటే దానిని నిలుపుకోవడం కష్టమని వారు ఇప్పటికీ భావిస్తూనే ఉంటారు. ప్రతి సంవత్సరం ఫోర్బ్స్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న బిలియనీర్ల జాబితాను విడుదల చేస్తుంది. అయితే ప్రస్తుత కాలంలో చాలా మంది యువత వేగంగా సంపద సృష్టించి బిలియనీర్లుగా మారి ఈ జాబితాలోకి వస్తున్నారు. అయితే తాజాగా విడుదలైన లిస్టులో అందరి దృష్టి19యేళ్ల క్లెమెంటే డెల్ వెచియోపై పడింది. ప్రపంచంలో అత్యంత పిన్న వయస్సులో దీనిని అందుకున్న వ్యక్తిగా డెల్ వెచియో నిలిచాడు. క్లెమెంటే తండ్రి ఇటాలియన్ బిలియనీర్ డెల్ వెచియో, అతను ప్రపంచంలోనే అతిపెద్ద కంటి అద్దాల సంస్థ అయిన ఎస్సిలోర్‌లుక్సోటికాకు ఛైర్మన్‌గా ఉన్నారు. ఆయన 87యేళ్ల వయస్సులో గత యేడాది జూన్‌లో మరణించారు. డెల్ వెచియో నికర సంపద 25.5 బిలియన్ డాలర్లుగా ఉంది. ఈయనకు భార్యతో పాటు ఆరుగురు పిల్లలు ఉన్నారు. వీరిలో 2022లోనే ప్రపంచంలో అత్యంత పిన్న వయస్కుడైన బిలియనీర్‌గా మారిన క్లెమెంటే కూడా ఉన్నాడు. ప్రస్తుతం బిలియనీరుగా గుర్తింపు పొందిన క్లెమెంటే తన తండ్రి లక్సెండర్గ్‌కు చెందిన డెల్ఫిన్ కంపెనీలో 12.5 శాతం వాటాను కలిగి ఉన్నాడు. ఫోర్బ్స్ ప్రకారం క్లెమెంటే డెల్ వెచియో నికర విలువ 4 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇంత మొత్తంలో సంపదను కలిగి ఉన్నప్పటికీ క్లెమెంటే పూర్తిగా చదువుపైనే దృష్టిపెట్టాడు. సైన్స్ అండ్ టెక్నాలజీ అంటే అతడికి ఎక్కువ మక్కువ. ఇటలీలో అనేక ఆస్తులు, విలాసవంతమైన రియాల్టీ ప్రాపర్టీలు ఉన్నప్పటికీ క్లెమెంటేలో ప్రొఫైల్ మెయింటెన్ చేస్తుంటాడని తెలుస్తోంది.



## పతనం అంచున చైనా కంపెనీ!

**చైనా, నవంబరు 27:** చైనాలోని అతిపెద్ద ప్రైవేటు ఫైనాన్షియల్ సేవల సంస్థ ఝూంగ్‌ఝీ ఎంటర్‌ప్రైజ్ గ్రూప్ పై అక్కడి అధికారులు క్రిమినల్ కేసులు నమోదుచేశారు. ఈ గ్రూపు దాదాపు 139 బిలియన్ డాలర్ల ఆస్తులను నిర్వహిస్తోంది. ఈ సంస్థలో పలు నేరాలు జరిగి నట్లు అనుమానిస్తున్నామని అధికారులు వెల్లడిం చారు. కొద్ది రోజుల క్రితమే ఈ సంస్థ దివాలా తీసినట్లు ప్రకటించింది. ఈ సంస్థ మొత్తం 12 వరకు అసెట్, వెల్త్ మేనేజ్‌మెంట్ కంపెనీలను నిర్వహిస్తోంది. చైనాలోని రుణాలు, బ్రోకరేజీ, ఇతర రుణ మధ్యవర్తిత్వం సేవలను అందిస్తూ అతిపెద్ద షాడోబ్యాంక్‌గా ఝూంగ్‌ఝీ నిలిచింది. గత వారం ఈ సంస్థ ఆర్థిక పరిస్థితిపై ఇన్వెస్టర్లకు లేఖలు రాసింది. సంస్థకు 64 బిలియన్ డాలర్ల అప్పులు ఉన్నాయని, ఇవి ఆస్తులను మించిపోయా యని పేర్కొంది. ఈ పరిణామాల నేపథ్యంలో చైనా అధికారులు ఈ సంస్థలోని పలువురిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఇన్వెస్టర్లు దర్యాప్తునకు, ఆధారా ల సేకరణకు పూర్తిగా సహకరించాలని పోలీ సులు విజ్ఞప్తి చేశారు. ఏమి కేసులు పెట్టారో మాత్రం స్పష్టంగా చెప్పలేదు. వాస్తవానికి ఝూంగ్‌ఝీ వ్యవస్థాపకుడు షీ ఝికూన్ 2021లోనే గుండెపోటుతో మరణించాడు. ఆ తర్వాత మేనేజ్‌మెంట్‌లోనీ కీలక వ్యక్తులు సంస్థను వీడారు. దీంతో నిర్వహణ లోపంతో ఈ సంస్థ తీవ్ర ఇబ్బందిపడింది. చైనాలో షాడోబ్యాంకింగ్ విలువ మూడు లక్షల కోట్ల డాలర్లు ఉంటుందని అంచనా. ఇవి తరచూ దేశంలోని స్థిరాస్తి రంగానికి అవసర మైన రుణాలను వేగంగా సమకూరుస్తుంటా యి. కానీ ఝూంగ్‌ఝీ ఆర్థిక పతనం అంచు కు చేరడంతో ఆ రంగం మొత్తంగా నీలినీడ లు కమ్ముకొన్నాయి. చైనా గత కొన్నేళ్లుగా స్థిరాస్తి రంగంలో నాటకీయ అభివృద్ధి కోసం పరుగులు పెట్టిందని నిపుణులు చెబుతున్నా రు. ఈ క్రమంలో చైనాలోని భారీగా పెట్టుబ డులు పెట్టగలిగే వ్యక్తులకు పెద్దమొత్తంలో రాబడులను ఆశపెట్టి ఈ సంస్థలు సొమ్ముల ను సేకరించాయి. ముఖ్యంగా 2008 ఆర్థిక సంక్షోభం తర్వాత ఈ షాడో బ్యాంకింగ్ సం స్థల వృద్ధి పరవళ్లు తొక్కింది. స్థిరాస్తి రంగం రాణించినంత కాలం వీటికి ఇబ్బందిలేకుండా గడిచింది.

## 10 నెలల్లో 110 మంది సిఇఒల రాజీనామా..

**న్యూఢిల్లీ, నవంబరు 27:** కరోనా మహమ్మారి తర్వాత భారత్ కార్పొరేట్ రంగంలోభారీ మార్పులు కొనసాగుతున్నాయి. చాలా కంపెనీల్లో అగ్రనాయకత్వ పాత్రలో ఉన్న వ్యక్తులు తమ బాధ్యతలను వీడుతున్నారు. కొవిడ్ తర్వాత భారత దేశంలోని కంపెనీలు సిఇఒ, ఎండి స్థాయి ఉద్యోగులు నిష్క్రమిస్తున్న ధోరణి గణనీయంగా పెరిగింది. 2023 మొదటి 10 నెలల సమయంలో ఎన్ఎస్ఇ-లిస్టెడ్ కంపెనీల బోర్డుల్లో పనిచేస్తున్న 110 మంది మేనేజింగ్ డైరెక్టర్లు లేదా చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లు రాజీనామా చేశారు. 2022లో జనవరి-అక్టోబర్ మధ్య కాలంతో పోలిస్తే అత్యధిక టర్నోవర్ నమోదైంది. 2023లో నమోదైన నిష్క్ర మణల్లో ఎక్కువ భాగం పదవీ విరమణల కంటే అత్యధికంగా రాజీ నామాల వల్ల జరిగినట్లు డేటా వెల్లడిస్తోం ది. అగ్రనాయతకత్వంపై కంపెనీల్లో పెరిగిపోతున్న అంచనాలు, పనితీరులో అసహనం, సంక్లిష్టమైన వ్యాపార వాతావరణం, ప్రతిభ కోసం యుద్ధం వంటి వివిధ ఒత్తిళ్ల కారణంగా అగ్రశ్రేణి రాజీనామాలు పెరిగినట్లు నిపుణులు చెబుతున్నారు. మహమ్మారి సమయంలో తక్కువ అట్రిషన్ అనేది కొవిడ్ తర్వాత మార్పులకు దారితీసింది. పెండెంట్-అప్ అట్రిషన్, వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ మరిన్ని అవకాశాలను సృష్టించడం కంపెనీల సిఇఒ టర్నోవర్ ఇండెక్స్ 2022లో ఐదేళ్ల గరిష్ట రేటు 11.2శాతం నివేదించింది.

## మార్కెట్లలో ఐపిఒ సందడి



**ముంబై, నవంబరు 27:** నవంబరు నెల చివరి వారంలో దేశీయ స్టాక్‌మార్కెట్లు కాస్తబిజీబిజీగా ఉండనున్నాయి. దీనికి ప్రధాన కారణం ఐపిఒలు వరుసగా మార్కెట్లలో అరంగేట్రానికి క్యూ కట్టడమే. దీంతో ఇన్వెస్టర్లు కూడా ఫుల్ జోష్ కొన సాగిస్తున్నారు. ముందుగా ఈవిభాగంలో కలరెంట్స్ తయారీ కంపెనీ దీపక్ కెమ్‌టెక్స్ రూ.23 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీని కోసం ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధర రూ.76-80గా కంపెనీ నిర్ణయించింది. ఇది సబ్‌స్క్రిప్షన్ కోసం నవంబరు 29న తెరుచుకుంటోంది. అలాగే ఫోర్జెడ్ కాంపోనెంట్స్ మేకర్ ఎఎంఐసి ఫోర్జింగ్ కూడా ఈ సమయం లో పబ్లిక్ ఇష్యూని ప్రారం భించనుంది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.34.8 కోట్లను సమీకరించాలని భావిస్తోంది. ఇందుకోసం ఐపిఒ ప్రైస్‌బ్యాండ్ ధరను రూ.12-126గా నిర్ణయించింది. భారతీయ దుస్తులు, ఉపకరణాల కోసం ఆన్‌లైన్ డిజిటల్ డైరెక్ట్-టు-కన్స్యూమర్ బిజినెస్ అయిన చెన్నైకి చెందిన నెట్ అవెన్యూ టెక్నాలజీస్ రూ.10.25 కోట్ల ఆఫర్ నవంబరు 30న ప్రారంభించబడు తుంది. ఈ క్రమంలో ఐపిఒ కోసం ఒక్కో షేర్ ప్రైస్ బ్యాండ్ ధరను కంపెనీ రూ.16-18గా నిర్ణయించింది. గ్రాఫిసాడ్స్ ఐపిఒ సైతం బిడ్డింగ్ కోసం నవంబరు 30న తెరుచుకుం టోంది. కంపెనీ మార్కెట్ల నుంచి రూ.53.4 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది. కంపెనీ ఒక్కో షేరును రూ.111 స్థిర రేటు వద్ద విక్రయిస్తోంది. కంపెనీ ఒక మార్కెటింగ్స్, అడ్వర్టైజింగ్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఏజెన్సీ. మారినేట్రాన్స్ ఇండియా ఎస్ఎంఇ సెగ్మెంట్ వస్తున్న లాజిస్టిక్స్ కంపెనీ ఐపిఒ. ఇది మార్కెట్ల నుంచి రూ.10.92 కోట్లను సమీకరిస్తోంది. పిఇటి బాటిల్స్, ప్రీఫారమ్‌ల తయారీదారు స్వస్థిక్ ప్లాస్కాన్ తన రూ.40.76 కోట్ల ఆఫర్‌ను నవంబరు 29న ముగించనుంది. దీని కోసం ఒక్కో షేరు ధర రూ.80-86గా నిర్ణయించింది. ఇక మార్కెట్లోకి వస్తున్న ఐపిఒ ఆరోహెడ్ సెపరేషన్ ఇంజినీరింగ్ కంపెనీది. నవంబరు 16-20 మధ్యకాలంలో ఐపిఒ నుంచి స్పందనను పొందింది. ఇక చివరిగా రాకింగ్ డీల్స్ సర్క్యులర్ ఎకానమీ ఐపిఒ నవంబరు 30న ఎన్ఎస్ఇ ఎమర్జ్‌లో ప్రారంభమవుతుంది. ఇది మార్కెట్ల నుంచి రూ.21 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం
: fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
28-11-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 298 పేజీలు : 8+8 వెల : 6.50

## బిజెపి జెండా... సకల జనులకు అండ...

### 140 సంవత్సరాల "జాతీయ" పార్టీ

- 50 ఏళ్లుగా తెలంగాణ పట్ల వివక్ష చూపుతోంది.
- 1969 తొలిదశ తెలంగాణ ఉద్యమంలో పోలీస్ కాల్పుల్లో 369 యువకులను చంపింది.
- 2009 ఉద్యమంలో 1200 తెలంగాణ అమరవీరుల బలిదానాలకు కారణమైంది.
- ఉగ్రవాదం, నక్సలిజంపై ఉదాసీన వైఖరి ప్రదర్శించింది.
- జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చింది.
- మాజీ ముఖ్యమంత్రి శ్రీ టి.అంజయ్యను అవమానించి తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసింది.
- మాజీ ప్రధాని శ్రీ పి.వి. నరసింహా రావు భౌతికకాయాన్ని అగౌరవపర్చింది.
- వరుస స్కాంలతో అంతర్జాతీయంగా భారత ప్రతిష్టను దెబ్బతీసింది.

### తెలంగాణ పక్షం అని చెప్పుకొనే "ప్రాంతీయ" పార్టీ

- మూడేళ్లలోనే కుంగిపోయేలా కాళేశ్వరం బ్యారేజీలు కట్టి లక్షల కోట్ల రూపాయల దోపిడీని రుజువు చేసింది.
- ఉద్యోగార్థులను వంచించింది.
- టీఎస్‌పీఎస్సీ గ్రూప్-1 పరీక్షల నిర్వహణలో తన అసమర్థతను బయటపెట్టుకుంది.
- టీచర్లను రిక్రూట్ చేయకుండా విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించింది.
- డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టించకుండా పేదలకు ద్రోహం చేసింది.
- దళితులకు దగా: దళితుడిని ముఖ్యమంత్రి చేయలేదు. మూడెకరాలు సాగుభూమి ఇవ్వలేదు. దళితబంధులో 30% కమిషన్ నొక్కేసింది.
- ధరణి ద్వారా భారీ భూస్కామ్‌లకు పాల్పడింది.
- అస్తవ్యస్త ఆర్థిక విధానాలతో మిగులు బడ్జెట్ గల రాష్ట్రాన్ని రూ.7 లక్షల కోట్ల అప్పులకుప్పగా మార్చింది.

పాకిస్తాన్‌పై సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ వైమానిక దాడులపై అనుమానం వ్యక్తం చేస్తూ రెండు పార్టీలూ భద్రతా బలగాల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీశాయి.

ఈ రెండు పార్టీలను...
వాటి అవినీతిని, కుటుంబవాదాన్ని, మైనారిటీ సంతుష్టీకరణను చూశారు.

ప్రత్యామ్నాయం
బిజెపి
మాత్రమే



కమలం పువ్వుకు ఓటేద్దాం
బిజెపిని గెలిపిద్దాం





ప్రచురణకర్త- తెలంగాణ బీజేపీ, రాష్ట్ర కార్యాలయం

## తెలంగాణకు మోదీ తరహా ప్రభుత్వం కావాలి

# చేవెళ్లకు పాలమూరు ఎత్తిపోతల నీరు

## 111 జిఒను సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం
## ఒకే విడతలో చేవెళ్లకు 'దళితబంధు' నిధులు
## చేవెళ్ల ప్రజా ఆశీర్వాదసభలో సిఎం కెసిఆర్



చేవెళ్లలో ప్రజా ఆశీర్వాదసభలో మాట్లాడుతున్న సిఎం కెసిఆర్

**చేవెళ్ల, నవంబరు 27, ప్రభాతవార్త:** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తయిందని, త్వరలో చేవెళ్లకు పాలమూరు ఎత్తిపోతల నుండి నీరును చేవెళ్లకు సరఫరా చేస్తామని తెలంగాణ సిఎం కెసిఆర్ అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్ధి కాలే యాదయ్యతో కలిసి ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సిఎం కెసిఆర్ మాట్లాడుతూ చేవెళ్ల పరిసరా ప్రాంతాల్లో ఉన్న 111 జీఓ సమస్యను అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఒకే విడతలో దళిత బందు నిధులను మంజూరు చేస్తామన్నారు. రైతులకు రైతు బందును అందించేందుకు గత ఆరు సంవత్సరాల క్రితం ప్రారంబించామని, రైతు బందును అపాలని కాంగ్రేస్ నేతలు పిర్యాదులు చేశారని, దీంతో ఎన్నికల సంఘం రైతు బందును ఆపి, ఈ నెల 28న రైతుబందు నిధులను విదుదల చేయాలని ఈసి అదేశించిన మళ్లీ కాంగ్రేస్ నేతు పిర్యాదు చేయడంతో రైతుబందు నిధులు ఆగిపోయిందన్నారు. రానుంది బిఆర్ఎస్ ప్రభుత్వమే రాగానే రైతు బందును కోనసాగించుకుందామన్నారు. అధికారంలోకి రావడం ఖాయం రైతుబందను యదావిదిగా కోనసాగిస్తామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమం కోసమే పనిచేశామని, గత ఎన్నికల్లో మహి ఇచ్చామని, మాస్టర్ ప్లాన్‌ను తయారు చేసి భూములను అమ్ముకునేందుకు వీలుగా 111జీఓను శాశ్వతంగా తీసిస్తామన్నారు. చేవెళ్ల పరిసరా ప్రాంతాల్లో అనేక కంపనీలను ఏర్పాటు చేశామన్నారు. శంకర్‌పల్లి మండలంలో రైల్వే కోచ్‌ను ఏర్పాటు చేశామన్నారు. రంగారెడ్డి జిల్లాకు రావాల్సి న నీరును మందుగా చేవెళ్లకు వస్తాయని, ప్రజలకు పెన్షన్‌లను 5000వేలకు పెంచుతామన్నారు. రైతు బందుతో నీధులను వృదా చేస్తున్నాడని, కాంగ్రేస్ నేతలు ప్రకటిస్తున్నారని, రైతు బందు ఉండాలంటే చేవెళ్లలో యాదయ్యను గెలిపించాలన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్ రావాలంటే యాదయ్య తప్పకుండా గెలిపించాలన్నారు. చేవెళ్లలో ఏ పార్టీ గెలిస్తే అదే పార్టీ రాష్ట్రంలో అదికారంలోకి వస్తుందన్నారు. రైతులకు మెలు జరిగేందుకు ధరణీతో భూములు భద్రంగా ఉంచామన్నారు. రైతులపై అధికారం రైతుల బోటన వెలుకు ఇచ్చామన్నారు. కాంగ్రేస్ వస్తే ధరణీ తీస్తే రైతుల ఆగమైతామరు. కాంగ్రేస్ నాయకుల మాటలు నమ్మకుండా అలోచించి ఓటు వేయాలన్నారు. ధరణీ తీసేస్తే దళారీల రాజ్యం వసుంద్దన్నారు. రైతులకు 24 గంటలు విద్యుత్‌ను అందించి రైతు ప్రభుత్వంగా మారిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అదికారంలోకి రాగానే అసేన్డ్ భూములకు పట్టాలను అందిస్తామన్నారు. చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్ది కాలే యాదయ్య విచిత్రమైన మనిషి యాదయ్య పని కోసం పట్టుపట్టే మణిషిఅన్నారు. కాలే యాదయ్య నాకు చాలా దగ్గరి మనిషి అని, అయన అడిగితే ఏది కాదనకుండా చేస్తామన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో కాలే యాదయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కాలే యాదయ్య చీమకు..దోమకు కూడ హాని చేసే మనిషి కాదని, మంచి మంచి మనసున్న కాలే యాదయ్య గురించి మీ అందిరికి తెలుసని, ఇతర పార్టీల నాయకులు ఎలాంటి వారో అలోచించాలన్నారు. నగరానికి చేరువలో గల చేవెళ్లలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉంటాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తేనే అభివృద్ది సాద్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపి రంజీత్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనితారెడ్డి, చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి, జడ్‌పిటిసి మర్పల్లిమాలతీ, మండల పార్టీ అద్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ తదితరులు పాల్గోన్నారు.

# బిజెపికి ఓటు వేస్తే బిసి అభ్యర్థి సిఎం

## హుజురాబాద్ ప్రజలు ఉపఎన్నికలో ట్రైలర్ చూపారు
## జమ్మికుంట సభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



సోమవారం జమ్మికుంటలో నిర్వహించిన విజయసంకల్ప సభలో మాట్లాడుతున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రేపు జరగబోయే శాసన సభ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకమైనవని, కుటుంబ పాలనకు, ప్రజాస్వామ్యానికి మధ్య జరుగుతున్న ప్రతిష్టాత్మక ఎన్నికలని, బిఆర్ఎస్, కాంగ్రెస్‌కు ఓటు వేస్తే వారి కుటుంబాలలోని వ్యక్తులు సిఎంలు, పిఎంలు అవుతారని, భారతీయ జనతా పార్టీకి ఓటు వేస్తే బిసి అభ్యర్థి ముఖ్యమంత్రి అవుతాడని, బిసి సమాజం బిజెపికి పట్టంకట్టాలని, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పిలుపునిచ్చారు. సోమవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాల మైదానంలో జరిగిన సకలజనుల విజయసంకల్ప సభకు హోం మంత్రి అమిత్‌షా ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఆశేశంగా తరలివచ్చిన ప్రజలనుద్దేశించి అమిత్‌షా మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే అమ్ముడుపోయే పార్టీఅని, అది తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీకి బి టీంల కాపాడుతుందని హోం మంత్రి అమిత్‌షా తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే.. బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసినట్లేనని, ఆ రెండు పార్టీలకు చెక్ పెట్టి బిజెపిని గెలిపించాలని అమిత్‌షా కోరారు. కేసిఆర్ ప్రభుత్వం కుటుంబపాలనకే పరిమితమైందని, రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతున్నదని అమిత్‌షా దుయ్యబట్టారు. రేపు రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమని, కేసిఆర్ 10 సంవత్సరాల పాలనపై జరిగిన అవినీతిని విచారణ జరిపించి, బాధ్యులను చట్టపరంగా శిక్షిస్తామన్నారు.

హుజురాబాద్ నియోజకవర్గంలో 2021 ఉప ఎన్నికలో హుజురాబాద్ ప్రజలు కేసిఆర్‌కు ట్రైలర్ మాత్రమే చూపించారని, ఈ నెల 30న జరగుతున్న అసెంబ్లీ ఎన్నికలలో పూర్తిగా సినిమా చూపిస్తారని అమిత్ షా బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పుడు జరిగే ఎన్నికలు ఆశామాషి ఎన్నికలు కాదని ఆయన అన్నారు. అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే అభివృద్ధి ప్రగతిపథంలో నడుస్తుందని, అమిత్‌షా అన్నారు. రేపు 2024లో జరగబోయే ఎన్నికలలో మరోసారి మోడిని ప్రధానిగా చేసుకుందామని అమిత్‌షా ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణలో బిజెపి పార్టీ అధికారంలోకి రాగానే, బిసిని సిఎంను చేస్తాం.. ఎస్సి వర్గీకరణ చేపడతాం.. పెట్రోల్, డిజీల్ ధరలపై వ్యాట్ తగ్గిస్తాం అంటూ అమిత్‌షా ప్రజలకు భరోసా ఇచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ముస్లింలకు ఇస్తున్న 4శాతం రిజర్వేషన్లను రద్దు చేసి, ఓబిసి, ఎస్సి, ఎస్టిలకు పంచుతామని అమిత్‌షా అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఈటల రాజేందర్ బలమైన నాయకుడని, ఆయన గెలిపించవల్సిన బాధ్యత మీ అందరిపై ఉందన్నారు. రేపు జరగుతున్న ఎన్నికలు తెలంగాణ భవిష్యత్తుకు జరుగుతున్న ఎన్నికలని, కేసిఆర్ సర్కార్ అవినీతిలో కూరుకుపోయిందన్నారు. కేసిఆర్ భూకబ్జాల కారును గ్యారేజీకి పంపిస్తామని అమిత్‌షా తీవ్రంగా దుయ్యబట్టారు.

# కాంగ్రెస్‌వి జూటా గ్యారంటీలు

## అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ
## కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం అంతా ఒక్కటే
## బిజెపి అధికారంలోకి రాగానే పెట్రోల్, డిజిల్ ధరలు తగ్గిస్తాం



ఇబ్రహీంపట్నంలో బిజెపి నిర్వహించిన రోడ్ షోలో మాట్లాడుతున్న అసోం సిఎం హిమంత బిశ్వశర్మ

**ఇబ్రహీంపట్నం, నవంబరు 27, ప్రభాతవార్త:** కర్ణాటకలో కాంగ్రెస్ ప్రకటించిన ఒక్క గ్యారంటీ కూడ సరిగ్గ అమలు చేయడంలేదని ఇక తెలంగాణలో ఎలా అమలు చేసార్తని.. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీలన్ని జూటా గ్యారంటీలని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో బిజెపి భారీ రోడ్ షో నిర్వహించింది. ఈ రోడ్ షోలో భాగంగా బిజెపి అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్‌ను గెలిపించాలని అస్సాం రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ, మహారాష్ట్ర అర్ని ఎమ్మెల్యే, ఇబ్రహీంపట్నం అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జి దుర్వే సందీప్ ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ప్రజలనుద్దేశించి అస్సాం రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ మాట్లాడుతూ... తెలంగాణలో బిజెపి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేసారు. హైదరాబద్ నుండి 3వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆసోంలో పెట్రోల్ రూ.97 ఉందని తెలంగాణలో మాత్రం అదే పిట్రోల్ రూ.110 ఉందని అపైన రూ.13 కెసిఆర్ ట్యాక్స్ అని..ఆ డబ్బంత కెసిఆర్ జోబులోకి పోతున్నాయని ఆరోపించారు. తెలంగాణ వచ్చిన తరువాత దళితున్నే ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేసారని విమర్శించారు. తెలంగాణలో బిజెపి ప్రభుత్వం వస్తుందని బిసి ముఖ్యమంత్రి అవుతారని పేర్కొన్నారు.కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలన్ని ఒక్కటేనని.. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎంఐఎంకే జిందాబాద్ కోడుతున్నాయని ఆరోపించారు. కెసిఆర్ ఇస్తున్న రూ.2100 వరి ధాన్యం మద్ధతు ధరను బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత వరి ధాన్యం మద్దతు ధరను రూ.3100 మద్దతు ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ మాట్లాడుతూ...కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు దొంగలేనని అన్నారు.

# ఖమ్మంలో రూ.9.5 కోట్లు స్వాధీనం

**ఖమ్మం క్రైం, ప్రభాతవార్త:** ఎన్నికల వేళ నోట్ల కట్టలు పట్టుబడుతున్న వరుస ఘటనలకు ఖమ్మం వేదికగా మారుతోంది. ఇటీవల హైదరాబాద్‌లో పట్టుబడిన ఆరున్నర కోట్లు జిల్లాకు చెందిన నేతవే కాగా తాజాగా ఖమ్మంలో మరో 9.5 కోట్లను పోలీసులు స్వాధీనం చేసుకోవడం చర్చనీయాంశమయింది. ఐటీ, ఎలక్షన్ కమిషన్, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు జరిపిన విస్తృత తనిఖీల్లో పాలేరు నియోజకవర్గంలో రెండు ఇళ్లలో రహస్యంగా దాచిన 9.5 కోట్లు పట్టుబడ్డాయి. ఖమ్మం రూరల్ మండలంలోని శ్రీరాంనగర్‌లో 3.5 కోట్లు పోలీసులు స్వాధీనం చేసుకోగా, ముత్తగూడెం గ్రామంలో మరో రూ.6కోట్లు పట్టుబడ్డాయి. ఈ నగదు ప్రతిపక్ష పార్టీకి చెందిన నేతకు చెందినవిగా ప్రచారం జరుగుతుంది. కాగా ఎన్నికలకు మూడు రోజుల ముందు నుండే ప్రధాన పార్టీలు ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసే ప్రక్రియ పూర్తి చేసిన అనంతరం కూడా రూ.కోట్లలో డబ్బు నిల్వలు బయటపడుతుండడం సంచలనం రేపుతోంది.

# ఎన్నికల హామీలపై అభ్యర్థుల ప్రమాణాలు

## సొంతంగా మేనిఫెస్టోల విడుదల

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** ఈనెల 30న జరుగనున్న తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఓటర్లను నమ్మించేందుకు ప్రత్యేకంగా ఎన్నికల ప్రణాళికలు విడుదల చేస్తున్నారు. అంతేకాక బాండ్ పేపర్లపై సంతకాలు చేసి దేవాలయాల్లో ప్రజల సమక్షంలో ప్రమాణాలు చేస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలతో పాటు స్వతంత్రులు కూడా ఈ పద్ధతినే పాటిస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ నుంచి మధిర నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ఎన్నికల తరువాత అమలు చేస్తానని 100 రూపాయల బాండ్ పేపర్‌పై రాసి నియోజకవర్గంలోని బోనకల్ మండలం చొప్పికట్లపాలెం గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో ఓటర్ల ఎదుట ప్రమాణం చేశారు. అదే విధంగా జగిత్యాల నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న టి..జీవన్ రెడ్డి కూడా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గెలిచిన తరువాత అమలు చేస్తానని బాండ్ పేపర్‌పై రాసి సంతకం చేసి దేవాలయంలో ప్రమాణం చేశారు. సూర్యాపేట నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సంకినేని వెంకటేశ్వరరావు 50 రూపాయల బాండ్ పేపర్‌పై తానిచ్చిన హామీలను రాసి వాటిని అమలు చేస్తానని దైవ సాక్షిగా ప్రమాణం చేశారు. మరికొన్ని నియోజకవర్గాలలో కూడా అభ్యర్థులు ప్రమాణం చేశారు. ఇక ఎన్నికల ప్రణాళికల విషయానికి వస్తే కామారెడ్డి నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెంకటరమణా రెడ్డి సొంతంగా మేనిఫెస్టోను రూపొందించారు.

# పెన్షనర్ల జెఎసి ప్రకటనతో మాకు సంబంధం లేదు

## రాష్ట ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం

**హైదరాబాద్, నవంబరు 27,ప్రభాతవార్త:** పెన్షనర్ల జేఏసీ పేరిట ఇటీవల పలు దినపత్రికలో కాంగ్రెస్ పార్టీకి మద్దతిస్తున్నట్లు వచ్చిన ప్రకటనతో పెన్షనర్ల కోఆర్డీనేషన్ కమిటీకి ఎలాంటి సంబంధం లేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.దామోదర్‌రెడ్డి, సెక్రటరీ జనరల్ సి.చంద్ర శేఖర్ సోమవారం ఒప్రకటనలో తెలిపారు. తమతోపాటు మరో పదిపెన్షనర్ సంఘాలు అనుబంధ కోఆర్డీనేషన్ కమిటీ ఏర్పడ్డాయని దీనికి భిన్నంగా ఏమాత్రం ఉనికి లేని సభ్యత్యం లేని కొంతమంది వ్యక్తులు పెన్షనర్ల అందరి పక్షాన ఒకపార్టీకి అనుకూలంగా ప్రకటన ఇవ్వడాన్ని ఖండిస్తున్నామన్నారు.

# కెసిఆర్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం ఖాయం

## మంత్రి మహేందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

**కొడంగల్, నవంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణా రాష్ట్రంలో ఈసారి ఎన్నికల్లో ఘన విజయంతో సీఎం కేసీఆర్ ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని రాష్ట్ర సమాచార, పౌరసంభంధాలు గనులు భూగర్బ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతు రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని,సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో పట్ల ప్రజలకు నమ్మకం కలిగిందన్నారు.కోస్గిలో నిర్వహించిన ప్రియాంక గాంధీ సభ అట్టర్ ప్లాప్ అయ్యిందన్నారు.సభకు స్పందన లేదని,తాండూర్,పర్గి, నారాయణ పేట్‌లతోపాటు పక్క రాష్ట్రం కర్నాటక నుంచి జనాలను తీసుకువచ్చారని అన్నారు. తెలంగాణాలో కాంగ్రేస్ ప్రకటించిన 6 గ్యారెంటీలను ప్రజలు నమ్మే పరిస్దితిలో లేరని,రాష్ట్రంలో కాంగ్రేస్ వచ్చేలేదని తేల్చి చెప్పారు.కొడంగల్‌లో కాంగ్రేస్ పార్టీ ఓటమి భయం పట్టుకుందని ,ఓటమి ఖాయం కావడంతో దాడులకు పాల్పడుతున్నదని ఆరోపించారు. హైద్రాబాద్ మాజీ మేయర్ బాబా ఫసియోద్దిన్‌పై కాంగ్రేస్ నాయకులు దాడులకు పాల్ప డడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదని హితవు చెప్పారు. నరేందంర్‌రెడ్డికి ప్రజలో మంచి ఆదరణ లభిస్తున్నదని, రెండవ సారి ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమని జోస్యం చెప్పారు. సమావేశంలో బీఆర్ ఎస్ నాయకులు మధుసుదన్‌యాదవ్, కరాటే రాజు,రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# డ్రామాలు ఆడుతోన్న కాంగ్రెస్, బిఆర్ఎస్

## ఈ విషయం ప్రజలకు అర్థమైంది
## కెసిఆర్‌ను గెలిపించేందుకు కాంగ్రెస్ అభ్యర్థిగా
## చివరి నిమిషంలో బరిలోకి రేవంత్‌రెడ్డి:
## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శ

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ భవిష్యత్తును నిర్ణయించే అవకాశం ఇది, కానీ కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు కలిసి డ్రామాలు ఆడుతూ ప్రజలను నష్టపరుస్తున్నాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. రెండు పార్టీల పాలన చూసి తెలంగాణ ప్రజలు ఎలాంటి పొరపాటు లేకుండా ఓటు వినియోగించుకోవాలన్నారు. గత పది సంవత్సరాలుగా మోడి ప్రభుత్వం ఆదర్శంతమైన నీతివంతమైనా పాలనా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అందిస్తుంది ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఓటు వేయాలన్నారు. ఊడు పార్టీల పాలనను బేరీజు వేసుకుని తెలంగాణ భవిష్యత్తుకు, భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే నిర్ణయం తీసుకోవాల్సి ంది కోరుతున్నారన్నారు. ఏ మాత్రం పొరపాటు జరిగినా, ఏ మాత్రం నష్టం జరిగినా, తెలంగాణ భవిష్యత్తు అంధకారంలో పడుతుందన్నారు. వీళ్లిస్తున్న ఏ గ్యారంటీలను కూడా అమలు చేయలేరన్నారు. మోసపూరితమైన వాగ్దానాలు చెప్పి డ్రామాలు ఆడుతున్నాయన్నారు. బిజెపి గెలవకుండా ఉండేందుకు మజ్లీస్ మద్యవర్తిత్వంతో ఈ రెండు పార్టీలు కుట్ర చేస్తున్నాయన్నారు. మోడిని అడ్డుకోవడమే వారి లక్ష్యం అన్నారు. ప్రజలు ఈరెండు పార్టీల నిజస్వరూపాన్ని గమనించి నిష్పక్షికంగా మోడి చేస్తున్న పరిపాలనను గుర్తించాలన్నారు. క్షేత్రస్థాయిలో మార్పు స్పష్టంగా కనబడుతోందని, మోడి గజ్వేల్, కామారెడ్డి సభల్లో ప్రసంగించారన్నారు. అవినీతి, కుటుంబ రాజకీయాలను తెరదించాలంటే కెసిఆర్‌ను ఓడించాలన్నారు. దీనికి అద్భుతమైన స్పందన వస్తుందన్నారు. యువతలో మంచి ఆదరణ ఉందన్నారు. కెసిఆర్ గెలిచే ప్రసక్తే లేదన్నారు. కెసిఆర్, గజ్వేల్, కామారెడ్డి రెండు చోట్ల ఓడిపోతున్నాడన్నారు. మా బిజెపి అభ్యర్థులు రెండు చోట్ల మంచి మెజారిటీతో గెలవబోతున్నారన్నారు. కెసిఆర్‌ను గెలిపిచేందుకు కాంగ్రెస్ అభ్యర్థిగా రేవంత్‌రెడ్డి చివరి నిమిషంలో బరిలో దిగాడన్నారు. నామినేషన్ పర్వం నుంచి నిన్నటి నిర్మల్ సభ వరకూ చూస్తే బిజెపిపై ఎంత దుష్ప్రచారం చేస్తున్నా, అన్ని వర్గాలు బిజెపితోనే ఉన్నాయనేది స్పష్టమవుతుందన్నారు. 30వ తేదిన జరిగే పోలింగ్‌లో బిజెపి ప్రజలు బ్రహ్మరథం పడతారన్నారు. ఈ అవినీతి పార్టీలు, కుటుంబ పార్టీలు తెరవెనుక ఎన్నికుట్రలు పన్నుతున్నా, వీటిని ప్రజలు అర్థం చేసుకుంటున్నారన్నారు. పదేళ్లకు ముందు కాంగ్రెస్ పార్టీ ఏం చేసింది, పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ ఏం చేసిందో చర్చించకుండా, డబ్బులు, మద్యం పంచడం, అమలు కానీ హామీలివ్వడం ద్వారా గెలుద్దాం అనుకుంటున్నారు. మా మేనిఫెస్టోలో తెలంగాణ సమగ్రాభివృద్ధికి సంబంధించిన వాస్తవ, చేయగలిగే అంశాలను మాత్రమే ప్రస్తావించాం అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, వీళ్ల తోకపార్టీ మజ్లీస్ కలిసి బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిక్లరేషన్ చూస్తే కెసిఆర్ ఉపన్యాసాలు చూస్తే ఈరెండు పార్టీలు ఓట్ల కోసం ఏమేం చేస్తున్నాయో అర్థమవుతుందన్నారు. ఒక్క కెసిఆర్ కాదు, వంద మంది రాహుల్‌గాంధీలు వెయ్యిమంది ఓవైసలు వచ్చినా 2024లో మోడి ప్రధాని కాకుండా ఆపలేరు అన్నారు.

# 'రైతుబంధు' ఆపాలని ఎక్కడా చెప్పలేదు

## టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, నవంబరు 26,ప్రభాతవార్త:** హరీష్‌రావు మైండ్ బ్లాక్‌అయింది. కెటిఆర్ ఏమో అవగాహన లేకుండా 29 దీక్షా దివస్ చేస్తా అంటూ ప్రకటనలు చేస్తున్నారు రైతుబంధు ఆపాలని మేం ఎక్కడ ఎవరిని పేర్కొనలేదు అని టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరజంన్ అన్నారు. రైతుబంధకు అనుమతి ఇస్తూ నిబంధనలు విధించింది ఎన్నికల ప్రచారంలో వాడుకోవద్దని హరీష్‌రావు మైండ్‌బ్లాక్ అయి దానిని ఎన్నికల అస్త్రంగా వాడుకోబోయాడు ఈ విడియోను ఎన్నికల కమీషన్‌సిఈవోకు తెలిపాం బిఆర్ఎస్ ఫేక్ ప్రచారం చేస్తున్నది మేము ఆ లెటర్‌పై సైబర్ క్రైంకి పిర్యాదు చేస్తాం. రైతుబంధుపై హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలు మేం ఖండిస్తున్నాం. రేపు సాయంత్రం 5నుంచి నిశ్శబ్దం మీరు దీక్షా దివస్ ఎలా చేస్తారు అని ప్రశ్నించారు. కెసిఆర్ ఇటీవల వ్యాఖ్యలు రాబోయే ఎన్నికల ఫలితాలను సూచిస్తున్నాయి. మా హామిలకు కాంగ్రెస్ అదిష్ఠానం బాధ్యత వహిస్తుందని ఖర్గే తెలిపారు.

రేవంత్‌రెడ్డి రైతువ్యతిరేకంగా లేఖరాయడు : మహేష్‌కుమార్‌గౌడ్

రైతుబంధు ఆపాలని ఎన్నికల కమీషన్ తీసుకున్న నిర్ణయాన్ని బిఆర్ఎస్ తప్పుడు ప్రచారంతో తనకు లబ్దికలిగేలా చేసుకుంటున్నదని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. గాంధీభవన్‌లో మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి రైతులకు వ్యతిరేకంగా లేఖలు రాయడు. రేవంత్ పేరుతో ఫేక్‌లెటర్ సృష్టించి ప్రచారంచేస్తున్నారు. రైతుబంధుకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదు. మేం అక్టోబర్‌లో ఇవ్వాలని కోరాం. బిజెపి బిఆర్ఎస్ రైతుబంధుపై ఆడుతున్న నాటకం. రైతేరాజు కాంగ్రెస్ నినాదం అని ఆయన గుర్తుచేశారు. మేం అధికారంలోకి రాగానే 15వవేల రూపాయలు ఇస్తాం

**రైతుబంధును పోలింగ్‌తో ముడిపెట్టారు : టిపిసిసి అధికార ప్రతినిధి**

రైతుబంధును పోలింగ్‌కి ముడిపెడుతు మాట్లాడటంతో ఎన్నికల సంఘం సూమోటోగా తీసుకొని ఆపి వేసిందని టిపిసిసి అధికార ప్రతినిధి రామచంద్రారెడ్డి తెలిపారు. రైతుబంధు ఆగిపోవడానికి కాంగ్రెస్‌కు ఏలాంటి సంబంధంలేదని తెలిపారు.

# తెలంగాణ నిజాం నవాబ్ కెసిఆర్

## కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మెజారిటీ..
## సిఎం అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి
## సిడబ్ల్యుసి సభ్యుడు, కేంద్ర మాజీమంత్రి జైరామ్ రమేష్



మీడియాతో మాట్లాడుతున్న సిడబ్ల్యుసి సభ్యుడు కేంద్ర మాజీమంత్రి జైరామ్‌రమేష్

**వికారాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణను గతంలో ఏడుగురు నవాబులు పాలించారని, ఇప్పుడు 8వ నిజాం నవాబుగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యూసీ మెంబర్, కేంద్ర మాజీ మంత్రి జైరామ్ రమేష్ విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్ పట్టణంలో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ నివాసంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో నవాబులు హైదరాబాద్ ౦ గడిగా చేసుకుని పాలిస్తే.. ఇప్పుడు కేసీఆర్ గద్వాల్ లో ఫామ్ హౌస్ ౦ గడిగ మలుచుకుని నవాబు పాలన సాగిస్తున్నారని అన్నారు. నవంబర్ 30 తర్వాత కేసీఆర్ గడి కూలిపోతుందని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని, దాదాపు 60 సీట్లకు పైబడి తెలంగాణలో తమ అభ్యర్థులు గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇతర పార్టీల అవసరం లేకుండా సంపూర్ణ మెజారిటీతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం నాలుగు చక్రాల వాహనంపై ఊరేగుతున్నారని, ఎన్నికల్లో ఒక్కొక్క చక్రం ఊడి బీఆర్ఎస్ పార్టీ కూలుతుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, హరీష్‌రావు, కేటీఆర్, కవితలతో కలిసి వాహన ఏర్పాటు చేశారని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కాలేశ్వరం ప్రాజెక్టులో అంతులేని అవినీతి జరిగిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపిస్తామని పేర్కొన్నారు. కల్వకుంట్ల కుటుంబం అవినీతి కుంభకోణంలో జైలుకు వెళ్లడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపొందిన తర్వాత ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు శాశ్వత అభివృద్ధి పథకాలను చేపట్టినట్లు గుర్తు చేశారు. క్యాలెండర్ లో పొందుపరిచిన విధంగా విడతల వారీగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ శాఖ మినహా ఏ శాఖలో ఇప్పటివరకు కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని ఆయన విమర్శించారు. విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కిషన్ నాయక్, రత్నారెడ్డి, నర్సింహులు, రాజశేఖర్ రెడ్డి జాఫర్, మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# హరిహరక్షేత్రంలో వైభవోపేతంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**-దీపాలతో అలరారిన హరిహరక్షేత్రం..**

**ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని హరిహర క్షేత్ర ఆలయం ఆధ్యాత్మికతను సంతరించుకుంది..కార్తీక పౌర్ణమికి తోడు సోమవారం కావడంతో తెల్లవారుజామునుంచే భక్తులు శివాలయాలకు భక్తులు పోటెత్తారు..పట్టణంలోని హరిహర క్షేత్రంతోపాటు పాతశివాలయం, మార్కెట్ శివాలయం, ఎమ్మార్వో ఆఫీస్ సమీపంలోని విజయ విఘ్నేశ్వర ఆలయం భక్తులతోపాటు అయ్యప్ప







మాలదారులతో కిటకిటలాడాయి. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని భక్తులు తెల్లవారుజామునే ఆలయాలకు చేరుకుని దీపాలను వెలిగించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. అంతే కాకుండా హరిహర క్షేత్ర ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దీపోత్సవ వేడుకల్లో ఇల్లెందు డీఎస్పీ సతీమణి పాల్గొని దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలను చేశారు. ఈ పూజల్లో ఆలయ ఛైర్మెన్ లోథ్ కృష్ణ పాల్గొని పూజాకార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మెన్ కృష్ణ మాట్లాడుతూ కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు కార్తీక దీపోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. తెల్లవారుజామునుంచే ఆలయానికి భక్తులు పోటెత్తారని ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను చేశామన్నారు. ఈ కార్తీక దీపోత్సవ వేడుకలకు డీఎస్పీ సతీమణి రావడం సంతోషకరమన్నారు. హరిహర క్షేత్రంలో కొలువుదీరిన శివుడికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలను నిర్వహించారు. భక్తులు సైతం ప్రత్యేక పూజాకార్యక్రమాల్లో పాల్గొని శివయ్యకు పూజలు చేశారు.

# అవినీతిపరులను జైలుకు పంపుతాం

**- కెసిఆర్ ప్రభుత్వాన్ని విసిరిపారేయడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారు- డిసెంబరు 3తర్వాత కనపడదు**

**-బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే -మానుకోట సభలో మోడి**

ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్

కెసిఆర్ ప్రభుత్వంను ప్రజలు ఏ మాత్రం భరించే స్థితిలో లేరని ఈ ప్రభుత్వంను విసిరి పారేయడానికి సిద్దంగా ఉన్నారని డిసెంబరు 3తర్వాత ఈ ప్రభుత్వం కనపడదని ప్రదాని నరేంద్ర మోడి అన్నారు.సోమవారం మానుకోట జిల్లా కేంద్రంలో జరిగిన బహిరంగ సభలో ప్రదాని మాట్లాడుతూ తెలంగాణాను కాంగ్రెస్ బిఆర్ఎస్ కూడబలుకొని నాశం చేశారని తెలంగాణ ప్రజలు ఒకరోగాన్ని తగ్గించుకోవడం కోసం మరోరోగాన్ని తెచ్చుకోరని ఇది తెలంగాణ ప్రజల్లో కన్పిస్తుందని అందుకే ఈసారి ప్రజలు తెలంగాణాలో బిజెపి ప్రభుత్వ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నారని నాకు నమ్మకం కూడా ఉందని అన్నారు.బిజెపి అదికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం బిసి సియంను చేస్తామని అదేవిదంగా అన్నివర్గాలకు అన్నిప్రాంతాలకు మంత్రి వర్గంలో ప్రదాన్యత ఇస్తామని తెలిపారు. మెదటి సారి తెలంగాణాలో బిజెపి ప్రభుత్వం రాబోతుందని అన్నారు.అవినీతి చేసిన బిఆర్ఎస్ నేతలను జైలుకు పంపడం ఖామని అయితే





తెంలగాణాలో బిజెపి ప్రభుత్వం వచ్చినవెంటనే కెసిఆర్ కుటంబంను ఇరిగేషన్ కుంభకోణంలో భూమాఫీయాలో ఎడ్యూకేషన్‌లో పేపర్‌లీకులో అవినీతి చేసినవారందని విడిచిపెట్టమని అందుకు ప్రజలు బిజెపికి పట్టం కట్టాలని కోరారు.బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని ఈరెండు పార్టీలు మతరాజకీయాలు చేస్తూ అవినీతికి పాల్పడూతూ శాంతి భద్రతలను నాశనం చేస్తున్నాయి. ఈ రెండు పార్టీలపట్ల ప్రజలు జాగురతతో ఉండాలని కోరారు.ఈరెండు పార్టీలు దళితులను బిసిలనుమోసం చేశారనిఅన్నారు. బిజెపి వనజాతి గౌరవం కోసం .స్వాతంత్రసమరయోదుల కోసం రాంజీ,గోండు కొమరం బీమ్‌ల మ్యూజియంలను హైదరాబాద్‌లో తయారు అవుతందని సమ్మక్క సారలమ్మమేడారం జాతరను ప్రపంచ వ్యాప్తంగా వ్యాప్తి చెందడం కోసం ములుగులో గిరిజన యూనివర్శిటికి సమ్మక్క సారలమ్మ పేరును ఏర్పాటు చేశానని తెలిపారు. మాదిగ సముదాయం పట్ల అన్యాయం జరిగిందని దీనిని తాముగుర్తించామని అందుకే ప్రభుత్వం ఒక కమిటినీ ఏర్పాచేసిందని దీనిపై సుప్రీంకోర్టులో న్యాయపరమైన ప్రక్రియ పడుస్తుందని సామాజిక న్యాయంబిజెపితోనే సాద్యమన్నారు.సన్న చిన్నకారు రైతులకు నేరుగా తమ ప్రభుత్వం వారిఖాతాలోనే జమచేస్తుందన్నారు.పెట్రోలు డిజిల్ అహారదరలు పెరగినా ప్రజలమేలుకోసం తమ ప్రభుత్వం దరలను తగ్గించిందని యూరియాకుసంబందించి కూడా 300వందలు తగ్గించామన్నారు.కాని రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యాట్ తగ్గించలేదని దీన్ని బట్టె అర్దంచేసుకోచ్చు.ఈ ప్రభుత్వానికి ప్రజలపై ఏలాంటి ప్రేమ ఉందో అర్దం చేసుకోచ్చు. నీళ్ల ,నిదులు ,నియామకాల విషయంలో మోసం చేసిందని అందుకే తెలంగాణ ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్‌ను ఇవ్వాలని అప్పుడే న్యాయం జరుతుందని అబివృద్ది జరుతుంది పెట్టుబడులు వస్తాయి గ్రామాలు పట్టణాలు అబివృద్దిచెందుతాయి.అదునిక మౌళిక వసతులు కల్పించబడుతాయి. మోసపోతే గోసపడుతరు. తెలంగాణ ప్రజలు ఈసారి బిజెపిని గెలిపించడం కోసం సిద్దంగా ఉన్నారనే దీమాను వ్యక్తం చేశారు,మానుకోటలో బిజెపి అభ్యర్దులను బారి మెజార్టీతో గెలిపించాలని కోరారు మోడి మాట్లాడటానికి ముందు మహబూబాబాద్ ఎమ్మెల్యేఅభ్యర్ది హుస్సేన్‌నాయక్ మాట్లాడారు.ఈ సభకు ప్రజలు బారిగా తరలిరావడంతో బిజెపి నేతల్లో అనందం కన్పించింది.

## పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్



పినపాక, నవంబర్ 27, ప్రభాతవార్త

ఏడూళ్ల బయ్యారం పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ మల్లారం గ్రామంలో సోమవారం నిర్వహించారు. ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ ఫ్లాగ్‌మార్చ్ కార్యక్రమం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నిర్వహిస్తూ ప్రజలకు ఎన్నికల అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఎన్నికల శాంతియుతంగా జరిగే విధంగా మండలంలోని ప్రజలు అందరూ అధికారులకు సహకరించాలని కోరారు. ప్రజలకు యువత ఎన్నికలపై అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా మద్యం దుకాణాల్లో (బెల్ట్‌షాపు) నిర్వాహకులు అమ్మకాలు నిషేధం కాబట్టి అమ్మకాలు నిర్వహించ రాదని, ఎవరైనా అతిక్రమించి మద్యం అమ్మకాలు నిర్వహించినట్టయితే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఓటర్లు తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు.

## టపాసులు పేలి యువకుడికి గాయాలు

పినపాక, నవంబర్ 27, ప్రభాతవార్త

దీపావళి టపాసులు పేలి ఒక యువకుడు గాయాల పాలైన ఘటన సోమవారం జరిగింది. స్థానికులు, కుటుంబీలకులు తెలిపిన వివరాల ప్రకారం గడ్డంపల్లి గ్రామానికి చెందిన కొమరం వినయ్ దీపావలికి తీసుకొచ్చిన టపాసులు మిగిలి ఉండగా వాటిని కాల్చే క్రమంలో చేతిలో బాంబు పేలడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు మణుగూరు ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించినట్లు తెలిపారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

కరకగూడెం,ప్రభాతవార్త:



కార్తీక పౌర్ణమి సందర్బంగా కరకగూడెం మండలంలోని రాళ్లవాగు పెద్దమ్మతల్లి ఆలయం, సమ్మక్క, సారలమ్మ గట్టువద్ద సోమవారం ఉదయం నుంచే మహిళలు కార్తీకపౌర్ణమి వేడుకలను భక్తీ శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు ఈ సందర్బంగా తులసి చెట్టుకు చెరుకుఆకులు, బంతిపూలు, మామిడి ఆకులతో అందంగా అలంక రించారు. దీపారాదన చేశారు. సమ్మక్క, సారలమ్మ ఆలయం వద్ద జాతర నిర్వహించారు..

# తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది: మురళీనాయక్

మహబూబాబాద్,నవంబర్27,(ప్రభాతవార్త) రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని తద్వారా పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని మహబూబాబాద్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్ అన్నారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని 29వ వార్డులో సిపిఐ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించగా కాలనీవాసులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీకి వస్తున్న ఆధరణ చూస్తుంటే సంతోషంగా ఉందని ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరుగ్యారెంటీలను వెంటనే అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. హరీష్‌రావు చేసిన వాఖ్యలతో రైతులకు అన్యాయం జరిగిందని రైతుబంధు రాకుండా చేశారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి మీకు ఎప్పుడూ అందుబాటులో ఉండే మీ బిడ్డను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఉమామురళినాయక్, కాంగ్రెస్, సిపిఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## అన్న గెలుపునకు మొక్కులు చెల్లించిన చెల్లె



కురవి,నవంబర్27,(ప్రభాతవార్త) మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ భారీ మెజార్టీతో గెలువాలని అతని సోదరి, కాంగ్రెస్ నాయకురాలు లకావత్ పద్మ కాంగ్రెస్ నాయకురాళ్లతో కలసి కార్తీకపౌర్ణమి సందర్భంగా సోమవారం కందికొండ గుట్టపై మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో, మహబూబాబాద్ నియోజకవర్గంలో అధికారంలోకి రావాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ప్రజలకు కార్తీకమాస శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత వచ్చే కార్తీక పౌర్ణమి నాడు వచ్చి మొక్కు చెల్లించుకుంటానని తెలిపారు. కందికొండ నర్సింహస్వామి కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం అని అన్నారు. ఆమె వెంట మాజీ వార్డు కౌన్సిలర్ లక్ష్మి, దేవి ఇతర నాయకురాళ్లు ఉన్నారు.

# మండలంలో కన్నుల పండువగా కార్తీక దీపోత్సవం

గార్ల, నవంబర్27 (ప్రభాతవార్త) మండల పరిధి మర్రిగూడెం, పుల్లూరు శివాలయాల్లో, మండల కేంద్రంలోని శ్రీభవానీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఆదివారం సాయంత్రం, సోమవారం తెల్లవారుజాము నుండి మహిళలు భక్తిశ్రద్ధలతో కన్నుల పండువగా కార్తీక దీపోత్సవం నిర్వహించారు. కార్తీమాసోత్సవాలలో భాగంగా కార్తిక మాసంలోని కార్తికపౌర్ణమి శివుడికి ఎంతో ఇష్టమైన రోజు సోమవారం రావడంతో తెల్లవారు జామునే మండలంలో శివుని ఆలయాలు భక్తులతో కిటకిలాడాయి. మహిళలు తెల్లవారు జామునే తలంటు స్నానాలు ఆచరించి మండల కేంద్రం, మర్రిగూడెం శ్రీభవాని సమేత రామలింగేశ్వర స్వామి, శ్రీదుర్గా రామలింగేశ్వర స్వామి ఆలయంలో పరమేశ్వరున్ని దర్శించుకున్నారు. గార్ల, మర్రిగూడెం, పుల్లూరు శివుని ఆలయంలో ఆలయ అర్చకులు పార్వతీ పరమేశ్వరుడిని పూలమాలలు, పట్టు వస్త్రాలతో వైభవంగా అలంకరించి గోత్రనామార్చాన, రుద్రాభిషేకాలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక భవానిసమేత రామలింగస్వామి ఆలయంలో అర్చకులు నంగునూరి ప్రవీణ్‌కుమార్ శర్మ వేదమంత్రోత్సరణలతో భక్తులతో శివుడికి రుద్రాభిషేకం, బిల్వార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఆలయం ఆవరణంలో మట్టిదీపాలలో వత్తులు వేసి శివలింగాకారం, శివపార్వతుల ఆకారం, ఓంకారం రూపాలలో దీపాలను వెలిగించి దీపోత్సవం ఘనంగా నిర్వహించి స్వామివారికి సమర్పించి తమ మొక్కులను తీర్చుకొని, కుటుంబాలను ఆరోగ్యంగా, ఆర్థికంగా సుఖశాంతులతో ఉండేవిధంగా చూడాలని ఆపరమేశ్వరుడిని కోరుకున్నారు. దీపం జ్యోతి పరబ్రహ్మ.. దీపంజ్యోతి మహేశ్వర దీపేనా సాధ్యతే సర్వం. సంధ్యాదీపం నమోస్తుతే. మహావిష్ణువుతో సమానమైన దేవుడు, గంగతో సమానమైన తీర్థం, కార్తిక మాసంతో సమానమైన మాస ం లేదని పండితులు అంటారని అర్చకులు వివరించారు. ఈకార్యక్రమంలో టిటిడి ప్రచార మండలి సభ్యులు మాళోత్ రాములు నాయక్, అత్యధిక సంఖ్యలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## టిపిఎఫ్ కరపత్రం ఆవిష్కరణ



మహబూబాబాద్,నవంబర్27,(ప్రభాతవార్త) మతోన్మాదాన్ని, కార్పోరేటీకరణను వ్యతిరేకించాలని టిపిఎఫ్ రాష్ట్ర నాయకురాలు రమాదేవి అన్నారు. సోమవారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో గుగులోతు కిషన్‌నాయక్‌తో కలిసి సోమవారం తెలంగాణ ప్రజాఫ్రంట్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీళ్ల నిధులు, నియామకాల కోసం అనేక పోరాటాలు నిర్వహించి తెలంగాణ రాష్ట్రం తెచ్చుకుంటే ఇప్పటి వరకు ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. హక్కులపై పోరాడే నాయకులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అణిచివేస్తూ అక్రమ కేసులు పెడుతూ ఉక్కుపాదం మోపుతున్నారని అన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం సిగ్గుచేటన్నారు. వెంటనే హక్కులకోసం పోరాటాలు చేసిన నేతలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంజీవ, కుమారస్వామి, ఉప్పలయ్య, రమేష్, వెంకన్న, సత్యనారాయణ, హన్మంతు పాల్గొన్నారు.

# తొమ్మిదిన్నర యేండ్ల కాలంలో ఆగమాగమైన నిరుద్యోగ యువత జీవితాలు

గార్ల, నవంబర్27 (ప్రభాతవార్త): స్వరాష్ట్రంలో నీళ్ళు, నిధులు, నియామకాలే లక్ష్యంగా పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిదిన్నర యేండ్ల కాలంలో కెసిఆర్ ప్రభుత్వం నియామకాలు చేపట్టక నిరుద్యోగుల, యువత జీవితాలను నాశనం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదింపాలని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు, వైస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బంగారు తెలంగాణను చేస్తానని మద్యం, బెల్టుషాపులకు ఇష్టారాజ్యంగా అనుమతులనిచ్చి మద్యం తెలంగాణగా మార్చారని ఆరోపించారు. అభివృద్ధి పేరుతో నిధులు మంజూరు చేసి లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని, సంక్షేమం అంటు మాయగారఢ మాటలతో అన్ని వర్గాల ప్రజలను మభ్యపెట్టి కాలంగడిపి మోసం చేశారన్నారు. రాష్ట్రంలో కుటుంబానికి పదవిలాంటి ఉద్యోగాలను నింపుకొని కోట్ల ఆస్తులను కూడగట్టి యువతను, నిరుద్యోగులను నిర్లక్ష్యం చేశారనిమండిపడ్డారు. ఇప్పటికైనా చైతన్యం రావాలని మార్పుతెచ్చుకోవాలని, అందుకు ఈనెల30న జరిగే అసెంబ్లి ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గంలో సిపిఐ బలపరిచిన కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఓట్లువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, రాష్ట్రంలో నియంత పాలనకు చరమగీతం పాడాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, రాగంరమేష్, మాగం లోకేష్, బట్టు వీరన్న, కట్టెబోయిన పిచ్చయ్య, గుగులోత్ భీమ్లా, పల్లాకోటి, పొన్నం వెంకటేశ్వర్లు, గుగులతో సక్రు, యశ్వంత్, తదితరులున్నారు.



## బిఆర్ఎస్ పార్టీలోకి పలువురు చేరిక

గార్ల, నవంబర్27 (ప్రభాతవార్త): ఇల్లందు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టి ఎమ్మెల్యే అభ్యర్థి బాణోత్ హరిప్రియానాయక్ గెలుపును కాంక్షిస్తు ముల్కనూరు పంచాయితీలోని బుడగజంగాలకు చెందిన 50కుటుంబాలు, మర్రిగూడెం, మద్దివంచ గ్రామపంచాయితీ,లకు చెందిన కాంగ్రెస్‌పార్టీకి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టిలోకి చేరినట్లు మండల బిఆర్ఎస్ పార్టి తెలిపింది. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, గ్రామశృఖ అధ్యక్షులు పుల్లూరు వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ సలీం, బిఆర్ఎస్ ఉద్యమకారుడు దేవిలాల్ ఆధ్వర్యంలో 50మంది బుడగజంగాల కుటుంబాలు సోమవారం మాజీఎంపి అజ్మీర సీతారాం నాయక్, డాక్టర్ రంచందర్‌నాయక్ సమక్షంలో, గార్ల ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, మర్రిగూడెం సర్పంచ్ భూక్యా బుజ్జి ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సమక్షంలో వేర్వేరుగా బిఆర్ఎస్ పార్టిలో చేరారు. ఈసందర్భంగా పార్టిలో చేరిన వారికి వారు బిఆర్ఎస్ పార్టి కండువాలు కప్పి పార్టిలోకి ఆహ్వానించారు. ఇల్లందు నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్దిని చూసి పార్టిలోకి ఆకర్షితులు అవుతున్నారని, రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టి అత్యధిక సీట్లు సాధించి తిరిగి కెసిఆర్ ఆధ్వర్యంలో 3వసారి హాట్రిక్ కొట్టనున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టిలో చేరినవారిలో మాజీసర్పంచ్ భూక్యా రాందాస్, మూడుహరి, మాజీవార్డు సభ్యులు మోజి, బోడా వీరన్న, జాటోత్ ప్రవీణ్, డీజెచిన్న, రామ్‌సింగ్, ప్రసాద్, వినోద్, శంకర్, బాబులాల్, తదితరులున్నారు.






# ఓం నమ:శివాయ
# నామస్మరణతో మారుమ్రోగిన శివాలయం

## దీపాలు వెలిగించిన మహిళా భక్తులు

వైరా,నవంబర్27,ప్రభాతవార్త: వైరా పట్టణంలోని పాత శివాలయం అయ్యప్ప క్షేత్రం, పల్లిపాడు శివాలయాల్లో పులిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి దేవాలయం, సాయిబాబా మందిరంలో ఉన్న శివలింగంకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆ పరమ శివునికి అత్యంత ప్రీతికరమైన కార్తీకపౌర్ణమి ఆదివారం రావడంతో శివాలయాల్లో భక్తులు బారులు తీరారు. ఉదయం పుణ్యస్థానం ఆచరించి ప్రదక్షణ చేసి సాయంత్రం శివాలయాల్లో కార్తీకదీపం వెలిగించారు. ఓం నమ:శివాయ నామస్మరణతో ఆలయ ప్రాంగణాలు మారుమ్రోగాయి. స్థానిక





రాజరాజేశ్వరి స్వామి వారి దేవాలయం, శివాలయం నందు జ్వాలాతోరణం ఉత్సవం దీపోత్సవం పంచామృతాలతో, అభిషేకములు బిల్వ గుడి సేవలు అన్నప్రసాద వితరణ కార్తీక విశేష అర్చనలు వైరా శ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రం దీపారాధనలు కార్తీక దామోదరభిషేకాలు అత్యంత వైభవంగా జరిగాయి. పాత శివాలయంలో సహస్ర దీపాలంకరణలో దీపాలు వెలిగించారు. శివ నామస్మరణతో మారుమ్రోగింది. జ్వాలాతోరణం కార్యక్రమాలను శివాలయం ఆలయ ప్రధాన అర్చకులు కేతముక్కల సురేష్‌కుమార్‌శాస్త్రి, ఉమాశంకర్ శాస్త్రి, కేతముక్కల అనిరుద్‌శర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మండలంలో ఉన్న శివాలయాల్లో శివ వైష్ణవ శక్తి పీఠాలన్నీ మారుమ్రోగాయి. సూర్యోదయానికి ముందే పెద్ద ఎత్తున మహిళలు కార్తీక 365 వత్తులతో వెలిగించేందుకు ప్రాంతాల శివాలయాలకు చేరుకొని వెలిగించారు. ఆలయ ప్రాంగణంలో మట్టి ప్రమిదలు, ఉసిరికాయ, నిమ్మకాయ పరిధిలోను మరికొందరు పిండి ప్రమిదలులోను నెయ్యి నువ్వులు నూనెతో దీపాలు వెలిగించి కోర్కెలు తీర్చాలని కొందరు కోర్కెలు తీరాయని, మరికొందరు మొక్కుకున్నారు. కార్తీకపౌర్ణమికి వచ్చే భక్తుల కోసం శివాలయంలో కావాల్సిన ఏర్పాట్లను చేశారు. భక్తులు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక అభిషేకాఉ నిర్ణయించుకోవడానికి కార్తీక్ దీపాలు వెలిగించడానికి అత్యధిక సంఖ్యలో వచ్చే మహిళా భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను శివాలయం కమిటీ ఏర్పాటు చేశారు. ఆవరణలో కార్తీక దీపాలు వెలిగించేందుకు సులువుగా ఉండేవిధంగా బెంచ్‌లను ఏర్పాటు చేశారు. ఆలయాలకు మండలం, పట్టణం నుండే కాకఉండా పరిసర మండలాల నుండి భక్తులు సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నందున కావాల్సిన ఏర్పాట్లను తీర్థప్రసాదాలు అందించడానికి ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమాన్ని చూసేందుకు ఆలయాల లోపల ఆలయాల బయట ఆరుబయట ప్రాంతాల్లో ఉండి జ్వాలాతోరణ కార్యక్రమం కనులారా చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.




శివాలయంతో పాటు వైష్ణవ అమ్మవారి ఆలయాల్లో తదితర దేవాలయాల్లో కూడా కార్తీక దీపాలను వెలిగించారు. అన్ని శివాలయాల్లో భక్తి జనసందోహంతో భక్తులు నిండిపోయారు.

# రేషన్ బియ్యంతో పరేషాన్...

### నీళ్లలో బియ్యం వేయగానే నీళ్ల పైకి తేలుతున్న బియ్యం..
### పలుపురు వినియోగదారుల ఆందోళన




కారేపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల తెల్ల రేషన్ కార్డుదారులకు సరఫరా చేస్తున్న బియ్యంతో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులు పరిషాన్ అవుత్నుట్లు తెలుస్తుంది ప్రస్తుత నవంబర్ నెలలో పలువురి వినియోగదారులకు సరఫరా చేసిన బియ్యం భోజనం వండడానికి ఇతర పనుల వినియోగానికి నీళ్లలో బియ్యం పోయే గాని పైకి తేలియాడడంతో పలువురు వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు బియ్యం అలా ఉండటంతో ఆహార వినియోగానికి ఇబ్బందికరంగా మారుతుందని మహిళలు వాపోతేన్నారు పేరుపల్లి గ్రామానికి చెందిన జి పద్మ అనే మహిళ తాను తీసుకున్న రేషన్ బియ్యం నీళ్లలో పోయగానే తేలియడటంతో అనుమానం వచ్చి వాటిని వినియోగించలేదు అదేవిధంగా గ్రామంలో రేషన్ బియ్యం తీసుకున్న పలువురు వాటిని వినియోగించడం లేదని సమాచారం వీటికి సంబంధించి పలు వినియోగదారులలో నెలకొన్న అనుమానాలను అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సింగరేణి మండలంలో 31 రేషన్ దుకాణాల ద్వారా ప్రతి నెల 15952 రేషన్ కార్డులతో పాటు ఏ ఏ వై కింద 1037 కార్డులకు బియ్యం సరఫరా చేస్తున్నారు అదేవిధంగా వివిధ పాఠశాలలకు ప్రతినెల రేషన్ బియ్యం అందజేస్తున్నారు మండలంలో 25 టన్నుల 62 క్వింటాళ్ల 8 కేజీల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు.

## శీతల పానీయం గోదాం ప్రారంభం



కారేపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త : మండల పరిధిలోని స్థానిక వెంకట సాయి ప్రెటోల్ బంకు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కోకో కోల శీతల పానీయం గోదామును కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు సోమవారం ప్రారంభించారు. కారేపల్లి కామేపల్లి మండలానికి చెందిన ఈ డిపో ద్వారా కోకో కోలా సంబంధించిన ప్రోడక్ట్ విక్రయిస్తారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన శీతల పని గోదాం ద్వారా డీలర్లకు లాభాలు పంట పండాలనుకోరారు. ఈ కార్యక్రమంలో డీలర్ నెల్లూరు వెంకటేశ్వర్లు, పెట్రోల్ బంక్ చైర్మన్ తోటకూరి పిచ్చయ్య స్థానికులు పాల్గొన్నారు.

## ఓటుతో సరియైన వ్యక్తిని ఎన్నుకోవాలి

గార్ల, నవంబర్27 ప్రభాతవార్త: ఓటు అనే వజ్రాయుధాన్ని సక్రమంగా వినియోగించి సమాజానికి ఉపయోగపడే సరియైన వ్యక్తిని ఎన్నుకోవాలని బహుజన సమాజ్‌పార్టి ఇల్లందు నియోజకవర్గ అద్యక్షులు అజ్మీర వెంకన్న సూచించారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న
# ఎంపీడీవో , పంచాయతీ కార్యదర్శులు

కామేపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త : కామేపల్లి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కుడుముల విజయభాస్కర్ రెడ్డి




సోమవారం ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇల్లందు తాసిల్దార్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును



వినియోగించుకోవడం జరిగింది. అదే విధంగా మండల పరిధిలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శు లు గుగులోత్ నెహ్రు, బి. రవికుమార్, పెంద్ర అనిల్‌కుమార్, అనురాధ, విజయ, అనిల్, టి. రమేష్, కె. కోటేశ్వరావు, హట్కర్ పార్వతి, భాస్కర్, రవికుమార్, డి. రమేష్, రాజేష్, రాజ్‌కుమార్, చరణ్, రవి కూడా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అమూల్యమైన ఓటును ప్రతి ఓటరు వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటే వజ్రాయుధమన్నారు. ఈనెల 30న అసెంబ్లీ సాధారణ ఎన్నికల పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికల విధులు నిర్వహించాల్సి ఉన్న తరుణంలో ముందస్తుగా వారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది.



## ఎమ్మెల్యే గొంగిడి కూతురు ప్రచారం



రాజాపేట ప్రభాతవార్త:

ఎమ్మెల్యే కూతురు హర్షిత సోమవారం రాజాపేట మండలం బేగంపేటలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కూతురు హర్షిత కారు గుర్తుకు ఓటు వేయమని ఇంటింటికి ప్రచారం చేశారు. ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీటీసీ భోగ హరినాథ్ మాట్లాడుతూ.. హర్షిత రాకతో ఇంటింటా ప్రచారం కావిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలతో పాటుగా మన ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే గొంగిడి సునీత పది సంవత్సరాలుగా నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఓటర్‌కు విన్నవిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. హర్షిత ప్రచారంతో బేగంపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి మరింత ఊపునిచ్చి కారు గుర్తుకు ఎక్కువ శాతం మెజారిటీ వస్తుందన్నారు. సర్పంచ్ పంబ కరుణాకర్, ఎంపీటీసీ లేగల శ్రీలత, మాజీ జెడ్పిటిసి జిల్లా బిక్షపతి, మండల బీఆర్ఎస్ అధ్యక్షురాలు బాల లక్ష్మి, ఉపసర్పంచ్ నరేందర్‌రెడ్డి, నీల బాలకృష్ణ, లీగల బాలకిషన్, మంత్రాల సుమన్, సింగిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, చిగురు గణేష్, నాగారం ప్రశాంత్, దేవనపల్లి గణేష్, గౌడెల్లి రాజేష్, కూతురు హరీష్, తోట సత్యలక్ష్మి, జగదీష్, అంబాభాయ్, దేవనపల్లి రాజు, ఎడ్ల అచ్చితానంద రెడ్డి, తోట సత్తయ్య, పెద్దల రమేష్, తోట శశి తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ సాయి మందిరంలో రామనామ భజన

రాజాపేట ప్రభాతవార్త:



భక్తి భావంతో సాంప్రదాయంగా శ్రీరామ శ్రీకృష్ణ నామ జప యజ్ఞం సోమవారం రాజాపేటలో ఉత్సాహంగా సాగింది. రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో రాత్రి శతకోటి హరే రామ నామ సంకీర్తన కార్యక్రమం సందర్భంగా శ్రీరామ శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగింది. సామూహికంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. 7 గంటలకు ప్రారంభం అయిన ఈ కార్యక్రమం గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బోజు రాధమ్మ, బల్ల దామోదర్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బిర్రు సుదర్శన్, నమిల బాలకిషన్, నాల్ల శేకర్, ఆడెపు శేఖర్, బెజుగం శేఖర్, కూనూరు బిక్షపతి, మఠంల రమేశ్వర్ దాస్, ఆనందం, నంగునూరు రాజు, ఉప్పల రమేష్, ఊట్కూరి శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. కార్తీక పున్నమి నిర్వహణ, ప్రసాద ధాత మంచాల భద్రయ్య కవిత, రాజాపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు భాశెట్టి విష్ణు స్వప్న దంపతులు వారి కుటుంబ సభ్యులు సాత్విక్ శ్వేతన్, సాయి శ్వేతన్, యాదమ్మ, వెంకటయ్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు భజనలో పాల్గొన్నారు. కార్తీక పున్నమి సందర్భంగా మహిళలు ఉసిరి చెట్టు వద్ద దీపాలు వెలిగించారు. దీపాల మెటీరియల్‌ను నాల్ల శేఖర్ పద్మ దంపతులు అందజేశారు.

## రామలింగేశ్వర స్వామికి రుద్ర కవచం బహూకరణ

మోత్కూరు ప్రభాతవార్త:

సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా మోత్కూరు శ్రీ రామలింగేశ్వర స్వామివారికి మీనాక్షి మొబైల్స్ నిర్వాహకులు గుజ్జ అశ్వినీ నరేశ్ దంపతులు రుద్ర కవచాన్ని బహుకరించారు. భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. సోమవారం ఎన్నడూ లేనివిధంగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సుమారు 500 మంది భక్తులు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పక్షాన గుజ్జ అశ్వినీ నరేశ్ దంపతులను ఆలయ కమిటీ చైర్మన్ గుండగొని రామచంద్రు గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి కారుపోతుల వెంకన్న, మొరిగాల రాజయ్య, బయ్యని రాజు, మొరిగాల శ్రీను, కోల శ్రీనివాస్, కోమటి మత్స్యగిరి, కోమటి జనార్ధన్, మహేందర్, పాల్గొన్నారు.

## ఘనంగా జ్వాలాతోరణం, దీపోత్సవం, ఊరేగింపు



సారపాక ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలం సారపాక గణేష్ కాలనీలో శ్రీ శివపార్వతి, శ్రీ సీతారామాంజనేయ మందిరంలో సోమవారం కార్తీక మాసమహోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారామాంజనేయ సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో జ్వాలాతోరణం, దీపోత్సవం, శివపార్వతుల ఊరేగింపు కార్యక్రమం చూపరులకు కనువిందు చేశాయి. తెల్లవారుజామునే 2 గంటల సమయం మొదలుకొని భక్తులు ఆలయ



ప్రాంగణంలో దీపాలు వెలిగించారు. ఆలయ అర్చకులు శివగురుస్వామి కొత్తచెరువు రాఘవేంద్ర ప్రసాద్ మాట్లాడులూ.. ఆలయ నిర్వాణ స్థలదాత గడ్డం వెంకాయమ్మ(జ్యోతి) ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ ఆయలంలో ప్రత్యేకంగా శ్రీ సీతారామచంద్రులు, ఆంజనేయుడు, వినాయకుడు, కుమారస్వాములు కొలవై ఉన్నారని, ప్రతీరోజు కైంకర్యాల తోపాటు ప్రతీ మంగళవారం సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకము, ప్రతీ మంగళ, శనివారాల్లో ఆంజనేయ స్వామికి తమలపాకు పూజ, సింధూర పూజ నిర్వహిస్తామని ఆలయ కిమటీ వారిచే ఆధ్యాత్మిక గ్రంథాలయం ఏర్పాటు చేశామని, ఉచిత యోగా, ధ్యానం, శ్రీ లలిత విష్ణు శివ సహస్ర నామాలు, భగవద్గీతను నేర్పించబడుతుందని, ప్రతి ఏటా మహాశివరాత్రి నాడు శ్రీ శివపార్వతుల కళ్యాణంతో పాటు శ్రీరామనవమికి శ్రీ సీతారామచంద్ర స్వాముల కళ్యాణం ఘనంగా నిర్వహిస్తామని అన్నారు.

## రూ.9.70 లక్షల విలువైన గంజాయి పట్టివేత



భద్రాచలం క్రైమ్,ప్రభాతవార్త:

భద్రాచలం ఏఎస్పి పారితోష్ పంకజ్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు సోమవారం ఉదయం కూనవరం చెక్ పోస్ట్, భద్రాచలం వద్ద పీవీఎన్ రావు ఎస్సై, పోలీస్ సిబ్బంది ఎన్నికల విధులలో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా వైఎస్ఆర్ కడప జిల్లాకు చెందిన రెడ్యం కుల దీపక్ రెడ్డి, పొలిమేర జగదీశ్వర్ రెడ్డి, మొహమ్మద్‌లు వద్ద గంజాయి పట్టుకున్నారు. వీరిని అదుపులోకి తీసుకుని విచారించగా గూడూరులో ఆదికేశవ ఇంజనీరింగ్ కాలేజీలో బి-టెక్ చదువుతున్నారు. తల్లిదండ్రులు ఇచ్చే పాకెట్ డబ్బులు జల్సాలకు అతిగా ఖర్చు చేసుకొని, సరిపోకపోవడం వల్ల గంజాయి వ్యాపారం చేయాలని ఆలోచన వచ్చి, వీరు రెండు మోటార్ సైకిల్‌లపై ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దులలోని సీలేరు పరిసర ప్రాంతాలలో జగ్గన్నత హండల్ అనే వ్యక్తీ వద్ద కొనుగోలు చేసి వైఎస్సార్ కడప జిల్లాలో చిన్న చిన్న ప్యాకెట్లు చేసి అవసరమైన వ్యక్తులకు అమ్ముటకు అక్రమంగా తరలిస్తుండగా, మొదటి ఇద్దరిని పట్టుకోవడం జరిగిందని సీఐ నాగరాజురెడ్డి తెలిపారు. మూడో వ్యక్తి మోటర్ సైకిల్‌తో పర్యారు అయ్యాడని, ఈ పట్టుబడిన ఇద్దరు నిందితుల వద్ద నుండి 37 కిలో గంజాయి ఒక మోటర్ సైకిల్, రెండు సెల్ ఫోనులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. వీటి విలువ రూ.9.70లక్షలు ఉంటుంది. భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు కేసు నమోదు చేసి ఇద్దరిని నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగింది.

## ఘనంగా శ్రీభవాని సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణం

గార్ల, నవంబర్27 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో శ్రీభవాని సమేత రామలింగేశ్వరస్వామి కళ్యాణ ం ఆదివారం రాత్రి భక్తుల నామస్మరణాలతో ఘనంగా నిర్వహించారు. కార్తీకమాస ఉత్సవాలలో భాగంగా కార్తిక పౌర్ణమి పర్వధినం సందర్భంగా తెల్లవారు జామున 4గంటలకు అర్చకులు నంగునూరి ప్రవీణ్‌కుమార్ శర్మ స్వామివారికి ఆలయ ఆవరణంలోని కోనేటి గంగాజలంతో అభిషేకించి ప్రత్యేక అబిషేకాలు భక్తులతో జరిపించారు. అభిషేకాలు, గోత్రనామార్చాన చేసి పట్టువస్త్రాలు, పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు ఆలయ ఆవరణంలోని కళ్యాణ మండపంలో శివపార్వతులను అలంకరించారు. రాత్రి కళ్యాణమండపంలో కళ్యాణతంతులో దంపతులు పీటలమీద కూర్చోగా వేదపండితులు, ఆలయ అర్చకులు నంగునూరి ప్రవీన్‌కుమార్ శర్మ, రామాయణం రామాచార్యులుస్వామి సన్నాయి వాయిద్యాల నడుమ వేదమంత్రాలు ఉచ్చరించరించగా కన్నుల పండుగగా కళ్యాణ తంతు జరిపించారు. హర హర మహదేవ శంభోశంకర అంటు భక్తులు నామస్మరణం జపించారు. ఈకార్యక్రమంలో టిటిడి ధర్మప్రచార మండలి సభ్యులు మాళోత్ రాములు నాయక్, అత్యధిక సంఖ్యలో మహిళాభక్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## భద్రాద్రిలో గెలిచేది పొదెం వీరయ్యనే: వినోద్

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్యనే అని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కలిగినిడి వినోద్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో తిరుగుతుంటే ప్రజలందరూ కాంగ్రెస్ నాయకులకు బ్రహ్మరథం పడుతున్నారని, ఎవ్వరి నోట విన్నా కాంగ్రెస్ మాటనే వినిపిస్తుందని అన్నారు. భద్రాచలం అభివృద్ధి పొదెం వీరయ్యతోనే సాధ్యమవుతుందని, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కూడా కాంగ్రెస్ పార్టీనే అని పొదెం వీరయ్యను గెలిపిస్తే మంత్రి బాధ్యతలు స్వీకరించి భద్రాచలానికి మరింత అభివృద్ధి చేస్తారని అన్నారు. కావున భద్రాచలం నియోజకవర్గ ప్రజలందరూ పొదెం వీరయ్య హస్తం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాల్సిందిగా కోరారు.

## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో బీఆర్ఎస్ శ్రేణుల ప్రత్యేక పూజలు



రాజాపేట ప్రభాతవార్త:

కార్తీక పౌర్ణమి సందర్భంగా రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో బీఆర్ఎస్ శ్రేణులు గొంగిడి సునీత గెలుపు కోసం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాజాపేట మండలంలోని అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ప్రదర్శన నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు ఉన్నారని, అవి కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటేయాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. రాజాపేట మండలం కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం ఓటర్లకు చూపిస్తూ జోరుగా సాగింది. ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలంటూ ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. మోత్కుపల్లి ప్రవీణ్, చింతల దాస్, బిళ్ళకుదురు రాజు, సట్టు సిద్దులు, గొల్లపల్లి సాయి, మాడిశెట్టి సత్యనారాయణ, ఎర్రగోకుల కృష్ణ, సకినాలు ఉపేందర్, గుంటి రాజయ్య, సిరి రంగ మహేష్, చింతల కోటయ్య, గుర్రం బాబు పాల్గొన్నారు.




# ఆలేరు నియోజకవర్గంలో విజయం ఎవరిదో!

**కాంగ్రెస్ కంచుకోటలో చక్రం తిప్పిన టిడిపి**
**తెలంగాణ ఆవిర్భావం అనంతరం రెండు సార్లు టీఆర్ఎస్ పాగా**

**రాజాపేట ఆలేరు నియోజకవర్గం - ప్రభాతవార్త**

వీర వనిత ఆరుట్ల కమలాదేవి ప్రాతినిధ్యం వహించిన రంగ స్థలం ఆలేరు. ఒకప్పుడు కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న ఆలేరులో కొంతకాలం టిడిపి చక్రం తిప్పితే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత వరుసగా రెండుసార్లు టీఆర్ఎస్ పాగా వేసింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఏకైక మహిళ ఎమ్మెల్యేగా గొంగిడి సునీత కొనసాగుతూవస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సొంత బిడ్డగా భావిస్తూ మూడోసారి కూడా గొంగిడి సునీతను బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో దించగా, కాంగ్రెస్ నుండి మొదటి లిస్టులో అభ్యర్థిగా ఎంపికైన బీర్ల ఐలయ్య పోటీలో ఉన్నారు. బీజేపీ నుండి పడాల శ్రీనివాసులు రంగంలో ఉండి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఉన్నారు. ఆలేరు నియోజకవర్గంలో మొత్తం 21 మంది అభ్యర్థులుపోటీలో ఉండగా ముగ్గురు అభ్యర్థుల మధ్యనే పోటీ కొనసాగుతోంది. ముఖ్యంగా బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మధ్య తీవ్రమైన పోటీ కొనసాగుతోంది. చేరికలు, మందలింపులు, బుజ్జగింపులు కొనసాగుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ టీఆర్ఎస్‌లో కొనసాగుతూ సునీతకు మద్దతు తెలుపుతుండగా మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్యకు మద్దతిస్తున్నారు.



జిల్లాలో గల అతిపెద్ద అసెంబ్లీ నియోజకవర్గంగా ప్రత్యేక స్థానం కలిగి ఉంది. ఉమ్మడి జిల్లాకు సరిహద్దు నియోజకవర్గంగా ఉన్న ఈ నియోజకవర్గంలో 2004 ఎన్నికల నాటికి ఎస్సీ రిజర్వ్ స్థానం నుండి జనరల్ కేటగిరిలోకి మారింది. నల్లగొండ, సిద్దిపేట, మేడ్చల్, జనగామ, సూర్యాపేట, రంగారెడ్డి జిల్లాల సరిహద్దులో ఉన్న ఈ నియోజకవర్గంలో ఆలేరు, యాదగిరిగుట్ట, రాజాపేట, తుర్కపల్లి, మోటకొండూర్, బొమ్మలరామారం, గుండాల, ఆత్మకూరు(ఎం) మండలాలు ఉన్నాయి. భౌగోళిక విస్తీర్ణంలోను, ఓటర్ల సంఖ్యాపరంగా ఆలేరు అతిపెద్ద నియోజకవర్గం. 1952 నుండి 2018 వరకు 16 సార్లు జరిగిన ఎన్నికల్లో పీడీఎఫ్ రెండు సార్లు, కాంగ్రెస్ ఐదు సార్లు, టీడీపీ మూడు సార్లు, టీఆర్ఎస్ నాలుగు సార్లు, ఇండిపెండెంట్ ఒకసారి విజయం సాధించారు. విలక్షణమైన, విచక్షణతో కూడిన తీర్పు నివ్వడంలో ఇక్కడి ఓటర్లది ప్రతిసారి ప్రత్యేకత ఉంటుంది. నియోజకవర్గంలో 2023 నాటికి 2,27,738 మంది ఓటర్లు కాగా, ఇందులో 1,14,388 మంది పురుషులు, 1,13,332 మంది మహిళలు, ఇతరులు 18 మంది నమోదయ్యారు. 2018 నాటికి మొత్తం ఓట్లు 2,06,389 కాగా ఇందులో పురుషులు 1,03,926, స్త్రీలు 1,02,444, ఇతరులు 19 మంది ఉన్నారు. 2014 నాటికి మొత్తం ఓట్లు 1,99,203, స్త్రీలు, 1,00,516, పురుషులు 98,675, ఇతరులు 12 మంది ఉన్నారు.

**నియోజకవర్గ చరిత్ర**

1952లో ఏర్పాటైన నియోజకవర్గం జనరల్ కేటగిరి నుండి 1978లో ఎస్సీ రిజర్వ్ అనంతరం ఈ నియోజకవర్గం 2009లో జనరల్ కేటగిరిలోకి మార్చబడింది. రిజర్వ్ నియోజకవర్గంగా ఉన్నప్పుడు ఆలేరు, రాజాపేట, యాదగిరిగుట్ట, తుర్కపల్లి మండలాలు పూర్తిగా భువనగిరి, బొమ్మలరామారం, వలిగొండ, గుండాల మండలాలు పాక్షికంగా ఈ నియోజకవర్గంలో ఉండేవి, నియోజకవర్గాల పునర్విభజన సమయంలో పూర్తిగా నియోజకవర్గం నుండి గుండాల, ఆత్మకూరు మండలాలు భువనగిరి నియోజక వర్గంలో ఉన్న బొమ్మలరామారం, వలిగొండలోని గ్రామాలు ఆలేరులోకి వచ్చాయి. భువనగిరిలోని గ్రామాలు ఆ నియోజకవర్గంలోకి వెళ్లాయి.

**ప్రత్యేకతను నిలుపుకున్న నియోజకవర్గం**

ఆలేరు నియోజకవర్గం పూర్తిగా ప్రత్యేక పరిస్థితులను కలిగిన నియోజకవర్గం. చారిత్రక ఆలయాల సంపద, తెలంగాణ సాయుధ పోరాట నేపథ్యం ఇక్కడి ప్రత్యేకత. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యాదాద్రి శ్రీలక్ష్మినరసింహాస్వామి దేవాలయం కొలనుపాక జైన దేవాలయం, శ్రీసోమేశ్వరాలయం దేవాలయాలు ఇక్కడి ప్రత్యేకత. నిజాం గుండెల్లో నిద్దుర పోయిన తెలంగాణ సాయుధ పోరాట సేనానులు ఆరుట్ల కమలాదేవి, రామచంద్రారెడ్డి దంపతులు, రేణికుంట రామిరెడ్డి, కుర్రాం రామిరెడ్డి మరెందరో వీరులగన్న భూమి ఆలేరు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఆరు సార్లు ఎమ్మెల్యే విజయం సాధించిన మోత్కుపల్లి నర్సింహులు ఈ నియోజకవర్గం నుండి మూడు సార్లు ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహించారు. పాడిపంటలకు నెలవు. పాడి పంటలకు ఆలేరు నియోజకవర్గం ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఆయకట్టు రైతులతో సమానంగా వరిధాన్యం పండించే రైతులు ఇక్కడే ఉన్నారు. పత్తి పంట సాగు జిల్లాలో అత్యధికంగా జరుగుతోంది. దేవాదుల, బునాదిగాని కాలువాలతో పాటు రైతులు బోరు బావులు, విద్యుత్ పై ఆధారపడి సాగు చేస్తున్నారు. పాడి పరిశ్రమ, నేత, గీత, వృత్తులు ప్రధానం.



ఇక్కడి నుండి పనుల కోసం హైద్రాబాద్ వెళ్ళే వారి సంఖ్య అధికం. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపాదించిన కాళేశ్వరం ప్రాజెక్టులో గంధమల్ల రిజర్వాయర్ పూర్తి అయితే నియోజకవర్గంలోని రైతాంగానికి సాగు నీటికి డోకా ఉండదు.

**ఎమ్మెల్యేలుగా ఆరుట్ల దంపతులు**

తెలంగాణ సాయుధ పోరాటాన్ని ఆరుట్ల దంపతులు ముందుండి నడిపించారు. సాయుధ పోరాట నేపథ్యం ఉన్న వీరికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జరిగిన శాసనసభ ఎన్నికల్లో భార్యాభర్తలిద్దరిని ఎమ్మెల్యేలుగా గెలిపించుకున్నారు. ఆరుట్ల కమలాదేవి ఆలేరు నుండి మూడు సార్లు వరుసగా ఎమ్మెల్యేగా గెలిచారు. ఈమె భర్త ఆరుట్ల రామచంద్రారెడ్డి మెదక్ జిల్లా రామాయంపేట, భువనగిరి నియోజకవర్గాల నుండి ఎమ్మెల్యేగా గెలిచారు. మోత్కూపల్లి నర్సింహులు ఈ నియోజకవర్గంలో వరుసగా 5 సార్లు గెలు పొందారు. తెలుగుదేశం ఆవిర్భావంతో తొలి సారిగా ఎమ్మెల్యేగా గెలిచిన మోత్కుపల్లి ఎన్టీఆర్ మంత్రి వర్గంలో గనుల, భూగర్భజల వనరులు, సాంఘిక సంక్షేమ, విద్యుత్, పర్యాటక శాఖ మంత్రిగా పనిచేశారు. ఇండిపెండెంట్‌గా కాంగ్రెస్ నుండి ఒకసారి పోటీ చేసి విజయం సాదించారు.



**మహిళా ఎమ్మెల్యేలను ఆదరించిన ఆలేరు**

ఆలేరులో ఐదు సార్లు మహిళా ఎమ్మెల్యేలను గెలిపించిన ఓటర్లు తీర్పు చారిత్రాత్మకం. 25సంవత్సరాలు ఆలేరుకు మహిళా ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించారు. తొలిసారి ఎన్నికల్లో 1952 నుండి వరుసగా మూడు సార్లు ఆరుట్ల కమలాదేవిని గెలిపించారు. మళ్లీ 2014, 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుండి గొంగిడి సునీతను గెలిపించారు. ఎస్సీ రిజర్వ్ స్థానంలో ఐదు సార్లు మోత్కుపల్లి నర్సింహులును, రెండు సార్లు డా.కే.నగేష్‌ను గెలిపించారు. చల్లురు పోషయ్య, బూడిద భిక్షమయ్యగౌడ్‌లను ఒక్కోసారి గెలిపించిన ప్రజలు, పొన్నారెడ్డి రెండు సార్లు గెలిపించారు. గత 2014 సంవత్సరంలో టీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతకు 91, 737 ఓట్లు రాగా సమీప అభ్యర్థి కాగ్రెస్ పార్టీకి చెందిన బూడిద భిక్షమయ్య గౌడ్‌కు 60,260 ఓట్లు వచ్చాయి. దీంతో 31, 477 ఓట్ల మెజార్టీతో గొంగిడి సునీత గెలుపొందింది. 2018 సంవత్సరంలో టీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతకు 94,870 ఓట్లు రాగా సమీప అభ్యర్థి కాంగ్రెస్ పార్టీకి చెందిన బూడిద భిక్షమయ్యగౌడ్‌కు 61,784ఓట్లు వచ్చాయి. దీంతో 33,086 మెజార్టీతో గొంగిడి సునీత గెలుపొందారు. 2023 సంవత్సరం ఎన్నికల జాబితాను అధికారులు విడుదల చేసిన ప్రకారం నియోజకవర్గంలో 8 గంటలాలతో 309 బూతులు ఉండగా 2,33,266 ఓట్లు ఉండగా పరుషులు 1,16,708 ఓట్లు, మహిళలు 1,16,539 ఓట్లు, ఇతరులు 19 ఓట్లు ఉన్నాయి. కాగా ప్రభుత్వ పథకాలు, స్థానిక సమస్యలు, వర్గాలు, కులాలు, ప్రాంతాలు, వ్యక్తిగత విషయాలు ఇతర అంశాలు ఎన్నికల్లో ప్రభావం చూపనున్నాయి.

| | | |
|---|---|---|
| 1.ఆరుట్ల కమలాదేవి | పీడీఎఫ్ | 1952 |
| 2.ఆరుట్ల కమలాదేవి | పీడీఎఫ్ | 1957 |
| 3.ఆరుట్ల కమలాదేవి | సీపీఐ | 1962 |
| 4.అనిరెడ్డి పున్నారెడ్డి | కాంగ్రెస్ | 1967 |
| 5.అనిరెడ్డి పున్నారెడ్డి | కాంగ్రెస్ | 1972 |
| ఎస్సీ రిజర్వ్ | | |
| 6.చల్లూరు పోచయ్య | కాంగ్రెస్ | 1978 |
| 7.మోత్కూపల్లి నర్సింహులు | టీడీపీ | 1983 |
| 8.మోత్కూపల్లి నర్సింహులు | టీడీపీ | 1985 |
| 9.మోత్కూపల్లి నర్సింహులు | ఇండి | 1989 |
| 10.మోత్కూపల్లి నర్సింహులు | టీడీపీ | 1994 |
| 11.మోత్కూపల్లి నర్సింహులు | కాంగ్రెస్ | 1999 |
| 12.డా.కే.నగేష్ | టీఆర్ఎస్ | 2004 |
| 13.డా.కే.నగేష్ | టీఆర్ఎస్ | 2008 |
| 14.బూడిద భిక్షమయ్యగౌడ్ | కాంగ్రెస్ | 2009 |
| 15.గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి | టీఆర్ఎస్ | 2014 |
| 16. గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి | టిఆర్ఎస్ | 2018 |

# రాజధాని ఢిల్లీని మరిపిస్తున్న హైదరాబాద్

**ప్రధాని సహా కేంద్రమంత్రులు మకాం**
**కర్ణాటక నుంచి వివిఐపిల రాక**
**కాంగ్రెస్ అగ్రనేతల పర్యటనలు**

**హైదరాబాద్ - ప్రభాతవార్త నెట్‌వర్క్**

ఒక్కసారిగా హైదరాబాద్ వివిఐపిల తాకిడితో సతమతం అవుతోంది. తెలంగాణ ఎన్నికల పోలింగ్ సమీపించడం, ఇతర రాష్ట్రాల్లో పోలింగ్ ముగియడంతో బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన అగ్ర నేతలు ఢిల్లీ నుంచి తెలంగాణకు తరలివస్తున్నారు. దేశ ప్రధాన మంత్రి నరేందర్ మోడీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, గడ్కరీ, కిషన్‌రెడ్డి, యుపి ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్‌దాస్, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో పాటు అనేక మంది నేతలు తెలంగాణకు తరలివచ్చారు. విఐపిలు అందరూ హైదరాబాద్ కేంద్రంగా చేసుకుని జిల్లాలకు వెళ్లి ప్రచారాలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు నేతలు ప్రచారం కోసం ప్రత్యేకంగా హెలికాప్టర్‌లు ఏర్పాటు చేసుకున్నారు. దీనితో బేగంపేట విమానాశ్రయం బిజీబిజీగా మారింది. ఉదయం ఇక్కడ నుంచి బయలుదేరి ప్రచారం ముగించుకుని మళ్లీ తిరిగి ఇక్కడకు వస్తున్నారు. మధ్యలో వాతావరణం సహకరించకపోవడంతో ఒకటి రెండు రోజులు హెలికాప్టర్‌ల ప్రయాణీకునికి అనుమతిరాలేదు. దీనితో నేతలు హడావిడిగా రోడ్డుమార్గాన సభలకు హాజరు కావడానికి వెళ్లారు. గతంలో ఎన్నడూలేని విధంగా ఈసారి ఎన్నికల ప్రచారానికి అన్ని పార్టీలు కలిపి సుమారు ఏడెనిమిది హెలికాప్టర్లను ఉపయోగించారు. ఢిల్లీ నుంచి ఇక్కడకు రావడానికి ప్రైవేటు విమానాలను ఉపయోగించుకున్నారు. ఈసారి ఎన్నికల గెలుపోటములు అంతుచిక్కనిదిగా ఉండటంతో అన్ని పార్టీలనేతలు తెలంగాణ ఎన్నికలపై దృష్టిసారించారు. రెండు విడతలు బిఆర్ఎస్ అధికారంలో ఉండటంతో ఎదురయ్యే వ్యతిరేకతను ఉపయోగించుకుని అధికారంలోకి రావాలని బిజెపి, కాంగ్రెస్ పార్టీలుతీవ్రస్థాయిలో ప్రయత్నిస్తున్నాయి. అయితే ఢిల్లీనుంచి వచ్చిన పార్టీలు మనపై అధిపత్యం చెలాయించడం తెలంగాణప్రజలు సహకరించరన్న సెంటిమెంట్ కోణంతో ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టాలని బిఆర్ఎస్ ప్రయత్నాలు చేస్తోంది. మొత్తం మీద తెలంగాణ ఎన్నికలుఅన్ని పార్టీల అధినేతలను రాష్ట్రంలో పర్యటించే విధంగా చేసింది. ఈ నెల 30న పోలింగ్ నిర్వహిస్తారు. డిసెంబర్‌మూడవ తేదీనజరిగేఓట్ల లెక్కింపులో అభ్యర్థుల జాతకాలు వెల్లడైతాయి.




# ఓటు ఒక చోట..సీటు మరో చోట

**సీఎం సహా కీలక నేతలదీ అదే పరిస్థితి**
**తమ ఓటు తమకే వేసుకోలేని బడా నాయకులు**

**హైదరాబాద్ - ప్రభాతవార్త**

వీరంతా ప్రముఖ నేతలు. గెలుపు దాదాపు ఖరారైన వారు, వేల ఓట్ల మెజార్టీతో గెలిచే వారు, ఇతరులను ఓటు వేయాలని అడిగే ఈ నేతలు విచిత్ర పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. తమకు, తమ పార్టీ అభ్యర్థులకు ఓటు వేయాలని ప్రచారం చేసే ఈ నేతలే తమ సొంత ఓటును తమకే వేసుకోలేక పోతున్నారు. తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రితో సహా వివిధ పార్టీల బడా నేతలకు ఓటు వేసే అవకాశం కనిపించడం లేదు. ఓటు ఒక చోటా, సీటు మరో చోటాతో ఉండటంతో చాలా మంది సీనియర్ నేతలు తమ ఓటు తామకే వేసుకోలేకపోయే పరిస్థితి ఎదురవుతోంది. వారికి ఓటు ఉన్న స్థానాలకు బయట వేరే స్థానాల్లో పోటీ చేయడం వల్ల ఇలాంటి సమస్యను ఎదుర్కొంటున్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు కూడా ఇదే పరిస్థితి ఎదురైంది. ఇంకో ఆరుగురు మంత్రులదీ ఇదే పరిస్థితి. వీరితో పాటు, బిజెపి అభ్యర్థులు ఈటల రాజేందర్, అరవింద్‌తో సహా కనీసం 59 మంది ముఖ్యనేతలు ఇటువంటి స్థితిలోనే ఉన్నారు. వీరంతా వారు పోటీ చేస్తున్న చోట్ల తమ గుర్తుకు ఓటు వేసుకునే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. సీఎం కేసీఆర్‌కు సిద్ధిపేట్‌లోని చింతమడక గ్రామంలో ఓటు ఉంది. కానీ ఆయన రాష్ట్రంలోని గజ్వేల్, కామారెడ్డి స్థానాల్లో పోటీ చేస్తున్నారు. ఈ రెండు స్థానాల్లోనూ ఎక్కడా ఆయనకు ఓటు లేదు. మంత్రి కల్వకుంట్ల తారాక రామారావు పోటీ చేసేది సిరిసిల్లా అసెంబ్లీ నియోజకవర్గం. అయితే ఓటు మాత్రం హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లో ఉంది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి ఓటు కొడంగల్ లో ఉండగా, ఆయన కామారెడ్డిలో పోటీ చేస్తున్నారు. అలాగే బిజెపి నేత ఈటల రాజేందర్ హుజూరాబాద్‌లో తన ఓటు ఉండగా, ఈ స్థానంతో పాటు, ఆయన గజ్వేల్ నియోజకవర్గంలోనూ ఎన్నికల బరిలోకి దిగారు. ఇక ధర్మపురి అరవింద్‌కు నిజామాబాద్‌లో ఓటు ఉండగా, ఆయన మాత్రం కోరుట్ల నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నారు, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు ఓటు అయితే వర్ధనపేట్‌లో ఉండగా, పాలకుర్తి నుండి పోటీ చేస్తున్నారు. మరో మంత్రి మల్లారెడ్డి తన ఓటు సికింద్రాబాద్‌లో ఉండగా, మేడ్చల్ నుండి బరిలో దిగారు. అలాగే మంత్రి శ్రీనివాస యాదవ్‌కు సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో ఓటు ఉండగా, సనత్‌నగర్‌లోను, మల్కాగిరిలో రెండు చోట్లా పోటీ చేస్తున్నారు, ఇంకో మంత్రి సబితాఇంద్రారెడ్డికి చేవెళ్లలో ఓటు ఉంది. కానీ ఆమె మహేశ్వరం నుండి ఎన్నికల బరిలోకి దిగారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఖైరాతాబాద్‌లో ఓటు ఉన్నా, జనగామలో పోటీ చేస్తున్నారు, ఎంఐఎం పార్టీ కీలక నేత అక్బరుద్దీనన ఓవైసీకి ఖైరతాబాద్‌లో ఓటు ఉండగా, ఆయన జనగామ, చాంద్రాయణగుట్టలో రెండు చోట్లా పోటీలోకి దిగారు. ఇక కాంగ్రెస్ నేత ఉత్మకుమార్‌రెడ్డికి కోదాడలో ఓటు ఉండగా, హుజూర్‌నగర్ నుండి పోటీ చేస్తున్నారు, మరో నేత కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డికి నకిరేకల్‌లో ఓటు ఉండగా, మునుగోడు నుండి, గడ్డం వివేక్‌కు మంచిర్యాలలో ఓటు ఉండగా, చెన్నూరు నుండి, మధుయాష్కీగౌడ్‌కు నిజామాబాద్‌లో ఓటు ఉండగా, ఎల్బీ నగర్ నుండి పోటీ చేస్తున్నారు. అదేవిధంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నుండి పోటీలో ఉండగా, ఆయన ఓటు మాత్రం సత్తుపల్లిలో ఉంది, కొండా సురేఖకు పరకాలలో ఓటు ఉండగా, వరంగల్ ఈస్ట్ నుండి, కడియం శ్రీహరికి వరంగల్ వెస్ట్‌లో ఓటు ఉండగా, స్టేషన్‌ఘనపూర నుండి ఎన్నికల బరిలో నిలబడ్డారు. ఇదే విధంగా పలువురు నేతలకు ఓటు ఒక చోట, పోటీ మరోక చోట చేయడంతో తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాలు తక్కువగా ఉండటం విశేషం.




# ఇంద్రపురి పట్టుకోసం

**హోరాహోరీగా త్రిముఖ పోటీ**

**హైదరాబాద్- నవంబర్ 25 ప్రభాతవార్త**

నిజామాబాద్ పట్టణం పూర్వకాలం ఇంద్రపురిగా పిలుచుకునేవారు. ముస్లిం రాజుల ఆధిపత్యంలో ఇంద్రపురి పేరును నిజామాబాద్‌గా మార్చారు. నిజామాబాద్‌ను అక్కడి పూర్వికులు ఇప్పటికి ఇందూరుగానే పిలుస్తూ వుంటారు. నిజామా బాద్ అర్బన్ నియోజకవర్గం 2009 సంవత్సరం శాసనసభ నియోజక వర్గాల పునర్వ్యవస్థీ కరణలో భాగంగా నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్‌గా విభజించబడ్డాయి. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో 60 డివిజన్లు వుంటాయి. పూర్తి నిజామాబాద్ నగరం విస్తరించి ఈ నియోజకవర్గం వుంటుంది. 1952లో నియోజకవర్గం ఏర్పాటైంది. ఇప్పటికి 16సార్లు ఈ సెగ్మంట్లలో ఎన్నికలు జరిగితే ఆరుసార్లు కాంగ్రెస్ మూడు సార్లు స్వతంత్రులు, మరో మూడు సార్లు టిడిపి అభ్యర్థులు విజయం సాధించారు. రెండు సార్లు బిజెపి అభ్యర్థి విజయం సాధించారు. రెండుసార్లు టిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ఐదులక్షల జనాభా వుంటుంది. 2లక్షల 86వేల మంది ఓటర్లు ఈ నియోజకవర్గంలో ఉన్నారు. ఇక్కడ మహిళా ఓటర్లు అధికంగావున్నారు. లక్షా 47వేలమంది మహిళలు, లక్షా 39వేల మందిపురుష ఓటర్లు వున్నారు. 2005లో నిజామాబాద్‌కు కార్పొరేషన్ హోదా వచ్చింది. సమీపగ్రామాలను కలిపి నిజామాబాద్ అర్బన్ డెవలెప్‌మెంట్ అథారిటిని ఏర్పాటుచేశారు. 1974 మాస్టర్ ప్లాన్ వుండటంతో క్రమరహితంగా నగరం విస్తరించి ఉండటంతో వర్షం పడితే నగర ప్రజలు నరకం చవిచూస్తూ వుంటారు. గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్రసమితి పాలనలో ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా నగరంలో మౌళిక వసతుల కల్పనకుకృషిచేశారు. అయితే విస్తరించిన నగర పరిమాణంకు నిధులు ఎంత కేటాయించినా అరకొరగానే వున్నాయి. అండర్‌గ్రౌండ్ డ్రైనేజి సిస్టమ్ అసంపూర్తిగా వుండి డ్రైనేజి సమస్య మరింత జఠిలం అయింది. కొత్తగా ఇంటిగ్రేడ్ కలెక్టరేట్, ఐటిహబ్, మినిట్యాంక్ బండ్, అర్బన్‌పార్కులు, వైకుంఠదామాలు ఏర్పాటు చేసి నిజామాబాద్‌లో కొంత అభివృద్దిని చూపగలిగాడు స్థానిక ఎమ్మెల్యే గణేష్ గుప్తా.






**త్రిముఖ పోటీతో ఉత్కంఠత**

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొంది. బిఆర్ఎస్ నుంచి మూడో పర్యాయం ఎన్నిక అవడానికి గణేష్ గుప్త కష్టపడుతున్నారు. బిజెపి అభ్యర్థి ధన్‌పాల్ సూర్య నారాయణ తొలిసారి చట్ట సభల్లోకి ప్రవేశించడానికి ప్రయత్నం ముమ్మరంగాచేస్తున్నారు. కామారెడ్డిలో కెసిఆర్ పోటికి నిలవడంతో కాంగ్రెస్ నాయకడు మహ్మద్ షబ్బీర్ అలీ ఇక్కడ నుంచి పోటీ చేయడానికి వలస వచ్చారు. నిజామాబాద్ అర్బన్‌పై ఆశలు పెంచుకున్న స్థానిక నేతలు షబ్బీర్ అలీరాక నీరుగారి పోయారు. మహ్మద్ షబ్బీర్ అలీకి మైనార్టీలలో మంచి పట్టు ఉంది. కాంగ్రెస్ ధర్మపురి సంజయ్, ఆకులలిత తాహెర్ బిన్‌హందాన్ పోటీ చేయాలని ఆశించారు. ప్రస్తుతం 21 మంది నిజామాబాద్ ఎన్నికల బరిలో వున్నారు. మున్నూరు కాపులు, పద్మశాలి, ముస్లిం ఓటర్లు ఈ నియోజకవర్గంలో అత్యధికంగా వుంటారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో హిందు ముస్లిం వివాదాలు తరుచుగా జరుగుతూ వుండేవి. గత పదేళ్లలో ప్రశాంతంగా ఉంది. రెండు వర్గాల ఓటర్లు ఎవరి వర్గంకు వారుఓటు వేసుకొనే ధోరణి ఇక్కడి ఓటర్లలో 2009 తరువాత అధికంగా పెరిగింది. ఇందులో భాగంగా ఎండల లక్ష్మీనారాయణ బిజెపి నుంచి గెలుపొందారు. సాధారణ ఎన్నికలతోపాటు స్థానిక ఎన్నికలలో ఎంఐఎం అభ్యర్థులు రెండవ స్థానంలో నిలవడం దీనికి నిదర్శనం. 1989లో డి.శ్రీనివాస్ మున్నూరుకాపు, ముస్లిం ఓటుతో తొలిసారి విజయం సాధించి అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయిలో కీలకనేతగా అంచెలంచలుగా ఎదిగారు. అయితే 2009లో అనూహ్యంగా ఎండల లక్ష్మీనారాయణ చేతిలో ఓడి పోయారు. ఈ ఓటమి నిజామాబాద్ జిల్లాలోనే కాంగ్రెస్ అస్థిత్వాన్ని బలహీనపరిచింది. బిఆర్ఎస్ బిజెపి పుంజుకోవడానికి కీలకమైన మలుపు తిప్పింది. నిజామాబాద్ అర్బన్‌లో 2011 జనాభా లెక్కల ప్రకారంముస్లింలు 41శాతం, దళి తులు ఏడు శాతం, గిరిజనలు 2శాతం, బిసిలు 43 శాతం, రెడ్లు, బ్రాహ్మణులు, వైశ్యులు, కమ్మలు ఏడు శాతం వుంటారని అంచనా. బిఆర్ఎస్ అభ్యర్థి బిగాల గణేష్ గుప్త 2018లో కాంగ్రెస్ అభ్యర్థి తామేర్ బిన్‌హుం దాన్‌ప 25841 ఓట్ల మెజార్టీతో గెలిచి నారు. 2014లో మజ్లీస్ అభ్యర్థిపై 31శాతం ఓట్లతో గణేష్ గెలుపొందారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో 28 కార్పొరేటర్లు బిజెపి గెలుచుకొంది. బిఆర్ఎస్ 13, మజ్లీస్ 16కార్పొరేటర్లు గెలినారు. బిఆర్ఎస్ మజ్లీస్ పొత్తుతో మేయర్‌పీఠం ఎక్కారు.

| నిజామాబాద్ ఓటర్ల | |
|---|---|
| మొత్తం ఓటర్లు : | 2,86,836 |
| మహిళా ఓటర్లు : | 147571 |
| పురుష ఓటర్లు : | 139163 |
| సర్వీసు ఓటర్లు : | 70 |
| ట్రాన్స్‌జెండర్లు : | 32 |



# రాజకీయాల్లో మహిళలు

**హైదరాబాద్-నవంబరు 27 ప్రభాతవార్త**

రాజకీయాల పట్ల మహిళలు పెద్ద ఎత్తున ఆసక్తి చూపుతున్నారు. వీరిలో ప్రధానంగా విద్యాధికులే కావడం గమనార్హం. అందుకు తగినట్లుగా రాజకీయ పార్టీలు సైతం మహిళలకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి ప్రోత్సహిస్తున్నాయి. ఈ నేపథ్యం లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఈ సారి ప్రధాన పార్టీలు మూడింటి నుండి 33 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అత్యధికంగా బిజెపి, జనసేన కూటమి నుండి 14మంది మహిళలు ఎన్నికల బరిలో దిగారు. వీరిలో 13 మంది బిజెపి నుండి, ఒకరు జనసేన నుండి పోటీ చేస్తున్నారు. ఇక కాంగ్రెస్ నుండి 11 మంది, బిఆర్ఎస్ నుండి 8 మంది అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ పడుతున్నారు. వీరందరిలో ఇప్పటికే కొందరు ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా అనుభవంఉన్న వారు కాగా, మరికొందరు కొత్తగా రాజకీయాల్లోకి దిగినవారు ఉన్నారు. ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గం సికింద్రాబాద్ కంటోన్మెంట్ స్థానం నుండి బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలూ మహిళలకే టికెట్‌లు ఇచ్చాయి. మరో ఎస్సీ నియోజకవర్గం ములుగులోనూ బిఆర్ఎస్, కాంగ్రెస్ నుండి మహిళా అభ్యర్థులే పోటీలో ఉన్నారు. పోటీల్లో నిలిచిన కొందరు మహిళల గురించి తెలుసుకుంటే ఉత్తర తెలంగాణ ప్రాంతంలోని జగిత్యాల నియోజకవర్గంలో బిజెపి నుండి పోటీ చేస్తున్న 32 ఏళ్ల డెంటిస్ట్ బోగ శ్రావణికి రాజకీయ నేపథ్యం ఉంది. బిఆర్ఎస్‌లో ఉంటూ జగిత్యాల మున్సిపాలిటీలో కౌన్సిలర్‌గా గెలిచి మున్సిపల్ చైర్‌పర్సన్ అయ్యారు. అయితే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌పై వివిధ ఆరోపణలు చేస్తూ ఈ ఏడాది ప్రారంభంలో బిఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి బిజెపిలో చేరారు. ఈ ఎన్నికల్లో బిజెపి అధిష్టానవర్గం ఆమెకు టికెట్ ఇవ్వడంతో ఎన్నికల బరిలోకి దిగారు. అలాగే గద్వాల నియోజకవర్గంలో కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న 40 ఏళ్ల సరిత మైక్రోబయాలజీలో బిఎస్సీ చేశారు. ఇప్పటికే రాజకీయ అనుభవం ఉన్నా, శాసనసభకు పోటీ చేయడం ఇదే తొలిసారి. కొద్ది నెలల కిందట బిఆర్ఎస్‌లో ఉన్న ఆమె గద్వాల జిల్లాలో జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసి తొలి ప్రయత్నంలోనే గెలిచి, అనూహ్య పరిణామాల నేపథ్యంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అయ్యారు. అయితే ఈ ఎన్నికలకు కొద్ది నెలలకు ముందు జూలైలో కాంగ్రెస్‌లో చేరారు. ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి టికెట్ దక్కించుకుని పోటీలో నిలిచారు. ఇక సికింద్రాబాద్ కంటోన్మెంట్ నుండి బిఆర్ఎస్ పార్టీ 36 ఏళ్ల లాస్య నందితను పోటీలో నిలిపింది. సిట్టింగ్ ఎమ్మెల్యే సాయన్న మరణించడంతో ఆయన కుమార్తె లాస్య నందితకు ఉపార్టీ అవకాశం ఇచ్చింది. ఇంతకుముందు ఒకసారి జిహెచ్ఎంసి కార్పొరేటర్‌గా గెలవగా, ఇంకో ప్రయత్నంలో ఓటమి పాలయ్యారు. ఇంటర్మీడియట్ వరకూ చదువుకున్న ఈమె హైదరాబాద్‌లో పుట్టిపెరగడం, కార్పొరేటర్‌గా పనిచేయడంతో నియోజకవర్గంలో చాలా మందికి పరిచితురాలే. ఇదే స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా 43 ఏళ్ల జీవీ వెన్నెల పోటీ చేస్తున్నారు. ఈమె ఇటీవల మరణించిన విప్లవ గాయకుడు గద్దర్ కుమార్తె. పీహెచ్‌డీ చేసి, విద్యా సంస్థను నడుపుతున్న ఈమెకు ప్రత్యక్ష రాజకీయాల్లో అనుభవం లేదు. ప్రత్యక్ష ఎన్నికలోలన పోటీ చేయడం కూడా ఇదే తొలిసారి. అదేవిధంగా సిరిసిల్లలో బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న 43 ఏళ్ల రాణి రుద్రమ గతంలోనూ ఎన్నికల్లో పోటీ చేశారు. జర్నలిస్ట్‌గా పనిచేసిన ఆమె తదుపరి రాజకీయాల్లోకి వచ్చి, యువ తెలంగాణ అనే పార్టీని ఏర్పాటు చేశారు. తదుపరి బిజెపి పట్ల ఆకర్షితురాలై అందులో చేరారు. ఎంసిఎ, ఎంసీజే చేదిన ఈమె ప్రస్తుత ఎన్నికల్లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుపై బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ములుగు ఎస్టీ స్థానం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న మావోయిస్ట్ నేపథ్యం కలిగిన ధనసరి అనసూయ (సీతక్క)పై బిఆర్ఎస్ తరపున నాగ్యజ్యోతి పోటీ చేస్తోంది. ఈమె తల్లిదండ్రులు ఇద్దరూ మావోయిస్ట్ పార్టీలో పనిచేశారు. ఎమ్మెస్సీ బోటనీ చేసిన ఈమె 2019లో తొలిసారి సర్పంచిగా గెలిచి రాజకీయాల్లో అడుగుపెట్టిన జ్యోతి తాడ్వాయి జెడ్పీటీసీగా, జడ్పీ వైస్ చైర్‌పర్సన్‌గా పనిచేశారు. తుపరి అక్కడ జెడ్పీ చైర్మన్ మృతి చెందడంతో ఇన్‌చార్జ్ చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. హైదరాబాద్ సనత్‌నగర్ నుండి మంత్రి శ్రీనివాసయాదవ్‌పై కాంగ్రెస్ అభ్యర్థిగా 52 ఏళ్ల కోట నీలిమ పోటీలో ఉన్నారు. పొలిటికల్ సైన్స్‌లో పీహెచ్‌డీ చేసిన నీలిమ చాలా కాలంగా పార్టీలో పని చేస్తున్నారు. పాలకుర్తి నుండి కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేస్తున్న 26 ఏళ్ల మామిడాల యశస్వినిరెడ్డి బిటెక్ చేశారు. రాజకీయ అనుభవం లేకపోయినా తొలిసారి ఎన్నికల బరిలో ఉన్నారు. ఈమె భర్త అమెరికాలో ఉంటున్నారు. కాగా భూపాలపల్లి నుండి బిజెపి అభ్యర్థిగా పోటీలో ఉన్న 42 ఏళ్ల చందుపట్ల కీర్తిరెడ్డి కుటుంబం సుదర్ఘ కాలంగా రాజకీయాల్లో ఉన్నారు. ఫిజియో థెరపీలో బ్యాచిలర్స్ డిగ్రీ చేసిన కీర్తిరెడ్డి 2018 ఎన్నికల్లో బిజెపి నుండి ఇక్కడ పోటీ చేసి ఓటమి పాలయ్యారు.

# ఇజ్రాయెల్-హామాస్ కాల్పుల విరమణ పొడిగింపు?

## సజావుగా సాగిన బందీల విడుదల



**జెరూసలేం, నవంబరు 27:** హమాస్-ఇజ్రాయెల్ మధ్య మరికొంత కాలం కాల్పుల విరమణ కొనసాగే అవకాశాలున్నాయి. ఆదివారంరాత్రి హమాస్ నుంచి కాల్పుల విరమణ పొడిగింపు ప్రతిపాదన రాగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కూడా కొంత సానుకూలంగానే స్పందించారు. తొలుత అంగీకరించిన నాలుగు రోజుల కాల్పుల విరమణ, బందీల మార్పిడి ఒప్పందం కాలాన్ని మరింత పొడిగించాలని ఆదివారం రాత్రి హమాస్ కోరింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ విషయాన్ని టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ కథనంలో పేర్కొంది. తాత్కాలిక కాల్పుల విరమణ మరికొంతకాలం పొడిగించాలని తాము ఆశిస్తున్నట్లు పేర్కొంది. ఇజ్రాయెల్ జైళ్లలో మగ్గుతున్న మరింత మంది పాలస్తీనీయులను విడిపించడం కోసం దీనిని కోరుతున్నట్లు పేర్కొంది. ఇప్పటికే కుదుర్చుకున్న సంధి గడువు సోమవారం రాత్రితో ముగియనున్నది. ఇప్పటికే ఖతార్, పశ్చిమ దేశాల మధ్యవర్తిత్వంతో ఇజ్రాయెల్-హమాస్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. అక్టోబరు 7న హమాస్ కిడ్నాప్ చేసిన వారిలో దాదాపు 50 మంది మహిళలు, పిల్లలను వదిలిపెట్టగా ఇక ఇజ్రాయెల్ జైళ్లలోని 150 మంది పాలస్తీనా వాసులను విడుదల చేయాల్సి ఉంది. కాగా ఆదివారంనాటికి 39 మందిని హమాస్, 117 మంది ఇజ్రాయెల్ విడుదల చేసినట్టయింది.

ఇక ఈ ఒప్పందాన్ని మరికొంత కాలం కొనసాగించాలంటే హమాస్ ప్రతిరోజు 10 ఇజ్రాయెలీలను విడిచిపెట్టాల్సి ఉంది. ప్రతి ఒక్క బందీకి బదులుగా ముగ్గురు పాలస్తీనా వాస్తులను ఇజ్రాయెల్ విడిచిపెట్టాల్సి ఉంటుంది.

అంతకుముందు హమాస్ ప్రతినిధి ఒకరు ఓ ఆంగ్ల వార్తాసంస్థతో మాట్లాడుతూ తమ గ్రూపు కాల్పుల విరమణను మరో రెండు నుంచి నాలుగు రోజులు పొడిగించుకోవాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ లెక్కన హమాస్ మరో 40 మంది వరకు బందీలను విడుదల చేసేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ కూడా ఇటీవల మాట్లాడుతూ సంధి కొనసాగడం, ఆగిపోవడం అనేది కేవలం హమాస్‌పై ఆధారపడి ఉందని ఇజ్రాయెల్‌పై కాదని పేర్కొన్నారు. ఈ సంధితో హమాస్ బలపడుతుందని తెలిసినా కానీ, బందీల సురక్షిత కోసం ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అంగీకరించారని పేర్కొన్నారు. మరోవైపు హమాస్ ప్రకటన వచ్చిన కొద్దిసేపటికే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఓ విడియో సందేశం విడుదల చేశారు. తాను సంధి పొడిగింపునకు సానుకూలంగానే ఉన్నట్లు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌కు వెల్లడించానని తెలిపారు. ఒక్కసారి సంధి ముగిశాక ఐడిఎఫ్ భూతల ఆపరేషన్ పునఃప్రారంభమవుతుందన్నారు. ఇక హమాస్‌ను గాజాలో నామరూపాల్లేకుండా చేస్తామని వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో తాము విజయం సాధిస్తామన్నారు.

# లెస్బోస్ ద్వీపం సమీపంలో మునిగిపోయిన కార్గోషిప్

## 14 మంది గల్లంతు



**ఇస్తాంబుల్, నవంబరు 27:** 'టైటానిక్' సినిమాలో ఆ భారీ నౌక ఎలా మునిగిందో అందరూ చూసే ఉంటారు. అది ఒక మంచుకొండను ఢీకొని సముద్రంలో మునిగింది. సరిగ్గా అలాంటి సీన్ మరోసారి పునరావృతమైంది. కాకపోతే ఇక్కడ మునిగింది కార్గో షిప్. అప్పటివరకూ తన ప్రయాణాన్ని సజావుగా కొనసాగించిన ఆ నౌక ఒక్కసారిగా బోల్తా పడి మునిగిపోయింది. బలమైన ఈదురు గాలుల కారణంగానే ఈ ప్రమాదం సంభవించినట్లు తేలింది. లెస్బోస్ ద్వీపం సమీపంలో ఈ ఘటన జరిగింది. ఆ వివరాల్లోకి వెళితే ఉప్పుతో లోడ్ చేయబడిన ఈ కార్గో షిప్ ఈజిప్ట్‌లోని దేఖీలా నుంచి ఇస్తాంబుల్‌కు బయలుదేరింది. ఇది ప్రభుత్వానికి చెందిన ఓడ. ఇందులో మొత్తం 14 మంది సిబ్బంది ఉన్నారు. వారిలో ఇద్దరు సిరియన్ పౌరులు, నలుగురు భారతీయులు, ఎనిమిది మంది ఈజిప్షియన్లు ఉన్నారు. ఈ నౌక ఎక్కడైతే మునిగిందో అక్కడ ఈదురు గాలుల వేగం 'బ్యూఫోర్టు స్కేల్‌లో' 9-10కి చేరుకోవడంతో శనివారమే గ్రీస్‌లోని అనేక ప్రాంతాల్లో నౌకలు పోర్టులకే పోర్టులకే పరిమితమయ్యాయి. కానీ ఈ కార్గోషిప్ మాత్రం వాతావరణ పరిస్థితుల్ని లెక్క చేయకుండా తన ప్రయాణాన్ని కొనసాగించింది. ఈ క్రమంలోనే ఆదివారం తెల్లవారుజామున లెస్‌బోస్‌కు నైరుతి దిశలో 4.5 నాటికల్ మైళ్ల (8.3 కి.మీ.) దిగువకు ఈ కార్గో షిప్ పడిపోయింది. దీంతో అందులోని 14 మంది సిబ్బంది గల్లంతయ్యారు.

ఈ కార్గోషిప్ మునిగిన విషయం తెలిసి ఐదు కార్గోషిప్‌లు, మూడు కోస్ట్‌గార్డ్ నౌకలు, వైమానిక దళం, నేవీ హెలికాప్టర్‌లతోపాటు నేవీ ఫ్రిగేట్ సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. ఇదిలా ఉండగా ఆలివర్ తుఫాన్ అడ్రియాటిక్ సముద్రం నుంచి గ్రీస్‌వైపు కదులుతున్నందున వాతావరణ శాఖ 'పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయని' శనివారమే హెచ్చరికలు జారీ చేసింది. బహుశా ఈ హెచ్చరికల్ని సీరియస్‌గా తీసుకొని ఉంటే.. ఆ కార్గో షిప్ మునిగిపోకుండా సురక్షింతంగా ఉండేది.

# స్టూడెంట్ వీసాకు అమెరికా కొత్త నిబంధనలు

## దరఖాస్తుల దుర్వినియోగాన్ని అరికట్టడానికే మార్పులు




**న్యూఢిల్లీ, నవంబరు 27:** అమెరికాలో చదువులకు వీసా కోసం దరఖాస్తు చేసుకునే భారత విద్యార్థులకు ముఖ్య గమనిక. విద్యార్థి వీసాల దరఖాస్తులకు యుఎస్ ఎంబసీ కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ఈ మార్పులు సోమవారం నుంచి అమలులోకి వచ్చాయి. ఎఫ్, ఎం, జె వీసాల కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఈ మార్పులను గుర్తుంచుకోవాలని అమెరికా రాయబార కార్యాలయం వెల్లడించింది. ఈ వీసాల అకడెమిక్, ఒకేషనల్, ఎక్స్ఛేంజ్ స్టూడెంట్స్‌కోసం జారీ చేస్తుంటారు. వీసా దరఖాస్తుల్లో మోసాలు, అపాయింట్‌మెంట్ సిస్టమ్ దుర్వినియోగాన్ని అరికట్టేందుకే ఈ నిబంధనలు తీసుకొచ్చినట్లు యుఎస్ ఎంబసీ తెలిపింది.

**కొత్త నిబంధనలు ఇలా..** ఈ వీసాల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ ప్రొఫైల్ క్రియేషన్, వీసా అపాయింట్‌మెంట్ షెడ్యూల్ చేసుకునేప్పుడు సొంత పాస్‌పోర్టు సమాచారాన్నే వినియోగించాలి. తప్పుడు పాస్‌పోర్టు నంబరు ఇస్తే ఆ దరఖాస్తులను వీసా అప్లికేషన్ సెంటర్ల వద్ద తిరస్కరిస్తారు. అలాంటి వారి అపాయింట్‌మెంట్లను రద్దు చేస్తారు. వారు వీసా ఫీజులను కూడా కోల్పోవాల్సి ఉంటుంది.

తప్పుడు పాస్‌పోర్టు నంబరుతో ప్రొఫైల్ క్రియేట్ చేసుకున్నవారు మళ్లీ సరైన నంబరుతో కొత్త ప్రొఫైల్‌ను క్రియేట్ చేసుకోవాలి. అప్పుడు అపాయింట్‌మెంట్ కోసం బుక్ చేసుకోవాలి. ఇందుకోసం మళ్లీ వీసా ఫీజులను చెల్లించాల్సి ఉంటుంది. పాత పాస్‌పోర్టు పోవడం లేదా చోరీకి గురైతే కొత్త పాస్‌పోర్టు తీసుకున్నవారు, కొత్తగా పాస్‌పోర్టును పునరుద్ధరించుకున్న వారు పాత పాస్‌పోర్టుకు సంబంధించిన ఫొటోకాపీ లేదా ఇతర డాక్యుమెంటేషన్లను అందించాలి. అప్పుడే వారి అపాయింట్‌మెంట్‌ను ప్రాసెస్ చేసేందుకు అనుమతి లభిస్తుంది.

ఎఫ్, ఎం వీసాల కోసం దరఖాస్తు చేసుకునేవారు తప్పనిసరిగా స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ప్రోగ్రామ్ ధ్రువీకరించిన స్కూల్ లేదా ప్రోగ్రామ్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలి. ఇక జె వీసాల కోసం దరఖాస్తు చేసుకునే వారు అమెరికా విదేశాంగశాఖ అనుమతి ఉన్న సంస్థ నుంచి స్పాన్సర్‌షిప్‌ను పొందాలి. స్టూడెంట్ వీసా కోసం దరఖాస్తు చేసుకోవాలని భావిస్తున్న విద్యార్థులు ఈ మార్పులను దృష్టిలో పెట్టుకోవాలని అమెరికా రాయబార కార్యాలయం సూచించింది. ఈ యేడాది అమెరికా ఎంబసీ రికార్డు స్థాయిలో భారతీయుల వీసాలను ప్రాసెస్ చేసిన విషయం తెలిసిందే.

# సాయుధ తిరుగుబాటు అంచున సియారా లియోన్

## దేశవ్యాప్తంగా కర్ఫ్యూ..!



**సియేర్రా లియోన్,నవంబరు 27 :** మరో ఆఫ్రికా దేశం సాయుధ తిరుగుబాటు అంచుకు చేరింది. ఆదివారం సియర్రా లియోన్‌లో అరాచకం చోటు చేసుకుంది. ఇప్పటికే తిరుగుబాట్లతో సతమతమవుతున్న ఆఫ్రికా ఖండం ఇప్పుడు మరో ప్రభుత్వం కూల్చివేతను చవిచూసేందుకు సిద్ధమైంది. తాజాగా సియారా లియోన్ ఆదివారం గుర్తుతెలియని సాయుధులు మిలటరీ బ్యారక్స్‌పై దాడి చేసి ఆయుధాలను అపహరించారు. అంతేకాదు. పలు జైళ్లపై దాడులు చేసి భారీ సంఖ్యలో ఖైదీలను విడిపించుకుంటూన్నరు. ఈ విషయాన్ని అక్కడి ప్రభుత్వంలోని సివిక్ ఎడ్యుకేషన్ మినిస్టర్ ధ్రువీకరించారు. సాయుధులు ఫ్రీ టౌన్ పడెంబా రోడ్‌లోని జైలును కూడా బద్దలు కొట్టారని వెల్లడించారు. 'ఈ పరిస్థితిని తప్పించేందుకు మా దళాలు ఎదురు దాడులు చేస్తున్నాయి. సాయుధులు కొందరు ఖైదీలను అదుపులోకి తీసుకుంటుండగా మిగిలిన వారిని వదిలేస్తున్నారు' అని ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. ఈపరిణామాల నేపథ్యంలో ఆదివారం ఉదయం నుంచి దేశవ్యాప్తంగా నిరవధిక కర్ఫ్యూ విధిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అధ్యక్షుడు జులియస్ మాదా బయో ఈ ఘటనలను బ్యారెక్స్ వద్ద భద్రతా ఉల్లంఘనలుగా అభివర్ణించారు. గుర్తుతెలియని దుండగులు సైనిక ఆయుధాగారాన్ని స్వాధీనం చేసుకోవడానికి యత్నించారని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనపై పశ్చిమాఫ్రికా ఆర్థిక సమూహం ఆందోళన వ్యక్తం చేసింది. 'సియోర్రా లియోన్‌లో ఆయుధగారాన్ని ఆక్రమించుకుని శాంతిని భగ్నం చేయడానికి యత్నాలు జరుగుతున్నట్లు తెలిసింది. అక్కడి ప్రభుత్వంలో రాజ్యాంగవ్యతిరేకంగా జరిగే ఏ మార్పును మేము సహించం' అని పేర్కొంది. మరోవైపు దేశ సైనికులు భారీ ఆయుధాలతో ఫ్రీ టౌన్ నగరానికి చేరుకున్నట్లు అంతర్జాతీయ పత్రికలు కథనాలు వెలువరించాయి. దాడి చేసిన వారిలో చాలా మందిని ఇప్పటికే అరెస్టు చేసినట్లు ఆ దేశధ్యక్షుడు ప్రకటించారు. ఆఫ్రికాలోని సాహిల్ ప్రాంతంలో ఇప్పటికే బుర్కినా ఫాసో, మాలి, చాడ్, సూడాన్ సైనిక పాలనలోకి జారిపోయారు. ఇటీవల నైగర్ పూర్తిగా సైనిక పాలకుల చేతిలోకి వెళ్లిపోయింది. ఇక ఈ ఏడాది జూన్‌లో సియర్రా లియోన్‌లో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడు బయో తిరిగి ఎన్నికయ్యారు.

ఈఎన్నికలో పారదర్శకత లోపించింది. అంతర్జాతీయ పరిశీలకు మొదటి నుంచి తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఇక అమె రికా, ఐరాపా సమాఖ్య, తిరుగుబాట్లు జరిగే కొద్ది రష్యా, వాగ్నర్ గ్రూపు ప్రాబల్యం గణీయంగా పెరుగుతోంది. పశ్చిమ దేశాల ఆందోళనకు ఇదే ప్రథమ కారణం.

# సరిహద్దుల్లో టెన్షన్.. సైన్యాన్ని దించిన కిమ్!



**ప్యాంగాంగ్,నవంబరు 27 :** ఉత్తర కొరియా తన సరిహద్దుల్లో గస్తీ కేంద్రాలను పునరుద్ధరిస్తున్నట్లు దక్షిణ కొరియా ఆరోపించింది. ఉత్తర కొరియా తన నిఘా ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టిన వేళ ఉత్తర కొరియా, దక్షిణ కొరియాల మధ్య వివాదం ముదురుతున్నట్లు కనిపిస్తోంది. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు మరింత రాజుకున్నాయి. 2018నాటి ఓ ఒప్పందం ప్రకారం సరిహద్దులో తొలగించిన గస్తీ కేంద్రాలను ఉత్తర కొరియా పునరుద్ధరిస్తున్నట్లు సియోల్ ఆరోపించింది. సైన్యంతోపాటు భారీ ఎత్తున ఆయుధాలనూ మోహరించినట్లు పేర్కొంది. సైనిక ఘర్షణలను తగ్గించేందుకు గాను 2018 నాటి ఓ ఒప్పందం ప్రకారం ఇరుదేశాలు గతంలో తమ సరిహద్దుల్లో 11 చొప్పునో గార్డు పోస్టులను తొలగించాయి. ఉత్తర కొరియా నిఘా ఉపగ్రహ ప్రయోగానికి ప్రతిగా 2018 నాటి ఈ ఒప్పందాన్ని పాక్షికంగా నిలిపేస్తున్నట్లు దక్షిణ కొరియా ఇటీవల ప్రకటించింది. దీన్ని కనీసం రక్షణ చర్యగా పేర్కొంటూ తమ నిఘా విమానాలు తిరిగి సరిహద్దుల్లోని నో ఫ్లై జోన్‌లో ఎగురుతాయని తెలిపింది. దీన్ని ఉత్తర కొరియా తప్పుపట్టింది. ఇకపై ఆ ఒప్పందానికి తామూ కట్టుబడి ఉండబోమని తెలిపింది. ఈ క్రమంలో సరిహద్దుల్లో గస్తీ కేంద్రాల పునరుద్ధరణ, కందకాల నిర్మాణం వంటి పనులను గుర్తించినట్లు ద.కొరియా సైన్యం మీడియాకు తెలిపింది. ఉత్తర కొరియా అక్కడ సైన్యాన్ని, భారీ ఆయుధాలను మోహ రించినట్లు గుర్తించినట్లు చెప్పింది. ఈ పరిణామల నడుమ సరిహద్దుల్లో ఉత్తర కొరియా కార్యకలాపాలను నిశితంగా పరిశీలించాలని దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్‌సుక్ యోల్ తన సైన్యాన్ని ఆదేశించినట్లు అధ్యక్షకార్యాలయం తెలిపింది. ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు దృఢమైన సంసిద్ధతను కొనసాగించాలని సూచించారు. ఇదిలా ఉండగా ఉత్తర కొరియా నిఘా ఉపగ్రహ ప్రయోగాన్ని దోఇన కొరియా, అమెరికా తదితరదేశాలు తీవ్రంగా ఖండించిన విషయం తెలుసిందే. దీన్ని శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రెచ్చగొట్టే చర్యగా పేర్కొన్నారు.



# గుజరాత్‌లో వడగండ్ల వాన..పిడుగుపాటుకు 20మంది మృతి

**గాంధీనగర్,నవంబరు 27:** గుజరాత్‌లో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. పలు చోట్ల పిడుగులుపడి 20 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. అకాల వర్షాలతో గుజరాత్ రాష్ట్రం అతులాకుతలమైంది. రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల ఆదివారం వర్షం కురిసింది. కొన్నిచోట్ల వడగండ్లు పడ్డాయి. ఇక పలు ప్రాంతాల్లో పిడుగులు పడి 20మంది మృతిచెందినట్లు రాష్ట్ర ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ అధికారులు సోమవారం వెల్లడించారు. గుజరాత్ మొత్తం 252 తాలుకాలో 234చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిశాయి. సూరత్, సురేంద్రనగర్, ఖేడా, తాపి, భరూచ్‌లో16గంటల్లో రికార్డుస్థాయిలో 50-117మి.మీ వర్షపాతం నమోదైంది. రాజ్‌కోట్, మోర్బీ జిల్లాల్లో కొన్ని వడగండ్లు కురిశాయి. దీంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. సౌరాష్ట్ర ప్రాంతంలో ఫ్యాక్టరీలు మూతబడ్డాయి. దాహోద్ జిల్లాలో పిడుగు పాటుకు నలుగురు, భరూచ్‌లో ముగ్గురు, తాపిలో ఇద్దరు మృతిచెందినట్లు అధికారులు తెలిపారు. అహ్మదాబాద్, అమ్రేలీ, సూరత్, సురేంద్రనగర్ తదితర ప్రాంతాల్లో పిడుగులు పడి మరో11 మంది మరణించినట్లు పేర్కొన్నారు. అకాల వర్షాలతో పలువురు మృతి చెందడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. అటు రాజస్థాన్, మహారాష్ట్రలోనూ నిన్నటి నుంచి వరాలు కురుస్తున్నాయి. ఈశాన్య అరెబియా సముద్రంలో తుఫాను ఏర్పడే అవకాశాలున్నట్లు భారత వాతావరణశాఖ వెల్లడించింది. దీంతో గుజరాత్, రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో సోమవారం కూడా వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ అంచనా వేసింది.

# ఉత్తరకాశీ టన్నెల్..31 మీటర్ల వర్టికల్ డ్రిల్లింగ్ పూర్తి

**డెహ్రాడూన్, నవంబర్ 27:** ఉత్తరకాశీలోని సిల్క్యారా సొరంగంలో ప్రస్తుతం నిలువుగా డ్రిల్లింగ్ జరుగుతోంది. ఇప్పటి వరకు 31 మీటర్ల మేర డ్రిల్లింగ్ జరిగినట్లు అధికారులు చెప్పారు. సుమారు 86 మీటర్ల కింద 41 మంది కార్మికులు చిక్కుకుని ఉన్నారు. ఆ కార్మికులను రక్షించేందుకు వర్టికల్ డ్రిల్లింగ్ చేస్తున్న విషయం తెలిసిందే. 800, 900 మిల్లిమీటర్లు లేదా 1.2 మీటర్ల వెడల్పు ఉన్న పైప్‌లైన్ వేసేందుకు డ్రిల్లింగ్ జరుగుతోంది. అయితే ప్రస్తుతం ఉత్తరాఖండ్‌లో వాతావరణం అనుకూలంగా లేదు. రాబోయే రెండు రోజుల్లో వర్షాలు, స్నోఫాల్ ఉంది, నవంబర్ 27వ తేదీన వర్ష సూచన ఉన్నట్లు వెదర్‌శాఖ వార్నింగ్ ఇచ్చింది. దాదాపు 100 గంటల్లో 86 మీటర్ల లోతు డ్రిల్లింగ్ చేయనున్నట్లు రోడ్లశాఖ అదనపు కార్యదర్శి అహ్మద్ తెలిపారు. ఒకవేళ ఎటువంటి ఆటంకం ఎదురుకాకుంటే అనుకున్న సమయానికి డ్రిల్లింగ్ పూర్తి అవుతుందన్నారు. అయితే ఏదో ఒక దశలో మాత్రం డ్రిల్లింగ్ మెషీన్ నీడిల్‌ను మార్చాల్సి ఉంటుందన్నారు. మాన్యువల్ డ్రిల్లింగ్ పైప్‌లో ఏర్పడే శిథిలాల్ని తొలగిచేందుకు ర్యాట్ హోల్ మైనింగ్ టెక్నిక్ ద్వారా తొలగించనున్నారు. భారతీయ ఆర్మీకి చెందిన మద్రాస్ ఇంజనీరింగ్ గ్రూపుకు చెందిన ఇంజినీర్ల బృందం డ్రిల్లింగ్ పనులు పర్యవేక్షి స్తుంది. ఈ బృందంలో ఆరు మంది స్పెషలిస్టులు ఉన్నారు.



# గ్లోబల్ సౌత్ దేశాల మధ్య న్యాయ సహకారం అవసరం

## సిజెఐ జస్టిస్ చంద్రచూడ్

**హైదరాబాద్, నవంబరు 27ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరిని న్యాయం అందించేందుకు గ్లోబల్ సౌత్‌లోని దేశాల మధ్య న్యాయపరంగా సహకారం అవసరమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజేఐ)జస్టిస్ డివై చంద్రచూడ్ అన్నారు. యాక్సెస్ టూ ఎయిడ్ అనే అంశంపై సోమవారం ఢిల్లీలో జరిగిన గ్లోబల్ సౌత్ దేశాల న్యాయమూర్తులు, న్యాయ నిపుణులు, న్యాయాధికారుల అంతర్జాతీయ సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేశారు. జాతీయ న్యాయసేవల సంస్థ, ఇంటర్నేషనల్ లీగల్ ఎయిడ్ ఫౌండేషన్, యూనిసెఫ్, యూఎన్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ సంయుక్తంగా ఈ అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేశాయి. ఈ సందర్భంగా చంద్రచూడ్ మాట్లాడుతూ న్యాయ సహాయం అందించే విషయంలో గ్లోబల్‌నార్త్ గుత్తాధిపత్యం కనిపిస్తోందన్నారు. ఆర్థిక, వాణిజ్య సంబంధాలకు అతీతంగా గ్లోబల్ సౌత్ దేశాల మధ్య న్యాయ అవసరాలు విస్తరించేందుకు ఈ సదస్సు తోడ్పడుతుందని చెప్పారు. అందువల్ల ఈ సదస్సు తొలి అడుగుగా చరిత్రాత్మకం కానుందన్నారు. ఈ సదస్సు ద్వారా 69 దేశాల మధ్య న్యాయవ్యవస్థల మధ్య పరస్పర సహకారాన్ని అందించేందుకు తోడ్పడుతుందని చంద్రచూడ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు నేను గ్యారంటీ

## మాజీ ఎంపి విజయశాంతి

### మోడీ, కెసిఆర్ కుల రాజకీయాలు చేస్తున్నారు

### బిసిలకు సీట్లు ఇవ్వరుకాని సిఎంను ఎలా చేస్తారని బిజెపిపై ఫైర్

### ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ పార్టీ భారీ రోడ్ షో


### కాంగ్రెస్‌కే ఓటు వేయలని రోడ్‌షోకు వచ్చిన ప్రజలతో అమ్మవారిపై ప్రమాణం చేయించిన విజయశాంతి




సోమవారం ఇబ్రహీంపట్నంలో జరిగిన రోడ్ షోలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళలు

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 27, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలకు అధికారంలోకి వచ్చిన వెంటనే అమలయ్యేల నేను గ్యారంటీ అని మాజీ ఎంపి, కాంగ్రెస్ పార్టీ క్యాంపెయిన్ కమిటీ కో ఆర్డీనేటర్ విజయశాంతి ప్రజలకు హామీనిచ్చారు. అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు సంబంధించి తాను గ్యారంటిగా ఉంటానని బాండ్ పేపర్‌పై సంతకం చేసారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డిని గెలిపించాలని సోమవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించి రోడ్ షోలో విజయశాంతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ప్రజలను ఉద్దేశించి ఆమే మాట్లాడుతూ మోడీ, కెసిఆర్ కుల రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కులాలలు మతాల పేరుతో రాజకీయం చేస్తున్నవారిని ప్రజలు గమనించాలన్నారు. బిసిలకు సీట్లు ఇవ్వని బిజెపి బిసి సిఎం చేస్తామని చెప్పాడం హాస్యస్పదంగా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో ప్రజలు అదోగతి పాలయ్యారని విమర్శించారు. పేదల బ్రతుకులు మార్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కేసిఆర్‌కు రెండు సార్లు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసారని విమర్శించారు. తెలంగాణలో బాగుపడింది కెసిఆర్ కుటుంబం ఆ పార్టీ ఎమ్మెల్యేలు మాత్రమేనని అన్నారు. కెసిఆర్, మోడీ మధ్య రహస్య ఒప్పందం ఉందని లేకపోతే కవితను లిక్కర్ స్కాంలో ఎందుకు అరెస్టు చేయడంలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ బిజెపిని ఘోరంగా ఓడించాలని ప్రజలకు విజయశాంతి పిలుపునిచ్చారు. **కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సోనియా గాంధి ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని, ఆరు గ్యారంటీలకు తాను గ్యారంటీగా ఉంటానని బాండ్ పేపర్‌పై సంతకం చేసి మరీ ప్రజలకు హామినిచ్చారు. అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం ద్వార మహిళలకు ప్రతి నెల రూ.2500లు, రూ. 500లకే వంట గ్యాస్, ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం, అదేవిదంగా ఇళ్లు లేని పేదలకు ఇంటి స్థలం, నిర్మాణానికి రూ.5క్షల ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. చేయూత పథకం ద్వార నెలకు రూ.4వేల పింఛన్, ఆరోగ్య శ్రీ ద్వార రూ.10లక్షల వరకు వైద్యం, గృహజ్యోతి పథకం ద్వార ప్రతి కుటుంబానికి 200ల యూనిట్ల ఉచిత కరెంటు ఇవ్వన్నుట్లు చెప్పారు. రైతు భరోస ద్వార రైతులకు రూ.15వేలు పంట పెట్టుబడి సహాయం, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు ఆర్థిక సహాయం, వరి పంటకు ప్రతి క్వింటాకు రూ.5వందలు బోనస్ ఇవ్వన్నుట్లు చెప్పారు. యువవికాసం సథకం ద్వార విద్యార్థులకు రూ.5లక్షల విద్యా భరోస, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు హామీనిచ్చారు. ఇబ్రహీంపట్నంలో రోడ్లన్ని అద్వానంగా ఉన్నాయని ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. మంచిరెడ్డి కిషన్ రెడ్డి భూ బకాసూరుడని ఆరోపించారు. ఇబ్రహీంపట్నం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమన్నారు. ప్రజలందరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మల్‌రెడ్డి రంగారెడ్డి , విజయశాంతి సమక్షం లో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మేతరి సంఘం జిల్లా అధ్యక్షుడు ఇందూరి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. రోడ్ షోలో టిపిసిసి ప్రదాన కార్యదర్శి చిలుక మదుసూధన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి, సీనియర్ నాయకులు గురునాథ్ రెడ్డి, మల్‌రెడ్డి రామ్ రెడ్డి, కప్పరి లక్ష్మయ్య, కొత్తకుర్మ మంగమ్మశివకుమార్, మండల అధ్యక్షుడు జడల రవీందర్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు అకుల ఆనంద్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# 900 అక్రమ అబార్షన్లు చేసిన డాక్టర్ అరెస్ట్



**బెంగళూరు, నవంబర్ 27:** అక్రమరీతిలో అబార్షన్లు చేసిన ఓ డాక్టర్‌ను, ల్యాబ్ టెక్నీషియన్‌ను కర్ణాటక పోలీసులు అరెస్ట్ చేశారు. గత మూడేళ్ల నుంచి ఆ డాక్టర్ సుమారు 900 మందికి అక్రమంగా అబార్షన్లు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. డాక్టర్ చందన్ బల్లాల్‌తో పాటు టెక్నీషియన్ నిసార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మైసూర్ జిల్లాలో ఉన్న ఆసుపత్రిలో పేషెంట్ నుంచి 30 వేలు తీసుకుని అబార్షన్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. గత వారమే ఆ ఇద్దర్నీ అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో హాస్పిటల్ మేనేజర్ మీనా, రెసెప్షనిస్ట్ రిజ్మా ఖాన్‌ను ఇప్పటికే అరెస్టు చేశారు. అబార్షన్ల రాకెట్‌కు సంబంధించిన సమాచారాన్ని పోలీసులు రిలీజ్ చేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.